# ఆంధ్రనీతి శాస్త్రము

శ్లోకము, పద్యము, తాత్పర్యములతో.



రచయిత

కీ. శే. శ్రీ కాకితము గోవిందదాసకవి
పాడిపేట - తిరుపతి



శ్రీ భద్రలక్ష్మీ భావనారాయణస్వామివారు
తిరుచానూరు, పాడిపేట, తిరుపతి.

శ్రీ భద్రలక్ష్మీ భావనారాయణస్వామి మూలమూర్తుల విగ్రహాలను
తిరుమల తిరుపతి దేవస్థానములు వారి
ఆర్థికసహాయంతో స్వీకరింపబడినవి.



శ్రీరస్తు
శ్రీరామజయం
శ్రీసీతారామపరబ్రహ్మణే నమః

# ఆంధ్రనీతిశాస్త్రము

(అనేకసంస్కృతగ్రంథంబులందుగల నీతులను క్రోడీకరించిన నీతిశాస్త్రము నందుండు ప్రతిశ్లోకంబునొక్కొక్కపద్యంబుగా నాంధ్రీకరించి, తాత్పర్యముతో ఇవ్వబడినది)

## పాడిపేట కాగితము గోవిందదాసకవి

విరచితము

ఇది

మన్నూరు శ్రీమాన్ ఫణితపు నాగభూషణం కవిగారిచే
పరిష్కరించబడింది.

కడప శ్రీమాన్ ఉడతనపల్లె పెద్దచెంచయ్యగారి
ద్రవ్యసహాయంబువలన,

తాడిపత్రి
దేశబంధుముద్రణాలయమున ముద్రింపించి, ప్రకటింపబడినది.
1939

(సర్వస్వామ్యసంకలితము)

# ఆంధ్రనీతిశాస్త్రము

ప్రథమ ముద్రణ : 1939

ద్వితీయ ముద్రణ : 2019

ప్రతులు : 1000


వెల : రూ. 60/-

ప్రతులకు : శ్రీమతి బిట్రా మునెమ్మ
భర్త. బిట్రా కృష్ణయ్య
18-2-91ఎ, అశోక్‌నగర్,
మున్సిపల్ ఆఫీస్ దగ్గర, తిరుపతి.
చరవాణి:9491310299

ప్రింటింగ్:
అన్నపూర్ణ ప్రింటర్స్, తిరుపతి.
చరవాణి:9291639597

డిజైనింగ్
శివశ్రీ గ్రాఫిక్స్
247, చిన్న బజార్, తిరుపతి. చరవాణి:9848297751





అలర్‌మేల్ మంగ తాయర్



ఈ గ్రంథం తిరుమల తిరుపతి దేవస్థానములు వారి
ఆర్థికసహాయంతో ముద్రించబడినది
ఈ గ్రంథం ముద్రణ అనంతరం వచ్చే విమర్శలకు.
చట్టరీత్యా తీసుకునే చర్యలకు గ్రంథసేకరణకర్తగా మాదే బాధ్యత.

శ్రీమతి బిట్రా మునెమ్మ, శ్రీ బిట్రా కృష్ణయ్య
సెల్ నెం. 9491310299






టి.టి.డి. శ్రీ పద్మావతి అమ్మవారి స్వర్ణగజవాహనంపైన
శ్రీ భద్రలక్ష్మీ సమేత శ్రీ భావ నారాయణస్వామి ఉత్సవం, పాడిపేట

## ఏర్పాటు చేసిన దాతలు

పాదిరికుప్పం హేమాద్రి రెడ్డి గారు, నాసప్పగారి హరిరెడ్డి గారు

# శ్రీభద్రలక్ష్మీ సమేత భావనారాయణస్వామి ఆలయం

**తిరుచానూరు స్వర్ణముఖి ప్రాంతం, పాడిపేట, తిరుపతి.**





పంచలోహ విగ్రహముల దాత **బిట్రా వీరాస్వామి శెట్టి**

## ఆలయంలో జరుగు కార్యక్రమాల వివరాలు

శ్రీభద్రలక్ష్మీ సమేత భావనారాయణస్వామివార్లకు
ప్రతి శుక్రవారం ఉ॥ 7.30 గం॥లకు అభిషేకం జరుగును. దాతలు వారి పెండ్లిరోజుకాని, పిల్లలు పుట్టినరోజులలోకాని నిర్వహించు కొనవచ్చును. తిరుమలలో శ్రీవారి పూర్ణిమ గరుడసేవరోజు ఈ ఆలయంలో సా॥ 5.30గం॥లకు స్వామివారికి ఊంజల్ సేవ జరుగును. తి.తి.దే. అన్నమాచార్య ప్రాజెక్టు వారిచే అన్నమయ్య సంకీర్తనలు, హరికథ నిర్వహించెదరు.
మహాశివరాత్రి వార్షికోత్సవాలు 5 రోజులు జరుగుతాయి. వినాయకపూజ, పులివాహనసేవ, గరుడసేవ, గజవాహన సేవ, ధ్వజారోహణసేవ జరుగును.
ఫోన్ నెం. : 9491310299, 986685 5536





info.site4sites.co.in>srivenkateswarasathakam

పాడిపేట శ్రీ కాకితము గోవిందదాస కవి రచించిన శ్రీ భావనా మహర్షి మహత్మ్యము తృతీయ శ్వాసము
పేజీ నెం. 154/-, పద్యము నెం. 152 నుండి 160. వర్ణన స్వామి కళ్యాణము శ్రీమతి బిట్రా మునెమ్మ క్రిష్టయ్య (ఆథర్)

శ్రీ భద్రలక్ష్మీ భావనారాయణస్వామి వారి ఆలయం

పాడిపేట స్వర్ణముఖి ప్రాంతము, తిరుచానూరు సమీపం తిరుపతి - 517 503


అమ్మవారు సూర్యుని, పుత్రిక స్వామి వారు మర్కండేయుని పుత్రుడు ,భృగువంశము

**ఈ దేవాలయంలోని దేవతామూర్తులను**
**తిరుమల తిరుపతి దేవస్థానము**

వారి ఆర్థికసహకారముతో స్వీకరింపబడినవి 2017

ఇట్లు: ఆలయధర్మకర్త: శ్రీమతి బిట్రా. మునెమ్మ , భర్త క్రిష్ణయ్య





పాడిపేట-కీ॥శే॥ శ్రీకాగితము గోవిందదాసకవి

(కార్వేటినగర సర్వోత్తమ తిరుమలేంద్ర రాజుగారిఆస్థానపండితులు 1912-39)

## వీరి రచనలు

ఆంధ్రనీతిశాస్త్రము, సుగుణశతకము, ఆర్యశతకము, భగవత్కృతులు, శ్రీవేంకటశైలనాయకశతకము, బలగరుడసత్యగర్వాపహరణ, పురూరవచరిత్ర, పద్మావతీవివాహమహోత్సవనాటకము, భావనామహర్షిమాహాత్మ్యము, తిరుపతి శ్రీవేంకటేశ్వరశతకము, భజనకృతులు రచించిరి.

## కవిత

కవిగారు అన్నారు ఊరంతా
వరకవి అన్నారు కవులంతా

పుట్టిన ఊరు పెట్టిన పేరు
పాట పాటలో చూపెట్టినారు
పాడిపేటలో పుట్టిన మీరు
కోట దాటి కవితలు పలికారు ॥కవిగారు॥

మీ కవితలు విన్న రారాజు గారు
కాళిదాసునే మరిపించావన్నారు
అపురూపమైన కవితలన్నారు
మీలాంటి కవులెంతో అరుదన్నారు ॥కవిగారు॥

అరిచేతికేసేది హరి చందనాలు
చేతులు కలిపేది హరి వందనాలు
ఏనుగు తెచ్చి పూలమాలేసింది
ఘనంగా సన్మానం చేశారు మీకు ॥కవిగారు॥

పల్లకిలో మీరు కూర్చున్నారయ్యా
బాకులు బల్లేలు యెలబారినాయి
చేతి కడియాలు చెవికుండలాలు
అందగాడవని మురిసిపోతున్నాయి ॥కవిగారు॥

పట్టు పంచేమో నీటుగా వుంది
పట్టు శాలవే నిలువనంటాది
పాడిపేటలోన పల్లకి ఆగింది
పల్లెంత మీకు దండాలు పలికింది ॥కవిగారు॥



కాగితం వారిని పిలిపించినారు
కవితల పండుగ జరిపించినారు
పుణ్యమెరిగిన వర కవిగారు
కవి కాదు మీరు కారణజన్ములు ॥కవిగారు॥

పలసంగా మీరు నవ్వుతావుంటే
మీ నవ్వులే పూలై వూరంతా రాలింది
కోయిల తీయ్యని కూతలేస్తుంటె
నాలోని కవితలు పూతలేస్తున్నాయి కవిగారు ఏమన్నారంటే...

తిరుపతి గంగను చూడమన్నారు
తిరుమల కొండెక్కి పొమ్మన్నారు
గిరుల వెలుగులు చూడమన్నారు
నరులకు నామాలే అందమన్నారు ॥కవిగారు॥

గొడుగుల శెట్టిని చూడమన్నారు
శెట్టికి తలగుడ్డే అందమన్నారు
దండిగాను మల్లె దండల మధ్య
దయగల దేవుణ్ణి చూడమన్నారు ॥కవిగారు॥

భజన గురువుల్ని చూడమన్నారు
బలమైన గుర్రాలే అందమన్నారు
ఏనుగు దంతాలు చూడమన్నారు
మంగతల్లికి నత్తు అందమన్నారు ॥కవిగారు॥

పూలసరాలు చూడమన్నారు
నాద స్వరాలు వినమన్నారు
నారద తంబుర్రే అందమన్నారు
నీరద వేణికి ఆనందమన్నారు ॥కవిగారు॥

పుణ్యపురుషులకు మొక్కమన్నారు
పూల తేరు పట్టి లాగమన్నారు
తేరులో దేవుణ్ణి చూడమన్నారు
ఊరంతా హారతులందమన్నారు ॥కవిగారు॥

శ్రీవారి మొక్కులు తీర్చమన్నారు
చక్రాన్ని ముంచేది చూడమన్నారు
మూడుమునకలే ముఖ్యమన్నారు
మునిగి లేసేదే పుణ్యమన్నారు ॥కవిగారు॥

శ్రీహరి పెళ్ళి చూడమన్నారు
పెళ్ళికి నీ కళ్ళు చాలవన్నారు
ముగ్గుల జోరు చూడమన్నారు
ముత్యాలు జవిరేదే అందమన్నారు ॥కవిగారు॥

కవిగారు కల్లో కనిపించినారు
కవితలు మాకు నేర్పించినారు
కర్పూర జ్యోతిని చూడమన్నారు
కవితలు రాసి పాడమన్నారు ॥కవిగారు॥

రచన:
మీ పసుపులేటి క్రిష్ణ
జానపద కవి గాయకుల
టి.టి.డి.
తేది: 28.07.2008



## పూర్వ గ్రంథపరిశీలకులు



కీ॥శే॥ శ్రీమాన్ అవధానం
కార్యంపూడి రాజమన్నారు కవిగారు,
శతావధాని



కీ॥శే॥ శ్రీమాన్ అవధానం
కార్యంపూడి వేంకటకృష్ణకవిగారు
శతావధాని



కీ॥శే॥ శ్రీమాన్ కార్యంపూడి
రమాకాంతకవిగారు.

శ్రీమాన్ పణితపు నాగభూషణ
కవిగారు



# నివేదన

మహామహోపాధ్యాయ
డా॥ సముద్రాల లక్ష్మణయ్య
ఎడిటర్ ఇన్‌చీఫ్,
స్పెషల్ ఆఫీసర్, పురాణేతిహాస ప్రాజెక్ట్,
తి.తి.దే., తిరుపతి.

'నీతి లేని వాడు కోతికంటె బీదు' అన్న సామెత సుప్రసిద్ధం. దీర్ఘకాలం జీవించక పోయినా, నీతిబద్ధమైన జీవితం స్వల్పకాలికమైనా, అది దివ్యజీవితమనిపించుకొంటుంది.

నీతి మనుజుణ్ణి దుర్గతి నుండి సుగతివైపు నడిపిస్తుంది. "నీతి పథంబునన్ బ్రదుకనేర్చుట ఉత్తమ భంగి" అని భారతసూక్తి. భారతీయ సాహిత్యంలో నీతి బోధకమైన వాఙ్మయం అనంతంగా ఉన్నది. వేదకాలంనుండి నేటి వరకూ రచయితలు ఏదో ఒక రీతిలో లోకానికి నీతిని బోధించడానికై పాటుపడ్డారు.

భారతంలో విదురనీతి సుప్రసిద్ధం. పంచతంత్రం వంటి విశిష్ట గ్రంథాలు కథల ద్వారా, ఉపకథల ద్వారా నీతిని బోధించాయి.

'జానామి ధర్మం న చ మే ప్రవృత్తిః' అని దుర్యోధనుడన్నట్లు అందరికీ ధర్మమేదో నీతి ఏదో, తెలిసే వుంటుంది. కాకపోతే ఆ నీతిని ఆచరణలో పెట్టేవారు అరుదైపోయారు. ముఖ్యంగా నేటి భారతదేశంలో అవినీతి విలయతాండవం చేస్తూ వున్నది. ఉదయం నుండి రాత్రి వరకూ దేశంలో ఏదో ఒకచోట జరిగిన అవినీతిని గూర్చి వింటూనే వున్నాము.



సమాజంలో పూర్వకాలంలో గూడా అవినీతి విజృంభణ ఉండకపోలేదు. దాన్ని అరికట్టడానికి రాజశాసనాలకు శక్తి చాలదు. అది గ్రహించిన సాహిత్యకర్తలు తమ రచనల్లో నీతిబోధ పుష్కలంగా కావించారు. భర్తృహరి నీతిశతకాల వంటి ఉత్తమ గ్రంథాలు అందుకే ఆవిర్భవించాయి.

ఈ రచనల వల్ల అందరూ కాకపోయినా ఏకొందరైనా మారితే అంత మేరకు దేశం బాగుపడుతుంది. నీతులు మాటల వరకే పరిమితమై ఆచరణకు నోచుకోకపోయినప్పుడు దేశానికి దుర్గతి తప్పదు. దాని దుష్ఫలితాలను అందరూ ఆస్వాదించవలసి వుంటుంది.

నానాష్ఠానాత్పరం కార్యం త్రిషులోకేషు విద్యతే ।
సత్యం సత్యం పునస్సత్యమితి మామక భాషితమ్ ॥

అని శ్రీమలయాళయతీంద్రగీతలో శ్రీమలయాళస్వాములవారు బోధించారు. "అనుష్ఠానాన్నీ, ఆచరణనూ మించిన ఉత్తమ కార్యం ముల్లోకాలలోనూ లేదు. ఇది ముమ్మాటికీ సత్యం" అందుచేత 'సత్యమేవ జయతే నానృతమ్' ఇత్యాది ప్రబోధాలు ఆచరణలోకి రావాలి. కులాన్ని కాక గుణాన్ని గౌరవించే సంప్రదాయం సమాజంలో ఏర్పడాలి.

యోగ్యతాం హి సమాలక్ష్య యోగ్యాయ స్థానమున్నతమ్ ।
యస్మిన్ దేశే న దీయేత స దేశో నంక్ష్యతి ధ్రువమ్ ॥

అని శ్రీమలయాళస్వామివారు అన్నట్లు మనిషి యోగ్యతను గుర్తించకపోవడమే, అయోగ్యులకు ఉన్నత స్థానాలు కట్టబెట్టడమే దేశపతనానికి ముఖ్యకారణం. ఈ స్థితి తొలగే శుభక్షణానికై ప్రతీక్షిద్దాం.

శ్రీకాగితం గోవిందదాసకవిగారు అపూర్వ వాఙ్మయ స్రష్టగా విఖ్యాతి గాంచారు. వారి రచనల్లో, శతకాలు, గేయాలు, చరిత్రలు, నాటకాలు,

కావ్యాలు - ఇత్యాదిగా ఎన్నో ఉత్తమ రచనలు కలవు. వాటిని వెలికిదీసి లోకానికి అందించే ప్రయత్నం శ్రీ బిట్రాకృష్ణయ్య గారు చేపట్టడం ముదావహం. వీరి కృషివల్ల ఇప్పటికే శ్రీ వేంకటేశ్వర శతకము, భావణ మహర్షి మాహాత్మ్యం వంటి సత్కావ్యాలు వెలుగులోకి వచ్చాయి.

ఇది శ్రీ గోవింద దాస కవి గారి రమణీయమైన రచన. సువిశాల సంస్కృత వాఙ్మయంలో ఎడనెడా ఎన్నో శ్లోకాలు గోచరిస్తాయి. వాటినొకచోట చేర్చి సంకలన గ్రంథంగా సమకూర్చే ప్రయత్నం కొందరు చేశారు.

అట్టి సంకలన గ్రంథాలను పరిశీలించి అందలి భావసంపదకు మెచ్చి ఆ నీతులను ఆంధ్రజనానీకానికి అందించాలన్న దీక్షతో కవిగారు పద్యానువాదరూపమైన ఈ అంధ్రనీతిశాస్త్రం రచించారు. అనువాద పద్యాలన్నీ చంపకమాల, ఉత్పలమాల కావడం వల్ల - అతి సంగ్రహంగా సంస్కృతంలో అనుష్టుప్పులలో చెప్పబడి భావాలను వీరు కొంత విస్తృతంగా వివరించే పద్ధతిలో రచన చేశారు.

ఈ గ్రంథాన్ని శ్లోకాలతో సహా ఐలవరం వంగర సత్యనారాయణ సిద్ధాంతి, తెనాలి వారు ప్రసాదించారు. వీరి కవిత్వం రమణీయం కాబట్టి ఇందలి పద్యాలన్నీ హృద్యాలుగా ఉన్నాయి. డాక్టరు రవ్వా శ్రీహరి గారి వంటి విద్యదగ్రేసరులు ఈ గ్రంథ ముద్రణకు అవసరమగు శ్లోకాలను చేర్చమన్నారు. గ్రంథంలో చేర్చడంలో కేంద్రియ విద్యాపీఠం రిజిస్ట్రారు ఎస్.ఆర్. కృష్ణమూర్తి గారు ;కృతకృత్యులయ్యారు. డాక్టరు వొలుకుల శివశంకర్‌రావుగారు, మేడసాని వారి వంటి సాహిత్య సంపన్న పండితులు శ్రీ కృష్ణయ్య మునెమ్మ దంపతులకు శ్రీ అలర్‌మేల్‌మంగ శ్రీ శ్రీనివాసుని ఆశీస్సులు గ్రంథకర్త కీర్తి ఉన్నంత వరకు ఉండుగాక అని దీవించారు.

18-8-2015 — సముద్రాల లక్ష్మణయ్య





## ముందుమాట

ఆచార్య రవ్వా శ్రీహరి
పూర్వ ఉపాధ్యక్షులు,
ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.

'సుభాషితాలు' అంటే మంచిమాటలు అని అర్థ.ం పెద్దలు చెప్పే మంచిమాటలు జీవితాన్ని సరిదిద్దుకోవడానికి ఉపయోగపడే నీతిని తెలియజేస్తాయి. వీటినే నీతివాక్యాలు అని కూడా అనవచ్చు. మానవజీవితం ధర్మబద్ధంగా ఉండాలన్న కాంక్షతో ప్రాచీనకవులు, తమ కావ్యాల్లో నీతిని తెలియజేసే ఎన్నో సుభాషితాలను సందర్భానుగుణంగా చెప్పి ఉన్నారు. కావ్యాల్లోనే కాకుండా విడిగా నీతి. శతకాలను కూడా రచించినారు. నీతి శాస్త్రసాహిత్యం, సుభాషిత సాహిత్యం సంస్కృతంలో ఉన్నంతగా మరే భాషలో లేదంటే అతిశయోక్తి కాదు. ఆ సాహిత్యానికి సంబంధించిన గ్రంథాల్లోని 149 నీతిశ్లోకాలను గ్రహించి, సంస్కృతంలో నీతిశాస్త్రమనే గ్రంథంగా సంకలనం చేయడం జరిగింది. దీని తెలుగు అనువాదగ్రంథమే ఈ "ఆంధ్రనీతి శాస్త్రము" అనే గ్రంథం.

శ్రీ పాడిపేట కాకితము గోవిందదాసకవి ఈ నీతిశాస్త్ర గ్రంథకర్త. వీరు శ్రీవేంకటేశ్వర శతకము, భావనామహర్షి మాహాత్మ్యం మొదలైన 9 గ్రంథాలను రచించి, లబ్ధప్రతిష్ఠులైన మహాకవులు, సారస్వతపోషకులు, కడపపురవాస్తవ్యులు శ్రీమాన్ ఉడతనపల్లె పెద్దచెంచయ్యగారి ప్రోత్సాహంతో గోవింద దాసకవిగారు ఈ గ్రంథాన్ని రచించినారు.

మానవుడు తన జీవితంలో ఏయేవిషయాల మీద ఏయేవిధంగా ప్రవర్తిస్తూ జీవితాన్ని సార్థకంగానూ, సుఖమయంగానూ చేసుకోవాలో కవి

చక్కగా వివరించినాడు. ఈ పద్యాలన్నీ సంస్కృతంలోని ప్రసిద్ధమైన శ్లోకాలకు అనువాద పద్యాలు. మూలశ్లోకంలోని భావాన్ని చాలా జాగ్రత్తగా, సూటిగా, మనోజ్ఞంగా తెలుగు పద్యాల్లో మనకందించినారు. ఇవి అనువాద పద్యాలుగా కాక కవి స్వతంత్రంగా చెప్పిన పద్యాలవలెనే కనిపిస్తున్నాయి. కవిగారు అనువదించిన కొన్ని శ్లోకాల అనువాదపద్యాలు గమనించండి.

ప్రతివ్యక్తీ పుస్తకాన్ని, స్త్రీని, ధనాన్ని చాలా జాగ్రత్తగా రక్షించుకోవాలి. ఇవి పరాధీనమైన పక్షంలో జరిగే నష్టాన్ని ఈ క్రింది సంస్కృతశ్లోకం ఇలా వర్ణిస్తుంది.

**పుస్తకం వనితావిత్తం పరహస్తంగతం గతఃమ్-**
**అథవా పునరాపునరాయతం జీర్ణశః భ్రష్టశఃఖండశః**

దీనికి గోవింద దాసు గారి అనువాదం చూడండి.

పొత్తముఁస్త్రీయుఁవిత్తమును బోయిన రాదది వచ్చెనేని యా
సత్తు దొలంగి జీర్ణమగు సౌష్ఠవహీనతఁభ్రష్టయౌను నా
మొత్తము రాదుగాన నివి ముఖ్యమటంచును నియ్యరాదు జ్ఞా
నోత్తములైనవారు ప్రియ ముండిన నెప్పటికైన నేరికిన్.

మరో శ్లోకం చూడండి.

**అర్థానామార్జనే దుఃఖమార్జితానాం చ రక్షణే-**
**అయే దుఃఖ వ్యయే దుఃఖం ధిగర్థాః కష్టసంశ్రయః**

ఎన్నివిధాలుగా చూచినా ధనం మానవునికి కష్టాలనే కలిగిస్తుంది కాని సుఖాన్ని ఎప్పుడూ కలిగించలేదు అని ఈ శ్లోకం నిరూపిస్తుంది. దీనికి కవిగారి అనువాదాన్ని పరిశీలించండి.

ధనము గడింప దుఃఖమగు దానిని దాప విశేషదుఃఖ
ధనమున లాభమెక్కుడు విధంబు లభింపకయున్న దుఃఖమో



ధనము నశింప దుఃఖమగు దప్పక దుఃఖములన్ని గూర్చు నా
ధనమును నింద జేయుదురు ధారుణిలోపల జ్ఞానులెనప్పుడున్

మరో శ్లోకం పరిశీలించండి

*మాతా నిందతి నాభినందతి పితా భ్రాతా న సంభాషతే,*
*భృత్యః కుప్యతి నాభిగచ్ఛతి సుతః కాంతా చ నాలింగతే॥*
*అర్థప్రార్థనశంకయా న కురుతే సంభాషణంవై సుహృ,*
*తస్మాద్రవ్యముపార్జయ స్వ సుమతే ద్రవ్యేణ సర్వే వశాః॥*

గోవిందదాసుగారి అనువాదం చూడండి.

తల్లియునిందఁజేయుఁ దన దండ్రియుఁదృప్తి వహింపకుండు మే
లల్లెదునన్నదూఱు భటు లందఱుఁగోపముఁజేతు రెప్పుడున్
బిల్లలు వెంటరారు కడుప్రేమ వహింపదు భార్య లోకమం
దెల్లరు ద్రవ్యమున్న తనకే వశులౌదురు యర్థకాంక్షచేన్.

ఈ విధంగా గోవింద దాసకవి గారు 149 సంస్కృతనీతి శ్లోకాలను యథామూలకంగా, హృద్యంగా తెనిగించి తెనుగువారిలో నీతి ప్రబోధం కలిగించడానికి ప్రయత్నించడం అభినందించదగ్గ విషయం. వీరి అనువాధ పద్యాలు భర్తృహరి నీతిశతర శ్లోకాలను అనువదించిన పద్యాలు ఏనుగు లక్ష్మణకవి పద్యాలను తలపిస్తున్నాయనడంలో సందేహం లేదు.


సమాజానికి ఎంతో ఉపయోగకరమైన ఈ గ్రంథాన్ని ముద్రించడానికి కృషిచేసిన మిత్రులు సారస్వతప్రియులు, సహృదయులు శ్రీకృష్ణయ్యగారి భాషాభిమానాన్ని, గోవిందదాసకవి గారిపై వారికున్న అభిమానాన్ని, గౌరవాన్ని అభినందిస్తున్నాను.

ఈ సందర్భంగా శ్రీకృష్ణయ్య గారికి ఒకసూచన. తరువా ముద్రణలో ఈ పద్యాల నన్నింటికీ మూల శ్లోకాలను సంపాదించి వాటితో పాటుగా తెలుగుపద్యాలను ముద్రిస్తే బాగుంటుంది. అప్పుడు అనువాదంలో కవిగారు చూపిన ప్రతిభ పాఠకులకు అవగతమయ్యే అవకాశం ఉంటుంది.

ఇంత చక్కనిగ్రంథాన్ని రచించిన కవీశ్వరులు శ్రీ గోవిందదాసక గారు మనందరికీ చిరస్మరణీయులు.

కవిగారిపైనున్న గౌరవాభిమానాలతో, తెలుగు భాషపైనున్న అభిమానంతో, జాతిసద్వర్తనంపై ఉన్న ఆకాంక్షతో ఈ గ్రంథముద్రణకు ప్రయత్నించిన శ్రీ కృష్ణయ్య గారికి నా అభినందనలు.

**పదమూడవేల ఎనిమిదివందల అన్నమయ్య కీర్తనలకు డిక్షనరీ(నిఘంటువు) వ్రాసినవారు. – డా॥ అచార్య రవ్వాశ్రీహరి పద్మశాలి**



**శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర నాట్యకళామండలి (1945)**
**పాడిపేట – తిరుపతి.**



# ప్రహర్షము

కనకాభిషేక, నవరత్నాభిషేక, మౌక్తికాభిషేక, హంస వాహనారోహణ, మకరకుండల, సింహ లలాట సువర్ణ హస్త ఘంటాకంకణ సత్కారశాలి.
పంచాంగ కర్త – సిద్ధాంతి రత్న – వాస్తు సమ్రాట్
దైవజ్ఞ సార్వభౌమ – బహు కళా కోవిద – జ్యోతిష వాస్తు విభూషణ్

**దైవజ్ఞ : వంగర సత్యనారాయణ సిద్ధాంతి**

శతక వాఙ్మయమతి ప్రాచీనమయినది. సంస్కృతమున మయూరాది మహా కవులు తొలుదొల్త శథకముల రచించిరి. సంస్కృత వాఙ్మయమునుండి తెలుగున ప్రవేశించిన సాహిత్య ప్రక్రియలలో శతక సంప్రదాయమొకటి. పదమూడవ శతాబ్ది నుండి అవిచ్ఛిన్నముగా కొనసాగుచున్నదీప్రక్రియ.

శతకమనగా **"శతేన శతకం ప్రోక్తమ్"** నూరు పద్యములు గల గ్రంథము శతకము. నూరు గాని అంతకంటే ఎక్కువ గాని ఉండవచ్చును. భగవదర్చనలో అష్టోత్తర శతమో, అష్టోత్తర సహస్రమో నామములుండుట ఆచారము. మాల ధరించునపుడు 108 గాని, అందులో సగము 54 గాని, అందులో సగము 27 గానీ మాలగా తయారించి ధరించుట కద్దు. అనగా ఏదైనా 9 పరమేష్ఠి రావాలని నియమము.

సంస్కృత ప్రాకృతములలో శతి, త్రిశతి, పంచశతి, సప్తశతి, సాహస్రి వంటివి కలవు. హాలుని గాథాసప్తశతి ప్రసిద్ధము. సాంఘిక దురాచారములపై దండెత్తి వేమన వెలార్చిన దృష్టాంతములు తెలుగునాట సామెతలుగా, లోకోక్తులుగా జాతీయములుగా స్థిరపడ్డాయి. ఆయన సంఖ్యా నియమము లేక వేల పద్యములు రచించెను. చదువురానివారు సైతము ఒకటి రెండు వేమన శతకమ పద్యములు రానివారుండరు. మహాకవి విశ్వనాథ పంచశతి మధ్యాక్కరలను శతకమనే వ్యవహరిస్తారు. ఇట్టివి అనియత శతకాలు.

శత శబ్దము బాహుళ్యాన్ని సూచిస్తుంది. నూట ఇరవై సంవత్సరాలు బ్రతికే వీలున్నా "శతమానం భవతి" అన్నట్లు. పదమూడవ శతాబ్ది ఆరంభమున పాల్కురికి సోమనాథుడు రచించిన 'వృషాధిప శతకము' సర్వలక్షణ సంపన్నమయిన ప్రథమాంధ్ర శతకము. అందుకా శివకవి సార్వభౌముని విమర్శకులు శతక వాఙ్మయ బ్రహ్మగా కీర్తించిరి. ఏనుగు లక్ష్మణకవి "సుభాషిత రత్నావళి"గా భర్తృహరి సంస్కృత సుభాషిత త్రిశతిని అనువదించాడు. ఆ పద్యాలు ఆంధ్ర సాహిత్యలోకానికి సుపరిచితాలు. దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారి కాలమునకే ఆరువేల శతకాలున్నవని అంచనా. ఇప్పటికి ఇంచుమించు ఏడు వేలకు చేరి యుండును.

ఇప్పటికి రెండు శతాబ్దాలకు పూర్వమొక పద్మశాలి మహిళా కవయిత్రి, పరమ పవిత్రురాలు శ్రీమతి దార్ల సుందరమ్మ "భావలింగ శతకము"ను ప్రజాకవి వేమనకు దీటుగా వ్రాసి లోకమునకు సమర్పించినది. గుంటూరు జిల్లా చర్లగుడిపాడులో గంజి శ్రీరాములు-నాగమాంబ దంపతులకు పుట్టి దార్ల శేషయ్యను వివాహమాడి రామచంద్రాపురం (రామాపురం కానోపు) మెట్టితినని వ్రాసుకొన్నది.

"నూట యిరువదొకటి యాటవెలందుల
నాటలాడుకొంటి ననుభవమున
సూటిజూచినట్టి సుందరమ్మను నేను
పాప భయ విభంగ భావలింగ".

శాలివాహన శకం 1755 విజయనామ సంవత్సర నిజ చైత్ర పూర్ణిమ నాటికి వ్రాసినని ముగించితినని – అప్పటికి ముప్పదియేండ్లని వ్రాసుకొన్నది. 'ఆటవెలదికున్న హంగు దేనికి కద్దు – ఆంధ్రమునకు జీవ మాటవెలది'. అని కదా కావుల భావన.



సత్యవ్రతమునందు నిష్ఠగల విజయనగర సామ్రాజ్యమేలు శ్రీమదానంద గజపతి మహారాజు 1897లో "సతతము సంతసమొసంగు సత్యవ్రతికిన్". అని సమస్యనీయగా చతుర్విధ కవితా విశారదులు, ఘటికా శత గ్రంథ కరణ ధురీణులు, శతలేఖిన్యవధాన ధౌరేయులు-గద్వాల, వనపర్తి, ఆత్మకూరు, విజయనగరం, పిఠాపురం, నూజివీడు, శ్రీకాళహస్తి, వేంకటగిరి, కార్వేటినగరం మున్నగు మహారాజాస్థానములలో అవధానములు నిర్వహించి మహోన్నత సత్కారములంది సమకాలీన విద్వత్కవులలో ప్రముఖ స్థానమలంకరించిన మహనీయులు శ్రీమాన్ కార్యముపూడి రాజమన్నారు శతావధానిగారు (1846–1916).

"సుత ధన మందిర వనితా
గత మోహోదగ్రపాశ ఖండనమున జా
గ్రత గలిగి మెలగ నేర్చిన
సతతము సంతసమొసంగు సత్యవ్రతికిన్".

అని నూట ఎనిమిది విధముల శతకముగా పూరించిరి. మరియు "మాధవస్వామి శతకము"ను పండితైకవేద్య ప్రౌఢకృతిని వ్రాసిరి.

శ్రీమదవధాన సిద్ధాంత పీఠికా సామ్రాజ్యమేలు డా॥సి.వి.సుబ్బన్న శతావధానిగారు చిన్నతనమున ఆదిత్య త్రిశతి వ్రాశారు. ఏలనో ముద్రణ కాలేదు. మచ్చునకొక పద్యము...

"పదుగున్ బేకయు నేర్చికూర్చి విలసత్పాలైక నిర్మాణ కౌ
శలమున్ జూపిరి మత్కులోద్భవులు శశ్వత్ సాహితీ రాజవీ
ధుల వాగర్థములేర్చికూర్చి విలసత్ శ్లోకైక నిర్మాణ కౌ
శలమున్ జూపి పితౄణ ముక్తి గనెదన్ సంజ్ఞావతి వల్లభావ".

మన పూర్వులు ఆయుర్వేద విద్యార్థులకు సంస్కృత "అభిధాన రత్నమ అనబడే షడ్రస నిఘంటువుతోబాటు 'వైద్య శతశ్లోకి'ని కూడా క బోధించేవారు. రెండూ కరస్థమైతే వనౌషధ విజ్ఞానము, ముఖ్యమైన వ్యాధు చికిత్సలు తెలిసినట్లేననేవారు. ఒక అజ్ఞాత కవి ఆ శత శ్లోకాలను తె పద్యాలుగా అనువదించాడు. కొన్ని వ్యాధులకు ఔషధ కల్పాలు, వి వృత్తాలలో వ్రాశాడు. ఆయన వ్రాతలను బట్టి తంజావూరు ప్రాంతమువా తోచు చున్నది.

అలానే మన పురాణేతిహాస ధర్మశాస్త్ర గ్రంథాల నుండి నిత్య జీవి కన్వయించే వంద శ్లోకాలను సంకలనం చేసి "నీతి శాస్త్రమ"ను పే మహనీయుడో ముద్రణాలయములావిర్భవించిన క్రొత్తలో ముద్రి ప్రకటించాడు. ఆ రోజులలో దాని ఖరీదు 'అణా' ఉండేది. అది పెద్దలంద నచ్చింది. దానిని చిన్న పిల్లలకు నేర్పుతూ "శత శ్లోకేన పండితః" అంట 100 శ్లోకాలు చదివి సందర్భ శుద్ధిగా చెప్పగల్గితే పండితుడైనట్లేననే వా అప్పటి గురువులు "యస్య జ్ఞాన దయాసింధో గోద దాటితే అదే సందు.. అంటూ చతురతగా, హాస్య స్ఫోరకంగా విద్యార్థులను నవ్విస్తూ మనస్ప పట్టేవిధంగా శిక్షణనిచ్చే వారు. తర్వాత తర్వాత ప్రసిద్ధ నీతిశాస్త్ర శ్లోకా మరికొన్ని కలిపి అనుభవజ్ఞులు ముద్రణలో 150 శ్లోకాలకు పె ముద్రించారు.

పై నీతి శాస్త్ర శ్లోకములు నూటయాభై అనువది చంపకోత్పలములలో తెలుగు పద్యాలుగా వ్రాసిన శతకమే ప్రస్తుత "ఆంధ్ర నీతి శాస్త్రము". గ్రంథకర్త 15 సంవత్సరములకే ఒక గురుదేవుడి శారదాదేవి దివ్య మంత్రోపదేశంతో అచిరమున సిద్ధిపొంది మహత్వ క పటుత్వ సంపద లందిన సరస్వతీ పుత్రుడు శ్రీమాన్ కాగితపు గోవింద



కవిగారు (1878–1952). ప్రబంధ లక్షణములన్నీ పుష్కలముగా ఉన్న "శ్రీభావనాఋషి మాహాత్మ్యము"నకు ప్రబంధ గౌరవం దక్కింది. తిరుపతికి సమీపమందున్న పాడిపేటలో 1878లో చిన్న మునిస్వామి – మునెమ్మ దంపతుల గర్భశుక్తి ముక్తామణియై జనించి మేనమామ కూతురు సౌభాగ్యవతి 'లక్ష్మి'ని పెండ్లియాడి 15 సంవత్సరముల వయస్సునకే కవిత్వం వ్రాసి ప్రఖ్యాతిని గాంచితినని చెప్పుకొన్నాడు. శ్రీవేంకటేశ్వర, పద్మావతి, రామచంద్ర, సీతామాతలపై భజన గీతాలు, కీర్తనలు, జావళీలు వ్రాయగా పరమ రమణీయములై ప్రజాదరణ పొందినవి. ఇక బలగరుడ సత్యగర్వాపహరణ, పురూరవ, పద్మావతీ పరిణయాద్యనేక నాటకాలు వ్రాసి ప్రేక్షకులకు శ్రేయముగా ప్రదర్శింప జేశారు. ఏ పాఠశాలలో అడుగు పెట్టకుండా అనేక కావ్యాలు, అందున అలంకారికులు 'నాటకాంతాని కావ్యాని' అని శ్లాఘించే నాటకాలు సైతం వ్రాశారు. కార్వేటి మహా సంస్థానాధీశులు శ్రీమత్ సర్వోత్తమ తిరుమలేంద్ర మహా రాజాస్థాన కవులుగా మహోన్నత సన్మాన సత్కారములందుకొన్నారు.

శ్రీ గోవిందదాసకవిగారు సహజ పాండిత్య పట్టభద్రుడు. రామచంద్ర భక్తశిఖామణి. లోకవృత్త పరిశీలన, సదవగాహన గల లాక్షణికుడు. వేమన, కవి చౌడప్ప వంటి సహజ కవుల కోవకు చెందినవాడు. అర్థ శబ్దాలంకార చమత్కారము, మృదుమధుర పద ప్రయోగ నైపుణ్యము, సుబోధకమైన శైలి, ఉభయ భాషా సాహిత్య పరిజ్ఞానముతో మాధుర్యవంతమైన ద్రాక్షా పాకమున పద్యనిర్మాణము చేయగల నేర్పరి. మూలమందున్న అర్థగౌరవమునకు భంగము రాకుండా, అవసరమున్నచో స్వతంత్రించియు, ఒకచో మూలమునకు మెరుగులు దిద్దుచూ, మక్కికి మక్కిగాగాక అనువదించారు. "మక్కికి మక్కి యన్నయటుమార్చిన కావ్యము శ్రావ్య మెట్లగున్." అని తిరుపతి కవులంటారు.

"సంస్కృతము సూటికొకడైన చదువ లేడదు.
తెనుగు నేనరుడైనను తెలియ గలడు..."

"ఆంధ్రభాష యమృత మాంధ్రాక్షరంబులు
ముద్దులొలుకు గుండ్ర ముత్తియములు
ఆంధ్ర దేశ మాయురారోగ్య వర్ధకం
బాంధ్ర జాతి నీతి నఖిలషించు".

ఇట్టి పెద్దల సూక్తులెన్నియో పుణికి పుచ్చుకొన్న శ్రీ కాగిత్స
గోవిందదాస కవిగారు తెలుగులో వ్రాసి పాఠకులకు సుబోధకమ
చేసినందులకు కృతజ్ఞత పాటించుచూ శ్రీవారి దివ్యాత్మకు శ్రద్ధా సుమనోంజ
ఘటించు చున్నాను.

ప్రజలకు సత్య నిష్ఠ, ధర్మపథము, ఋజు మార్గము, ఆత్మ స్థైర్యమ
అహింస, త్రికరణశుద్ధి, స్థిత ప్రజ్ఞ, జ్ఞానము ఇత్యాది పదాలకు అర్థ
తెలియాలి. అందుకు ఈ చిన్న పుస్తకం చదివి జీర్ణించుకొని చిన్నతనంలో
ఎపిల్లలకు బోధించాలి. ప్రభుత్వం పాఠశాలలో ఉపవాచకంగా నియమించాల
అలా చేసిన నాడు రామరాజ్యంలా, స్వర్ణయుగంలా మారి మన దేశ
సుభిక్షవంత మవుతుందని నా ప్రగాఢ విశ్వాసము.

సహృదయ స్నేహశీలి బిట్రా కృష్ణయ్య గారు ఆంధ్ర నీతి శాస్త్ర
దొరకలేదని నాకు ఫోన్ చేశారు. 1939లో ప్రింటయిన కాపీ న
గ్రంథాలయము నుండి ఫోటోస్టాట్ తీసి పంపితిని, మహదానందపడ్డార
వీటి సంబృత 150 మూల స్లోకాలు దొరకక మరల నన్నే సంప్రదించ
అవి కూడా నా వద్దనే ఉన్నాయి లెమ్మని చెప్పి భిన్న ముద్రణాలయా
ప్రకటించిన రెండు శిథిల శిథలముగానున్న కాపీలు ఫోటోస్టాట్ తీసి మెయి
చేశాను. నాకు మహానిధిని సంపాదించి పెట్టితిరని ప్రహర్ష



పులకాంకితులైనారు. కాపీలు అందుకొని నిర్మాణాత్మకమయిన కృషి
చేసినందులకు శ్రీ బిట్రా కృష్ణయ్య మునెమ్మ దంపతులకు కృతజ్ఞతా
నిబద్ధుడనై, కవిగారి మిగిలిన అన్ని పుస్తకములకు వెలుగు రేఖలు ప్రసాదించ
కృషి చేయ గోరుచున్నాను.

సహృదయతతో పుస్తక ముద్రణ ద్రవ్య సహాయమొనర్చినందులకు
శ్రీ తిరుమల తిరుపతి దేవస్థాన యాజమాన్యము వారికి, కలియుగ దైవం
శ్రీవేంకటేశ్వర స్వామివారి దివ్య పాదారవిందములకు నా నమస్కార శత
సహస్రములు.



ఇతి శ్రీః

భవద్ధితైషి

తెనాలి
2-10-2015

- వంగర సత్యనారాయణ సిద్ధాంతి.





'సురాపగధార' అనే పేరుతో నా తాత్పర్య వివరణం మరియు కవిగారిని అనుసరించే భాగ్యం నాకు కలిగినందుకు శ్రీనివాస ప్రభువుకు, శ్రీపద్మావతి అమ్మవారికి శతాధిక వందనములు.

- డా॥ వొలుకుల శివశంకరరావు
తాత్పర్య వివరణ కర్త

## పీఠిక

### వేదశీర్షుడు - గోవిందదాసకవి

శ్రీసరస్వతీ వరప్రసాదలబ్ధ కవితాధురంధరుడయిన పాడిపేట గోవిందదాస కవివర్యులు శ్రీ తరుణేశ్వరు కరుణ వలన వైభవ ప్రాభవములనందిన పుణ్యాత్ములు. తిరుపతి పట్టణానికి సమీపమున నుండుటచే శ్రీవేంకటేశ్వర స్వామికి అనుంగు ప్రియభక్తులై శ్రీవారి అనుగ్రహాన్ని పరిపూర్ణంగా పొందిన సుకృతిగా వీరు సుకవితా నిర్మాణ చాతురీ ప్రౌఢిమ నంది శాశ్వత కీర్తి ప్రతిష్ఠలతో వరకవిగా ఆంధ్రసాహితీ లోకంలో సుప్రసిద్ధిని పొందారు.

తన కృతులన్నింటిని మాధవాంకితంగా విరచిస్తూ - గ్రంథముద్రణకూ తన జీవనానికి ప్రోత్సహించే సహృదయములను నోరారా కీర్తించిన మహా సుజనులు శ్రీగోవిందదాసులు.

ఈ వరకవి కృతులలో రెండింటికి తాత్పర్య వివరణము లఘుటీక వ్రాసిన భాగ్యం నాది. ఒకటి శ్రీ తి.తి.దే.వారి ముద్రణ శ్రీ వేంకటేశ్వర శతకం. రెండవది - ఈ ఆంధ్రనీతి శాస్త్రం.

తి.తి.దే. ఆర్థిక సహాయంతో మూడవ గ్రంథానికి మూడాశ్వాసాల పద్య ప్రబంధమయిన 'భావనామహర్షి మాహాత్మ్యానికి పీఠిక'ను కూడ వ్రాసే అదృష్టం కూడ కల్గింది - నాకు ఆ విధంగా.

వీరు నాకు పరమపూజ్యులై నన్ను ప్రగతి పథంలో నడిపించుచున్న మాన్య పూజ్యవతంసునిగా కనుల ముందు వారి ప్రత్యక్షస్వరూపం నిరంతరం పొందుతున్న అనుభూతినాది.



సుమారు 90 సంవత్సరాల క్రితం ఈ ఆంధ్ర దేశమంతటా తన రచనలతో భజన గీతావళితో - శ్రీవేంకటేశ్వర భక్తి గీతాలతో - మహాప్రజల గౌరవాన్ని పరిపూర్ణంగా పొంది చరిత్ర ప్రసిద్ధులయిన - చంద్రగిరికోట సంస్థాపకులయిన శ్రీ కార్వేటి నగర రాజధానిగా ఈ సీమను పరిపాలించిన ధర్మ ప్రభువులు - శ్రీకార్వేటి సంస్థానాధీశులకు ముఖ్య కవి వతంసులై- వారి ప్రేమాదరణలను పొందిన భాగ్యం వీరి కుంది.

### రికార్డు కాబడిన సి.డి.లు.

వీరి రచనలలో రెండు - శ్రీ వేంకటేశ్వర శతకం - గ్రంథమంతా తాత్పర్య సహితంగా 5 గంటలు వ్యవధిగా కల సి.డి.గా నిర్మాణం పొంది - ప్రపంచ తెలుగు మహాసభల్లో అప్పటి క్యాబినెట్ మంత్రి శ్రీమతి గల్లా అరుణకుమారిగారి సువర్ణ హస్తములతో ఆవిష్కరింపబడింది.ఆ పిమ్మట శ్రీవేంకటేశ్వరశతకం తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే ప్రచురింపబడి - 2014 బ్రహ్మోత్సవాలలో స్వామివారి సన్నిధిలో సూర్యప్రభ వాహన సందర్భంగా తి.తి.దే. అధికారులు మరియు పరిపాలకులు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ మాన్య మహోదయులు శ్రీ దత్తుగారిచే ఆవిష్కరించడం జరిగింది. ఇప్పుడా గ్రంథాలు శ్రీవారి పుస్తక విక్రయశాలల్లో అందరికీ అందుబాటులో ఉన్నాయి. ఇలా ప్రసార సాధనాలన్నింటిలో బహుళ ప్రచారాన్ని పొందింది ఆ గ్రంథం.

అలాగే ఈ గ్రంథం - ఇంకా ముద్రణ కాకముందే సుమారు 6 గంటల కాలం వ్యవధిగా గల సి.డి.గా రికార్డు కాబడి శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం ఆలిండియారేడియో ఎఫ్.ఎమ్. శాఖలో కొన్ని నెలల పాటు ప్రతి శుక్రవారం అరగంట చొప్పున ప్రసారం జరిగి బహుళ ప్రజాదరణ పొందింది.

ఈ రెండింటిని ప్రవచనం చేసిన ప్రవక్తగా నాకు మహాభాగ్యా కలిగించిన పూజ్యులు శ్రీ గోవిందదాస కవిగారేనని నేను ఎప్పటి నమ్ముతుంటాను. ఈ శుభముహూర్తంలో కవిగారి మనుమలు శ్రీబి వెంటకృష్ణయ్య, మునెమ్మ దంపతులు బహుధా ప్రశంసలకు అర్హులు. వా ఎంతో భక్తిశ్రద్ధలతో కవిగారి గ్రంథాలన్నింటినీ వెలుగులోకి తెచ్చుట శక్తికి మించి ప్రయత్నించారు. గోవిందదాసకవి పుణ్యాత్మ స్వరూపులు అందుచే వారు నిరంతర చిరంజీవులే.

## వాణీ వరప్రసాదం

ఈ కవివరుల కవిత్వాన్ని గూర్చి ప్రముఖులు వివరం వివరించారు. నేను ఆ విషయాన్ని విడిచి వారి పూర్వజన్మ గాథల బహూత్తములుగా, వేదశీర్షులుగా ప్రఖ్యాతిపొందిన పద్మశాలీయుల పురాకృ పుణ్యవైభవాన్ని గూర్చిన చరిత్ర తెలియజెప్తున్న కొన్ని ముఖ్య విషయా సంక్షిప్తంగా తెలియ చెస్తాను.

ఈ పద్మశాలీయులు చేనేత వృత్తిని చేపట్టిన వయన కళానిపుణులు

వీరిని గురించి బ్రహ్మాండ పురాణంలో – అంతర్భాగమయిన దేవాం పురాణం ససాకల్యంగా సంపూర్ణంగా వివరించింది.

ఆ పూర్వ గ్రంథాల ఆధారంగా

1. దేవాంగులు – పద్మసాలీయులు ఒకే కులానికి చెందినవారు.

2. వీరిలో శ్రీనారదమహర్షుల ప్రభావంతో వైష్ణవం స్వీకరించి కొంద పద్మసాలీయులై హరికి అత్తింటివారు – సిరికి పుట్టింటి వారని ప్రఖ్యా పొందారు.

3. దేవాంగులు శైవమతావలంబులై శ్రీశైల స్వామికి శివరా మహాపర్వంనాడు జరిగే ఉరులింగోద్భవ మహా కళ్యాణానికి కళ్యాణ తలపా నిర్మాణం చేసి అలంకరించే మహాభాగ్యాన్ని పొందారు.



పద్మశాలీయులు 108 వైష్ణవాలయాలలో శ్రీ మహాలక్ష్మికి మొట్టమొదట ఆడపడుచు లాంఛనములు – పసుపు కుంకుమ పట్టుచీరలు సమర్పించే మహాభాగ్యాన్ని పొందారు.

తాళ్ళపాక అన్నమాచార్యులవారి మనుమలు చిన్నన్నగారు పద్మశాలీయులకు గురుదేవులు. వారు అమ్మవారితో పలికించిన సాక్ష్యానికి మరెంతగానో భక్తిప్రపత్తులు పెంచుకొన్న వీరు భారతదేశం మొత్తంలో 108 సుప్రసిద్ధ వైష్ణవక్షేత్ర నిర్మాణాల్లో – తమకు పుణ్యం రావాలని – మగ్గానికి, ఒక వరహా ఇంట్లో పెండ్లి జరిగినపుడు ఒక బంగారు వరహా – ఇలా రెండు బంగారు వరహాలు భారతదేశమంతటా ఉన్న పద్మశాలీయులు వేదశీర్షులై తమ వదాన్యతను క్షేత్ర నిర్మాణాలలో నిక్షిప్తం చేశారు. సుప్రసిద్ధ వైష్ణవ ఆలయ నిర్మాణాలలో ఒకవంతు పుణ్యం వేదశీర్షులయిన వీరిదిగా సాక్ష్యాలున్నాయి.

ముఖ్యంగా తిరుపతి పట్టణంలోని శ్రీనివాస మంగాపురంలో శ్రీకల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం మరియు తిరుచానూరులో శ్రీపద్మావతీ అమ్మవారి ఆలయనిర్మాణం మహాభక్తులయిన వీరు పూనుకొని అందరినీ భాగస్వాములుగా చేసి అమ్మవారిని ప్రతిష్ఠను చేసిన ఘనత ఈ వంశీయులదే.

శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామికి ముందుగా పూజలు చేసిన భక్తురాలు యోగిని అయిన శ్రీ తాయారమ్మగారు పాడిపేట నుండి వచ్చిన పద్మశాలీయుల ఆడపడుచేనని ఇప్పటికీ అందరూ చెప్పుకుంటారు.

ఇక చేనేతలుగా ప్రఖ్యాతి పొందిన వీరికి పురాణాలు తెలియజెప్తున్న అంశాలు చాలా ముఖ్యమైనవి వున్నాయి. దేవాంగపురాణం – వీరిని

1. అప్రాకృత విప్రులనీ -
2. బ్రహ్మణ్యాధిపులనీ -
3. గర్భబ్రాహ్మణులనీ-
4. దేవాంగ బ్రాహ్మణులనీ- వివరించి చెప్పింది.

అప్రాకృత విప్రులుగా పేరుపొందినవారు.

గాయత్రీ సూత్రకర్తలనీ వీరు బ్రహ్మదేవునికి కూడ బ్రహ్మత్వ తన గాయత్రి సూత్ర ప్రదానంతో కల్గించిన దేవల మనుబ్రహ్మ వంశమూల పురుషుడనీ - వారినే వైష్ణవంలో భావనా ఋషిగా పేర్కొనడం జరిగిందనీ సాక్ష్యాలు - గ్రంథస్థ ఆధారాలూ ఉన్నై. శ్రీమత్ చౌడేశ్వరీ - 64 విద్యల తల్లి. చౌడమాంబ వీరిరువురికీ కులదేవత.

కడప జిల్లా నందవరం శ్రీచౌడేశ్వరి అమ్మవారి ఆలయం అమ్మవారికి ఇరువైపుల ఉన్న సిద్ధుల విగ్రహములు దేవలమనుబ్రహ్మ ఒక - భావనా ఋషి ఒకరు అని తెలియజేస్తున్నాయి గ్రంథాలు. 11వ శతా లోని నందవరం రాజులచే నిర్మితమయిన ఆలయమే శ్రీచౌడేశ్వరీ దే ఆలయం.

## దేవాంగులు - పద్మశాలీయులు

వీరువురూ మొదట అచ్చ తెలుగులో జాండ్రులని పిలువబడినా అంటే పత్తి చెట్టును దేవతగా పూజించి ఆ పత్తి నుండి వచ్చిన స దారంతో నైపుణ్యాలతో వస్త్ర నిర్మాణం చేస్తారు. కావున వీరిని జాండ్రులు పిలిచారు.

'ఈథ్‌గారు థర్‌స్టన్' అనే విదేశీయ ఆంగ్ల విద్యావేత్త, పరిశోధకు తమ పరిశోధన గ్రంథంలో -'జాండ్ర' అనే శబ్దానికి అర్థం చెపుతూ-



Jandra 'ది గ్రేట్ మాన్' గొప్ప వ్యక్తి - అని అర్థ వివరణ చేసి పద్మసాలీయులను గూర్చి దేవాంగులను గూర్చి ఒక నాలుగు పేజీలు సోదాహరణంగా వివరించి వ్రాశారు. అతడు చెప్పిన అన్ని విషయాలు ఇప్పటికీ నిలిచిన అక్షర సత్యాలు. గొప్ప నిజాలు.అందుచే చేనేత వృత్తిలో కొనసాగుతున్న దేవాంగులు పద్మసాలీయులు ఇరువురూ గాయత్రీ సూత్రకర్తలనీ బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య కులాలవారికి సూత్రప్రదాతలనీ వస్త్ర నిర్మాతలనీ, అందరికీ వస్త్ర ప్రదాతలనీ మహా విజ్ఞానానికి శిఖరాయమాణమైన శ్రీగాయత్రీ పీఠాలకు వీరు వంశానుగతంగా పీఠాధిపత్యాన్ని పొందే భాగధేయం కలవారనితెలుస్తూ వుంది.

వైష్ణవం స్వీకరించిన పద్మసాలీయులు బహూత్తములుగా సంఘంలో పేరు పొందారు. వీరికి 'వేదశీర్షులు' అనే మహా గౌరవ పురస్కారం ఈకులం వారందరూ పొందడం జరిగింది.

అటువంటి సనాతన భారతీయ ధర్మం రక్షాణువుల్లో ప్రవహించే మహాధర్మాత్ముల వంశంలో గోవిందదాసకవి జననం జరిగింది కావున, వారు అనితర సాధారణమయిన, అనన్య సాధ్యమయిన మహా ప్రతిభా వైవిధ్యాన్ని "ప్రపేదిరేప్రాక్తన జన్మవిద్యాః" అన్న ఆర్యోక్తికి నిదర్శనంగా కవితా ప్రాభవాన్ని వరవీణాపాణియయిన శ్రీశారదామాతచే పొంది గొప్ప కవిత్వాన్ని వారుచెప్పారు.

అందుకే వారిని ఎందరో ప్రాజ్ఞులు మరియు పంచ సహస్ర అవధానులుగా ప్రఖ్యాతి పొందిన మేడసాని మోహన్‌గారు తమ పీఠికలో కారణజన్ములుగా గోవిందదాసకవిని పేర్కొన్నారు.

## ఈ అంశాలకు ఆధార గ్రంథాలు.

1. దేవాంగ పురాణము – బ్రహ్మాండ పురాణాంతర్గత 18 ఆశ్వా పద్యకావ్యం.
2. తిరుమల తిరుపతి దేవస్థానం పబ్లికేషన్ S.No .107 తిరు వెంకటేశ్వర సాదు సుబ్రమణ్యం శాస్త్రి రచన.

   రచయిత – విద్వాన్ శ్రీ పింజల సోమశేఖర్ కవి, రావూరిపే వేటపాలెం.
2. సప్తగిరి మాసపత్రిక – పరిశోధన వ్యాసం'
3. తిరుచానూరు అమ్మవారి వైభవం – సిరి కొలువు
4. అన్నమయ్య వంశీయుల కైఫీయత్తులు– శాసనా నిత్యకళ్యాణపురం.
5. శ్రీనివాసమంగాపురం – రచయిత జూలకంటి సుబ్రహ్మణ్యం
6. దేవాంగమూల స్తంభనం –ప్రాచీన గ్రంథం.

ఈ గ్రంథాలలో మరెన్నో వివరాలు పరిపూర్ణంగా కలవు. పాఠకు పరిశీలించగలరు.

**శ్రీ భద్రలక్ష్మీ సమేత భావననారాయణ స్వామి ఆలయ ధర్మకర్తలు**

శ్రీమతి చిట్రా మున్నెమ్మ భర్త కృష్ణయ్య,
తిరుచానూరు స్వర్ణముఖి ప్రాంతం,
శ్రీకృష్ణదేవరాయులు వారు నామకరణం చేసిన గ్రామం,పాడిపేట,
పద్మశాలి వీధి, తిరుచానూరు, తిరుపతి.
చరవాణి 94913 10299



# ఆంధ్రనీతిశాస్త్రం

## పీఠిక

ఆంధ్ర నీతిశతకానికి "సురాపగ ధార" అనే పేరుతో తాత్పర్య వివరణం వ్రాసిన రచయిత మరియు సి.డి.గా చెప్పిన ప్రవక్త – శ్రీగోరంట్ల వెంకన్న ఓరియంటల్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ – సుప్రసిద్ధ ధారణావధాని.

కీర్తిపురస్కార విజేత – మహోన్నత రత్నహార సత్కారగ్రహీత, ద్వివర్యాయ కనకాభిషేక సువర్ణఘంటా కంకణ రత్నాంగుళీయ పురస్కారగ్రహీత– ఆంధ్రసాహిత్యంలో ఇటర్నేషనల్ వరల్డ్ రికార్డులు 15 తన ధారణావధానంచే పొందిన మొదటి తెలుగు సాహితీవేత్త "మ్యాన్ ఆఫ్‌ది వరల్డ్‌రికార్డ్స్– అవార్డు గ్రహీత.

డా॥ వొలుకుల శివశంకరరావు.
ఎం.ఎ. పి.హెచ్.డి., రిటైర్డ్ ప్రిన్సిపాల్,
శ్రీగోరంట్ల వెంకన్న ఓరియంటల్ కాలేజి,
తిమ్మసముద్రం, ప్రకాశం జిల్లా.
ఫోన్ –99482 79899

ఓం శ్రీరామ

7-4- 2014

# పీఠిక



మహామహోపాధ్యా
ఆచార్య జి.యస్.ఆర్. కృష్ణమూ
రిజిస్ట్రార్, యస్.వి.వేదవిశ్వవిద్యాలయ
తిరుప

ఎనుబది నాలుగు లక్షల జీవరాశులలో మానవుడుగా పుట్ట ఎంతో పుణ్యఫలం. విద్యలలో ఆరితేరుట మరింత సుకృతఫల కవిత్వమబ్బుట సరస్వతీ వరప్రసాదసాధ్యం. చక్కటి వర్ణనా నైపుణ్యం కలి యుండుట సారస్వత సేవా లభ్యం.

విద్యావంతుడై కవిగా తన ప్రతిభతో కీర్తినార్జించిన కవులు చా అరుదుగా ఉంటారు. విశాల కవి ప్రపంచంలో ఇద్దరో, ముగ్గురో లే నలుగురో ఐదుగురో ఉంటారని ఆనందవర్ధనుడు నొక్కివక్కాణిస్తా అందుకుదాహరణగా కాళిదాసు మొదలయిన కవులనే నిర్దేశించాడ ఇటువంటి కవులు గత శతాబ్దంలో కూడా ఉండటం విశేషం. ఆ కవుల దైవీసంపదగల సౌజన్యమూర్తులు కూడా వేళ్లలో లెక్కింపగలవారే యుంటా

అటువంటి కవులలో కీ.శే. కాకితవు గోవిందదాసక గణమాన్యులు. వీరు పద్మశాలీయవంశంలో జన్మించారు. భృగు గోత్రం జన్మించిన పద్మావతీదేవి అమ్మవారు వీరి ఆడపడచు అని ప్రసిద్ధి. నివాస స్థానము శ్రీ తిరుపతిక్షేత్రమున తిరుచానూరు పట్టణమున సమీపమునగల పాడిపేట. ఇప్పటికీ వీరి బాంధవులు ఆ గ్రామం ఉన్నారు. వీరు క్రీ.శ. 1878వ సం॥రంలో జన్మించారు. అది బహుధా నామ సంవత్సరం.



పూవు పుట్టగానే పరిమళించునట్లు బాల్యమునందే 15వ ఏటఒక మహాత్ముడనుగ్రహించిన శ్రీ శారదా మంత్రమును జపించి ఆ దేవీ కృపాకటాక్ష వీక్షణములచే ఉపాసనా జన్య ప్రతిభను బొంది కావ్యాలంకార ఛందశ్శాస్త్రాదులలో నేర్పులను అనాయాసముగా నార్జించి అనేక గ్రంథములను వ్రాసి సాహితీ లోకాన్ని రంజింపచేసినారు. భక్తి పారవశ్యంతో రాసిన కృతులు శ్రీశైల వేంకటనాయక శతకం, మొదలయిన భక్తి కావ్యాలు బలగరుడ సత్యగర్వాపహరణం, పురూరవ చరిత్ర, పద్మావతీ వివాహ మహాత్మ్యం మొదలయిన నాటకాలు, తిరుపతి శ్రీవేంకటేశ్వరస్వామి శతకం, సుగుణ శతకం, ఆర్య శతకం మొదలయిన శతకాలు దానికి నిదర్శనాలు. శ్రీభావనామహర్షి మాహాత్మ్యం భక్తి కావ్యం. ఇందు భక్తిరసం తొణికిసలలాడుతుంది. వీరెన్నో భజన కృతులను కూడా రచించారు. అందుకే వీరు గోవిందదాసు అనే పేరుకు తగిన వారయ్యారు.

ఏగతిరచియించిరేని సమకాలికులెవ్వరు మెచ్చరేగదా. అని చామకూర వేంకటకవి చెప్పినట్లుగా కవి, కావ్యాలు వారి సమయంలో కంటే వారి గతించిన తరువాతే ప్రసిద్ధినిపొందుతాయి. కాని వీరి విషయంలో అలాకాదు. వీరి సమకాలికులు ఎందరో వీరిని కీర్తించారు. వీరి కావ్యాలలో రసాన్ని జుర్రుకున్నారు. వీరిలో అప్పటి పండితకవులు ఎందరో ఉన్నారు. అందుకు ఉదాహరణంగా శ్రీకనుమలూరు శివరామయ్య, అప్పలాయగుంట, శ్రీసిద్ధాశ్రీనివాసకవి, గాజులమండ్యం, శ్రీబొజ్జా కృష్ణదాసు, శ్రీకాళహస్తి, శ్రీఅదిగోపుల వెంకటరంగకవి, ఈతముక్కల, శ్రీకంచి వేంకటరమణ, మద్రాసు, వీరిని శ్రీవాణీ ప్రసాద లబ్ధ కవితా విశారద, కవి పుంగవ, గోవిందదాస కవివర్య అని సంబోధించుట ప్రధానంగా తీసుకోవచ్చు.

వీరికి సంస్కృతాంధ్రకవులయందు అపారమైన గౌరవము. వీటికి సంబంధించిన పద్యాలు వీరికవితలలో యున్నాయి. వాల్మీకిని, వ్యాసుని

కాళిదాసుని, దండిని, భవభూతి మొదలయిన సంస్కృతకవులను కవిత్రయా
భీమనకవిని, అల్లసాని పెద్దనను, పోతనను, భట్టుకవిని, ముక్కు తిమ్మ
తెనాలి రామకృష్ణుడు, కంకట యోబయ్యలను. కార్యముపూడి రాజమన్నా
కవిని, స్తుతించి సనాతనాధునాతన కవిపండితాదరాభిమానాల
ప్రకటించిన సౌజన్య మూర్తి.

వీరు వంశము కడుప్రసిద్ధి గలది. వీరి తండ్రి చిన్నమునిస్వామి
తల్లి మున్నెమ్మ మేనమామ కూతురుని లక్ష్మిని వివాహము చేసుకున్న
వీరు భావనామహర్షి మాహాత్మ్యమున తెలిపియున్నారు. అనే
రాజాస్థానాలలో కవిగా అనేక బిరుదులను సన్మానములందుకొన్న ఘనుల
కార్వేటినగరరాజు సర్వోత్తమ తిరుమలేంద్రుడు వీరి మిత్రులు. వారి ఆస్థా
కవి కూడా శ్రీపాడిపేట కాకితపు గోవిందదాసకవి.

ఇట్టి కవిపండితుల కలాన్నుంచి వెలువడిన గ్రంథాలలో ఆంధ్రనీ
శాస్త్రం ఒకటి. వీరి ఇతర గ్రంథాలకంటే ఈ గ్రంథం ప్రత్యేకత కలి
యుంటుంది. ఇది అనువాదకావ్యం. తమ కావ్యాలలో కవి భావన
యుంటాయి. భావాలను అనుసరించి అర్థయోజన, అర్థాలకనుగుణమై
పదజాలం వారి సొంతం. కాని అనువాద సాహిత్యంలో భావం మూలకవిదే
అర్థ శబ్దాలు అనువాదకవివి. అనువాదంలో మూలకవి హృదయాన్ని తన
ఆవిష్కరించాలి. ఇది కత్తిమీద సాములాంటిది. రెండు భాషలలో కూలంక
పాండిత్యం నేర్పు ఉండాలి.

తెలుగు సాహిత్యంలో అనువాద సాహిత్యానికి నాంది పల్కిన వా
ఆదికవి నన్నయ్య. సొగసులు కూర్చినవాడు తిక్కన. రంగులు దిద్దినవా
ఎఱ్ఱాప్రగడ. అనువాదంతోపాటు తమ తమ భావాలను రంగరించిన వా
పోతన, శ్రీనాథుడు. మూలపాండిత్యంతోపాటు కవితాధారకావా
పైకవులలో ఈ రెండూ ఉన్నాయి. వీరి అనువాద కావ్యాలలో కవిత్వంతోపా



కథాకథనం కూడా ఉండటం వలన జనులను అవి ఆకట్టుకున్నాయి.

సంస్కృతం నుంచి తెలుగు అనువాదం కష్టమయినది. అందులోను పద్యానువాదం మరింత కష్టం తెలుగు పద్యరచనలో యతులు, అనుప్రాసలు, యతిమైత్రి ప్రాసనియమం యుండాలి. సంస్కృతంలో కేవలం యతే ఉంటుంది. ఒకప్పుడు చూస్తే తెలుగు కవిత్వం కంటే సంస్కృత కవిత్వమే తేలికయని చెప్పవచ్చు. అనువాద విషయంలో తెలుగు నుంచి సంస్కృతానికి అనువదించుటకు తేలిక. అందుకే సంస్కృతం నుంచి తెలుగులో పద్యానువాదం కావాలంటే అనన్య సాధారణమైన ప్రతిభ కావాలి. ఆ ప్రతిభ శ్రీగోవిందదాసకవిలో యుంది.

ఈ ప్రతిభను గుర్తించిన కడపవాసి వదాన్యులయిన శ్రీ ఉడతనపల్లి పెద్ద చెంచయ్య గారి ప్రేరణతో నీతి కావ్యమును రచింపబూని "ఆంధ్ర నీతిశాస్త్రము" అను కావ్యాన్ని రచించారు. ఇది క్రీ.శ. 1939లో తాడిపత్రి శ్రీదేశబంధు ముద్రణాలయంలో ముద్రింపబడింది.

ఈ గ్రంథాన్ని చదువుతుంటే ఎంతోకొంత సంస్కృత పరిచయం యున్నవారికైనా దీని మూలశ్లోకాలు లీలగా గుర్తుకొస్తాయి. ఆ శ్లోకాలతో కలిసి చదివితే మూలం అనువాదంలో ఉన్న చమత్కారాలు గోచరిస్తాయి అని మహామహోపాధ్యాయులు శ్రీరవ్వాశ్రీహరిగారు సమసోధ్యాయులు శ్రీ సముద్రాల లక్ష్మణయ్యగారు యిరువురు ఈ పని నాకు అప్పగించారు. ఎంతో ఉత్సాహంతో ప్రారంభించాను. కొన్ని శ్లోకాలను సంగ్రహించాను. ఒక్కొక్క మూల శ్లోకం దొరిగిందంటే ఎంతో ఆనందం కలిగేది కొన్ని శ్లోకాలు దొరకనపుడు నిరుత్సాహం కలిగేది. ఇంతలో ఆడబోయిన తీర్థం ఎదురయినట్లు ఎంతో ఉత్సాహంతో పరిశీలించగా 35 శ్లోకాలు లభ్యమయ్యాయి. మిగిలిన శ్లోకాలు భర్తృహరి నీతిశతకం, సుభాషిత రత్న భాండాగారం, పంచతంత్రం మొదలయిన గ్రంథాలలో దొరికాయి.

అనువాదసాహిత్యంలో మరొక విశేషం ఏమిటంటే ఒక కావ్య
ఒక భాషలో పూర్తిగా ప్రచారం పొందిన తరువాత దానికి అనువాదం చే
ప్రజలు అందుకోగలరు. సంస్కృతంలో భారత రామాయణాలు వెలుగులోని
వచ్చాయి. వాటి అనువాదాలు కవిత్రయంచే మొదలైనవారు చేసినవి కూ
తెలుగులో అలాగే ప్రచారంలోకి వచ్చాయి. మూలం ప్రసిద్ధం కావట
అందులో ప్రధానాంశం. కథా కథనం కూడా కారణం కావచ్చు. కా
నీతులు, సూక్తులు, సుభాషితాలు విషయంలో అలాకాదు. "సత్యమే
జయతే" అనే సుభాషితం వినడానికి బాగానే ఉంటుంది. ఆచరించటాని
అసాధ్యంలా కనిపిస్తుంది. ఇదే హరిశ్చంద్ర కథ ద్వారా చెబితే అ
హృదయంగమంగా ఆచరణయోగ్యమవుతుంది. అందుకే సత్యహరిశ్చంద్ర
నాటకాదులు ప్రచుర ప్రచారంలోకి వచ్చాయి. కేవలం సుభాషితాల
సూక్తులు ఎన్నో ఉన్నప్పటికీ కూడా అవి అంత జనాదరణ పొందలేదు
అయినప్పటికీ సంస్కృత సాహిత్యంలో పేరుగాంచిన సుభాషితా
కోకొల్లలున్నప్పటికీ కూడా భర్తృహరి సుభాషిత త్రిశతి కావ్యనాట
సాహిత్యంలాగే జనంలోకి పాకి వారిహృదయాలలో చొచ్చుకుపోయింది
ఇందులో కథలేదు. ఏవో అనుభవాలు చెప్పినట్లుంటాయి. సంస్కృతం
భర్తృహరి నీతిశతకంలోని భావాలు తెలియని వారుండరు. యవద్భార
దేశంలో ఈ శతకానికి అనువాదాలు ఎన్నో వచ్చాయి. మన తెలుగు
కూడా నీతి శతకానికి మంచి పేరు వచ్చింది. అనువాదకర్త ఏనుగు లక్ష్మణక
అతని కవితాధార, ఉభయభాషా సాహిత్య పరిజ్ఞానం ఇందుకు కారణం
ఈ రెండు నీతి శాస్త్ర కర్త అయిన శ్రీగోవిందదాసకవిలో చూడవచ్చును

ఇంత ప్రతిభా పాండిత్యాలు ఉన్న కవి వ్రాసిన కావ్యాలు కాబ
వీరు రాసిన రచనలన్నీ ఆసమయంలో ముద్రితములయినవి. ఆ ప్రతుల
ప్రజలలోకి వెంటనే వెళ్లాయి. ఆ సమయంలో అందరూ వారి కవి
రసధారను ఆస్వాదించినవారే. అవన్నీ కనుమరుగుతున్న ఈ సమయం



ఆ కావ్యాలను మరల పునర్ముద్రించుకోవటం మన పరమకర్తవ్యం. ఇప్పటి విద్యార్థి లోకానికి విశేషంగా నీతి సాహిత్యం ఎంతో అవసరం. భాషకు, భాషాసాహిత్యాలకూ దూరమవుతున్న సాంకేతిక విద్యలయందు మక్కువ చూపుతున్నా ఈ సమయంలో మరల మన సాహిత్యాన్ని మననం చేసుకోవడం ముదావహం. ఈ గ్రంథకర్త గోవిందదాసకవిగారికి పౌత్రులయిన శ్రీ బిట్రా కృష్ణయ్య,మునెమ్మవారి పూర్వీకుల గ్రంథాలను సేకరించిన నీతిశాస్త్రం పద్యాలకు మూలశ్లోకాలను గుర్తించి పీఠికను రాయమని నన్నాదేశించి ప్రోత్సహించిన ద్రావిడ విశ్వవిద్యాలయం మాజీకులపతులు మహామహోపాధ్యాయ ఆచార్య శ్రీరవ్వాశ్రీహరిగారికి, తిరుమల తిరుపతి దేవస్థానములు ప్రధాన సంపాదకులు మహామహోపాధ్యాయులు డా॥సముద్రాల లక్ష్మణయ్యగారికి కృతజ్ఞాభివందనాలు.

ఈ గ్రంథంలో ఉన్న తెలుగు పద్యాలు, వాటి వచనానువాదం, సంస్కృత శ్లోకాలు సహృదయుల హృదాయలలో చోటుచేసుకుంటాయని ఆశిద్దాం. ఉత్పలమాల, చంపకమాలలతో ఆంధ్రభాషా భారతీమతల్లికి జోహారులర్పించిన శ్రీపాడిపేట కాకితపు గోవిందదాసకవి గారికి శ్రద్ధాసుమనోంజలలను సమర్పించుకుందాం.

ఇట్లు
మహామహోపాధ్యాయ
ఆచార్య డా॥ గుళ్లపల్లి శ్రీరామకృష్ణమూర్తి
**27-7-2015**

తిరుపతి,
మన్మథ, ఆషాఢ, శుద్ధ ఏకాదశి
శయనైకాదశి.



## కారణజన్ముడు గోవిందదాసకవి

విద్వత్కవిపుంగవులైన శ్రీకాకితము గోవిందదాస
గారు రచించిన "ఆంధ్ర నీతిశాస్త్రము" నందలి పద్య
చదివి ఉత్తేజభరితుడనైనాను. వీరి పద్యరచనలో
శిల్పశోభితమైన ధారాశుద్ధి నన్నాకర్షించిన గుణం. "శ
సోక నోరు తీయన యగురీతి, తోడనర్థమెల్ల తోప....
అన్న కవయిత్రి మొల్ల పలుకులకు ఈ కవివరేణ్యుని ప్రతి పద్యం ఉదాహరణ
చెప్పుకోవచ్చు.

గ్రంథప్రారంభములో ఉడతనపల్లె పెద్దచెంచయ్య గారి ప్రోత్సాహము
ప్రస్తుత కృతిరచన చేసినట్లు, గోవిందదాసకవి గారు ఉట్టంకించి యున్నార
వీరు వర్ణించిన పద్మశాలి యన్వయము భారతదేశమున గల ప్రాచీనసామాజి
వర్గాలలో పేరెన్నిక గాంచి యున్నది. తిరుచానూరు పద్మావతీ అమ్మవా
దేవాలయమునకు సంబంధించిన ఒకానొక శాసనం ద్వారా పద్మావతీ అమ్మవా
కూడ పద్మశాలీయుల ఆడపడుచుగా తెలియవస్తూ ఉంది. తాళ్ళపాక చిన్న
పేర వెలయింపబడిన ఈ శాసనంలో ప్రస్తావింపబడిన అంశాలను బట్టి శ్రీపద్మావ
అమ్మవారు స్వయంగా తాను పద్మశాలీయుల ఆడుపడుచునని లోకా
తెలియబరచినట్లుగా పేర్కొనబడి ఉంది. దీన్ని బట్టి పురాణకాలం నుండి కూ
ఈ సామాజిక వర్గం అత్యంత ప్రాచుర్యం పొందినట్లుగా తెలుస్తూ ఉం
పద్మావతీదేవి తండ్రిగారు, నారాయణవన పరిపాలకుడైన ఆకాశరాజు గారి
బంధువులే కార్వేటినగర ప్రభూవులు కూడ. ఈ కార్వేటి నగర రాజవంశా
చెందిన పూర్వులే చరిత్ర ప్రసిద్ధి గాంచిన చంద్రగిరి కోటను నిర్మించినారు.
కోట తరువాత కాలంలో విజయనగర సామ్రాజ్య చక్రవర్తుల ఏలుబడిలో
పోయింది. 1750 ప్రాంతాలలో కార్వేటినగరం రాజధానిగా ఈ సీమ
పరిపాలించిన "కటారి సాళువ నూకరాజు వెంకట పెరుమాళ్ళ దేవరాజ



అప్పలాయగుంటలోని ఆలయం జీర్ణోద్ధరణ గావించి అనేక కైంకర్యాలు నిర్వహించినాడు. ఈ రాజు సమర్పించిన 5 అడుగుల ఎత్తుగల దీపస్తంభాలు నేటికీ దేవాలయంలో పూజావినియోగంలో ఉన్నాయి.

ఇదివరకే సంస్కృతంలో ప్రసిద్ధి పొందిన కొన్ని సూక్తులను యథాతథంగా తెలుగులోనికి అనువాదం చేసిన శ్రీగోవిందదాస కవిగారి ప్రతిభ ప్రశంసనీయం. తెలుగు భాషామతల్లికి ఇది అలంకారప్రాయమైన సేవ.

"సత్త్రము తల్లియున్ పరమసమ్మతి జ్ఞానము తండ్రి, ధర్మము
త్యుత్రమ భ్రాత, సత్కరుణయున్ సఖుఁడు...."

అన్న పద్యంలో ఎంతో ప్రసన్నంగా భావవ్యక్తీకరణ చేశారు.

భాండములెన్ని రూపముల ఁబట్టినమట్టియె సర్వభూషణా
ఖండ విధానముంగనగ కాంచనమేబహువర్ణగోవులై
యుండినక్షీరమేక గతి యున్ గననయ్యెడు జీవకోటులన్
నిండిన బ్రహ్మమీశ్వరుఁడు నిశ్చయమొక్కఁడె వేరు లేడిలన్.

ఈ విధంగా ఇందులో ఏ పద్యం పరిశీలించినా సముచిత ధారాశుద్ధి, సమాసముల కూర్పు నిరాఘాటంగా సాగిపోయే శైలీవిన్యాసం గోచరిస్తాయి.

శ్రీకాకితము గోవిందదాసకవి శ్రీ భావనా ఋషి చరిత్రం వంటి పద్యకావ్యాలు వెలయించియున్నారు. చాలా శతకాలు రచించి యున్నారు. వీరి సారస్వతకృషిని అధ్యయనం చేసిన వారెవరైనా ఈ కవి పుంగవుడు కారణజన్ముడని అంగీకరించవలసిందే.

6-4-2015

– మేడసాని మోహన్

# నమస్సుమాంజలి



శ్రీసరస్వతి పుత్రులకు, జన్మనిఇచ్చిన తల్లిదండ్రులకు పాదాభి వందనముల అర్పించుచు భావితరాలకు ఈ గ్రంధాన్ని అందించు భాగ్యాన్ని ఇచ్చిన శ్రీలక్ష్మీ ప్రాణేషుని కీర్తించు పండితుల పాదధూళి తగిలినందువలనను మాతాత గారి తల్లి మునెమ్మ అయినందువలన నాకు ఈ సేవాభాగ్యం కలిగినద మావారి వాదన.

కీర్తిశేషులు శ్రీపాడిపేట కాగితము గోవిందదాసకవి, చిన్ని మునస్వా
మునెమ్మ దంపతులకు 1878లో తిరుచానూరు సమీపం స్వర్ణముఖి ప్రాంత
పాడిపేటలో జన్మించి, శ్రీపద్మావతీ అమ్మవారి అనుగ్రహానికి పాత్రులై, శ్రీగడి
వేంకటస్వామి ప్రియశిష్యులై, శ్రీశారదాదేవి మంత్రోపదేశం పొంది, సుగు
శతకము, ఆర్యశతకము భగవత్కృతులు, శ్రీవేంకట శైలనాయక శతకము, బలగర
సత్యగర్వాపహరణ, పురూరవ చరిత్ర, పద్మావతీ వివాహ మహోత్సవ నాటకమ
వేదశీర్షుడైన శ్రీ భావనామహర్షి మాహాత్మ్యము, తిరుపతి శ్రీవేంకటేశ్వర శతకమ
భజన కృతులు అను తొమ్మిది గ్రంథములు రచించి మాధవాంకితం చేసి
కార్వేటినగర ఆస్థాన పండితుడనీ, సర్వోత్తమ తిరుమలేంద్రుని సఖుడనితెలి
యున్నారు.

శ్రీ గోవిందదాసకవి గారికి పెద్ద తండ్రి ఏడవ కుమార్తె ఆదెమ్మ బి
ఎఱ్ఱ మునస్వామి వలన కలిగిన చెంగయ్య శేషమ్మల కుమారుడు క్రిష్ణ
ధర్మపత్నినైన శ్రీమతి మునెమ్మ అనే నేను శ్రీకాళహస్తిలో మా తల్లిదండ్రులు పు
పద్మవతి, శంకరయ్య వలన విని గోవిందదాసు కృతులు టి.టి.డి. సప్తగిరి
2005 వెలువడినందున వాటి ద్వారా ప్రేరేపింపబడి, నా భర్తగారిని ప్రేరేపిం
సేకరించినవి మూడు కావ్యములు.



నీలి గోవిందు, గృహమునందు శ్రీభావనామహర్షి మాహాత్మ్యమును పరిశీలించగా శ్రీలక్ష్మీప్రాణేశుడు కలలో ప్రత్యక్షమై పై కళ్యాణ ప్రబంధము అంకితం ఇవ్వమని కోరినట్లు ఈ ప్రబంధమును 1939 లో స్వామికి అంకితమిచ్చియున్నారు. సదరు గ్రంథం 2013 సం॥లో టి.టి.డి. ఆర్థిక సహాయంతో ముద్రించబడినది. 2014లో అఖిలభారత భక్త మార్కండేయ భవన యాజమాన్యం వారు తి.తి.దే. అధికారులను కవి వారసులను సన్మానించి మాధవాంకితం చేసినారు. ఈ గ్రంథరాజం మీద ప్రాచ్యకలాశాలధ్యక్షులు 'విద్వాన్' డా॥ ఊతమాకుల హేమంతకుమార్‌గారు ఉత్సవకాలంలో ఉపన్యాసాలు కావించుదురు.

స్వామి మకుటం కలిగిన దృష్టాంతాలంకార శ్రీవేంకటేశ్వర శతకము. కంచి గోపాలయ్య బి.హెచ్.ఇ.ఎల్.తిరుచురాపల్లిలో లభించినది శతకము, టి.టి.డి. వారి ఆధ్వర్యంలో ముద్రితమైనది. ఆ గ్రంథమును అప్పటి కార్యనిర్వహణాధికారి ఎం.జి.గోపాల్‌గారు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ శ్రీ హెచ్.ఎల్. దత్తు వారిచే స్వామి సన్నిధిలో ఆవిష్కరింపజేసి వారసులను సత్కరించారు. ప్రవచనాల వైబ్‌సైట్ info.site4sites.co.in/2012/12/08sri-venkateswara-satakam. hotml. చూడగలరు.

అనేక సంస్కృత శ్లోకాలకు తెలుగులో అనువాదమైన ఆంధ్రనీతి శాస్త్రము 135 మూలశ్లోకాలు సిద్ధాంతి ద్వారా లభించినది. గ్రంథమునకు పునర్జన్మనిచ్చిరి.

పై రెండు శతకములు తిరుపతి ఆకాశవాణిలోను, టి.టి.డి. యఫ్.యమ్.లోను రికార్డు చేసిన ప్రవచనాలను ప్రసారము చేసి శ్రోతల మన్ననలు పొంది పదునైదు ప్రపంచ రికార్డులు పొందిన ఏకైక సుప్రసిద్ధ ధారణావధాని డా॥పొలుకుల శివశంకరరావుగారు వారి అభిప్రాయ పీఠికను అందించిరి.

పై ప్రబంధాల ముద్రణకు మూలపురుషులైన ఏర్పేడు మలయాళస్వామి ప్రియశిష్యులు తి.తి.దే. పురాణ ఇతిహాస ప్రాజెక్టు ప్రత్యేకాధికారి, మహామహోపాధ్యాయ బిరుదాంకితులు డా॥ సముద్రాల లక్ష్మణయ్యగారు. వీరి సమకాలికులైన మహామహోపాధ్యాయ బిరుదాంకితులైన ఆచార్య రవ్వాశ్రీహరి చీఫ్ ఎడిటర్, తి.తి.దే. ముద్రణాలయం మరియు ద్రవిడ విశ్వవిద్యాలయం

మాజీ వైస్ ఛాన్సలర్ కుప్పం, వీరి అభ్యర్థన మేరకు టి.టి.డి. వేదవిశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ మహామహోపాధ్యాయ డా॥జి.యస్.ఆర్. కృష్ణమూర్తిగారి ఆధ్వర్యంలో సిద్ధాంతిగారు పంపిన మూలశ్లోకాలను ఆంధ్రనీతి శాస్త్రంలోని పద్యాలను చేర్చి మిగిలిన మరికొన్ని శ్లోకాలను సేకరించి సంపూర్ణంగా అందించారు.

టి.టి.డి. అన్నమాచార్య ప్రాజెక్టు డైరెక్టర్ సహస్ర అవధాని డా॥ మేడస మోహన్ పండితోత్తములు పాడిపేట స్వర్గీయ కాగితము గోవిందదాసు కవిగార రచించిన ఆంధ్రనీతి శాస్త్రము గ్రంథమును పరిపూర్ణంగా పరిశీలించి దాసుగా వంశ ప్రతిష్ఠను విజయనగర సామ్రాజ్యాధీశుడు నరసింహరాయలు మరియు శ్రీకృష్ణదేవరాయలు తాళ్లపాక వంశీయుడైన చిన్నతిరుమలయ్య వ్రాసి శాసనాలలోను మరియు పురాణాలలో దాగిన మర్మాలను పీఠికల ద్వార పద్మశాలీలుగా ప్రకటించినారు.

క. హాటక వసనుని పురికిని
దీటగు తిరుపతి కి వచ్చి - దిక్కున జనునా
బాటకు లోనయి జ్ఞానుల
కూటంబన పాడిపేట - కుంభిని నమరున్.

మా గ్రామంలో మలయాళస్వామి ప్రియశిష్య సాంఘత్యం వుండేది ప్రతి పౌర్ణమిరోజున స్వర్ణముఖి పరివాహర ప్రాంతమైన సీమచింతకాయల తోటల గురుపూజ నిర్వహించేవారు. ఒక మహాత్ముడు బ్రొటన వ్రేలు గోరు మీద అంజనమ వేసి ప్రదర్శించేవారు. కుప్పయ్య అను యోగి భూమిలో సజీవముగా మూడ రోజులు సమాధి వ్యవస్థలో వుండి మరల బయటికి వచ్చేవారు.

కంచిరామస్వామి అనే యోగి జలస్తంభన గంటల సమయం చేసేవారు కంచి పెద్దాయన వాయుస్తంభన చేస్తారు. నిత్యనూతనసాధుసాంగత్యంతో అలరారుతూ మా గ్రామం కళలకు ఆలవాలమై వుండెడిది. ఉదాహరణక మల్లిముచ్చట్లు, పసుపులేటి క్రిష్ణయ్య, ఆదిమూలం నారాయణచారి, వీరురచించి గ్రంథాలలో వర్ణించియున్నారు. గోవిందదాసకవి గారిని గురువుగా భావిం వారి కృతులను ప్రచారము చేసేవారు.

బిట్రా మునెమ్మ కృష్ణయ్య



## విజ్ఞప్తి.

ఆర్యులారా!

క. శ్రీపద్మశాలియన్వయ
దీపకులై వెలయుచుండు ధీరాత్ములలో
ప్రాపితపుణ్యగుణోదయ
రూపితధర్మార్థఫల నిరూపకుడగుచున్.

చ. కడపపురంబులో నతిథికల్పకమై వెలుగొందుచుండు శ్రీ
యుడతనపల్లెవంశమున నుద్భవమందిన పెద్దచెంచయా
ఖ్యుడు కడుపూజ్యు దార్యగుణకోవిదు డుత్తమజ్ఞానమార్గము
న్నడిపెడు పుణ్యమూర్తి రఘునాథుని గొల్చెడు శ్రేష్ఠు డిమ్మహిన్.

ఉ. ఆతనిసాధ్వియైనవరదాంబ మహాపతిభక్తి మీర సం
ప్రీతిని గొల్చుచుండ తన బిడ్డలతోడను రామమూర్తి సం
జాతత పుణ్యసత్కథలు సన్నుతిఁ జేయను దేవతాలయం
బాతతభక్తిగట్టి యనయంబు భజించుచునుండు సమ్మతిన్.

ఈ మహామహుండగు శ్రీమాన్ ఉడతనపల్లె పెద్ద చెంచయ్యగారి గృహంబునకు నే నొకానొక్కనాటి దినంబున వారిం గాంచు కుతూహలంబునఁజన. నన్నుంగాంచి సగౌరవంబుగా నుచితాసనంబు నం గూర్చుండ నియోగించి, కుశలంబుల విచారించి, సుగంధ పుష్పతాంబూలాదు లర్పించి, "అయ్యా! తాము వాణీవరప్రసాద లబ్ధకవిత్వంబున,

క. గీతంబుల శతకంబుల
నీతుల నాంధ్రప్రబంధ నిర్ణయముల సం
ప్రీతి నొనర్చితి రెన్నియొ
శ్రీతరుణీశ్వరునికరుణ చేకొని నెలమిన్.

అదియునుంగాక వస్త్రనిర్మాణంబుచేసిన మనకులదైవంబై
శ్రీభావనామహర్షిమాహాత్మ్యమును మూడాశ్వాసంబుల పద్యకా
ప్రబంధంబుగా సులభశైలిని రచియించి లోకోపకారంబు గావించి
గదా! ఇప్పుడు మామనవి నంగీకరించి, యనేకసంస్కృత గ్రంథంబు
గల నీతులం గ్రోడీకరించిన నీతిశాస్త్రంబునందుండు ప్రతిశ్లోకం
కొక్కొక్కపద్యంబుగా నాంధ్రీకరించిన జదువరుల కత్యంతోపయు
బుగా నుండు" నని ప్రార్థించుటంజేసి, వారివచనంబు లామోదిం
నేనా నీతిశాస్త్రంబునంగల సుమారు నూటయాబది శ్లోకంబుల
మాత్రము భావానువాదంబుగా చంపకోత్పలంబులట్ల నమరించి
గావున కావ్యాలంకార వ్యాకరణాదిఛందోబద్ధంబుల నెరింగి
కవివర్యులందరు నాయెడల పరమానుగ్రహంబుంచి తప్పు లు
మన్నించి, యొప్పులను గ్రహింతు రని వినయపూర్వకంబుగా ప్రార్థిం
వాడను.

ఉ. క్షీరమునీరమున్ గలియజేసిన నీరము వీడి, క్షీరమా
హారమునందు హంసవలె నార్యులు దోషములున్నవీడి త
త్సారముగ్రోల మీదుపదసారసముల్భజియించువాడ నో
ధీరగుణాఢ్యులార! భవ దీయకృపామతిఁ జూపు దందరున్





క. హాటకవసనుని పురికిని
దీటగుతిరుపతికి వహ్నిదిక్కునజనునా
బాటకులోనయి జ్ఞానుల
కూటంబన పొడిపేట కుంభిని నమరున్.

తే.గీ. ఆపురంబున శుభగుణదీపులైన
పద్మశాలీయవంశ సంభవులయందు
కాకితాన్వయ కలశాబ్ధికమలవైరి
యనెడు పాపయ శ్రీ లచ్చమాంబవలన.

సీ. దాసయ సుజ్ఞానభాసితవరదయఁ
గోవిందు ముఖజితపావనేందుఁ
రంగయసుగుణ విరాజిత నమ్మయ
యను వీరలను ప్రేమఁగనిన నందుఁ
రాజిల్లు గోవిందురమణి నాంచారుమాం
బకు చిన్నిమునిస్వామిప్రబలమందె
నతఁడు మునెమ్మ గర్భాంబోధియందున
నెలఁబోలె ననుఁ గాంచి లలివహించె

తే.గీ. నేను గోవిందదాసాఖ్యఁ బూని మిగుల
కీర్తిఁ గని శారదాదేవికృపను గాంచి
పంచదశవత్సరంబులప్రాయ మాది
కవిత నొనరించి ప్రఖ్యాతిఁగని ముదమున.

ఉ. మాతులగర్భజన్య సుకుమార విలాససురూపకన్య సం

ప్రీతిని లక్ష్మినామమునఁ బేర్కొనగల్గిన పుణ్యగణ్యయౌ
నాతినిఁ బెండ్లియాడి సుజ నంబుల సత్కృపనంది నేను వి
ఖ్యాతి వహించినాడఁ ఖగయానుపదాబ్జములనభజింపుచున్.

సీ. పద్యకావ్యములను ప్రాభవంబుగఁ కొన్ని
గావించి విఖ్యాతిఁ గాంచినాడఁ
భగవద్భజనయోగ్యపద్ధతి చరితముల్
పొనరించి సత్కీర్తిపొందినాడఁ
నవరసాలంకార నాటకంబులఁగొన్ని
నిర్మించి విఖ్యాతి నెగడినాడ
నితిహాసచాతుర్యశతకంబులను గొన్ని
టమరించి యశమంది యలరినాడఁ

తే.గీ. సకలరాజన్యకోవిదనికరమందుఁ
బహుళసన్మానపదవులఁబడసినాడఁ
బుధజనాళుల హృదయమింపొదవునటుల
విదితపద్ధతి కవిత గావించినాడఁ.

క. కార్వేటినగర మేలిన,
సర్వోత్తమ తిరుమలేంద్రుసఖుఁడ నగుచు నీ
యుర్విని సద్గుణగణములు
పర్వఁగవర్తించినాఁడఁబండితసభలన్.

క. రామునకుఁ మందిరంబులు
గాఁ మహి యాచించికొన్నిఁగట్టించితి మా
గ్రామసమీప జనంబులు
నీమంబున భజనజేసినిరతము గొలువన్.



1

శ్రీరామజయం.

# ఆంధ్రనీతిశాస్త్రము

ఉ. శ్రీరమణీమనోహరుఁడు జిన్మయుఁ దవ్యయుఁ దప్రమేయుడున్
సారయశోఽధికుండు సురసన్నుతుఁ దుత్తమపుణ్యమూర్తి నే
కూరుచు నాంధ్రనీతిపదగుంభనశాస్త్రముకెల్ల మూలమై
కారణకర్తయై నిలువంగా భజియించి నమస్కరించెదన్. 1

కవి తనమొదటిపద్యంలో ఇష్టదేవతాస్తుతి చేశారు. తన కత్యంత ప్రియతమదైవమయిన శ్రీ వేంకటేశ్వరస్వామికి నమస్కరిస్తూ, గ్రంథానికి మూలంగా కారణకర్తగా ఉండుమని ప్రార్థిస్తూ ఉన్నాడు.

సిరులరాణి శ్రీమహాలక్ష్మికి వల్లభుడూ, సచ్చిదానంద స్వరూపుడూ, అవ్యయుడూ, అప్రమేయుడూ, మహాయశోవిలాసి, సురసన్నుతుడూ, ఉత్తమపుణ్యమూర్తి అయిన శ్రీ తిరుమల వేంకటేశ్వరుడు –

నేను రచిస్తున్న యీ ఆంధ్రనీతిశాస్త్రమనేగ్రంథానికి మూలాధారమయి భాసిల్లాలనీ, ఈ మహాకావ్యరచనా కార్యక్రమానికి కారణకర్తయై నిలవాలనీ, ఉండాలనీ స్వామిని కోరుచూ అర్చనాది సేవలు చేస్తూ, నమస్కరిస్తున్నాను.

* * *

చ. సభయనుకల్పవృక్షమున శాఖలువేదము లందుశాస్త్రముల్
శుభకరమైనసూనములుఁ జూపెడు తత్త్వవిచారసార స

న్నిభమధుపానపండితులు నిర్మలబంభరతుల్యులౌట నా
కభయ మొసంగిప్రోవ వినయంబున మ్రొక్కి నుతింతునెప్పుడ

ఈ పద్యంలో సభావందనం సమర్పించడం జరిగింది. సభ
వర్ణించిన ఈ పద్యం సంస్కృతంలో ప్రసిద్ధిపొందిన "సభా కల్పతరు
వందే" శ్లోకానికి అనువాదం.

సభకు నమస్కారము. ఈ సభ మనోహరమయిన క
కల్పవృక్షము- వేదములు ఈ వృక్షానికి కొమ్మలు-శాస్త్రములన్నియు
ఆ కొమ్మలకు పూచినశుభకరపుష్పములు. స్వస్వరూపజీవ
తత్త్వసారమే- ఆ పూవులలోని మకరందము.

ఆ మకరందరసాన్ని పానముచేసే తుమ్మెదలే పండితుల
కావున మహాబుద్ధి వైభవంతో విరాజిల్లే ఆ పండిత ప్రపంచానికి, సభాక
వృక్షానికి వినయవివేకాంజలులు సమర్పించి, నాకు అభయ
ఇవ్వవలసిందిగా నా ఈ రచనకు తోడ్పై ఆశీస్సు లందించవలసింది
ప్రార్థించుచున్నాను.

వేదపండితులూ, సర్వశాస్త్ర పండితులూ, కవులూ, విద్యావేత్త
అందరూ నా యీ రచనకు ప్రోత్సాహం కల్గింతురుగాక అని కవిచే
సుజనపండితస్తుతి యిది.

శ్లో॥ సభాకల్పతరుం వందే - వేదశాఖోపజీవితమ్,
శాస్త్రపుష్పసమాయుక్తం - విద్వద్భ్రమరశోభితమ్.

* * *



*ఈ పద్యంలో పండితు డంటే ఎవరు?*

*అని ప్రశ్నించి సమాధానం చెబుతూ ఉన్నారు.*

చ. పరసతిఁదల్లిబోలె, గనఁబడ్డధనంబును మన్నుబోలె, నీ
ధరగల సర్వజీవసముదాయము లాత్మలుఁదన్నుఁ బోలె నే
పురుషవరేణ్యుఁ డార్యజనపూజితుఁ డుత్తముఁడాగమాంత శ్రీ
కరుఁడుతలంచునో యతఁడు గాక మఱెవ్వడు పండితుం డిలన్.3

పరులభార్యను తల్లి మాదిరిగా, తనకు దొరికినధనాన్ని, అనగా
పరులధనాన్ని మట్టిలాగా భావించేవాడు పండితుడు.

అలాగే సృష్టిలో గల జీవకోటులలోని ఆత్మలన్నీ తనయాత్మ
మాదిరిగా ఏ పురుషవరేణ్యు డయితే భావిస్తాడో, అతడే వేదవేదాంగాలు
చదివి, మహాబుద్ధివైభవంతో ప్రకాశించే పండితు డనే ప్రఖ్యాతిని
పొందగలడు.

పండా అంటే, బుద్ధివైభవం, అనగా యుక్తాయుక్తమయిన
విచక్షణంతో కూడినమనీ ష. అది ఏ వ్యక్తికుంటుందో అతడే
మహాపండితు డని పిలువబడతాడు. అటువంటి పండితులను అందరూ
స్తోత్రంచేసి నమస్కరిస్తారు. కవిగారు అటువంటి గొప్పమనీషగల
బుద్ధిమంతులను ఈ పద్యంలో స్తుతించారు.

శ్లో॥ మాతృవత్పరదారాంశ్చ - పరద్రవ్యాణి లోష్టవత్,
ఆత్మవత్సర్వభూతాని - యః పశ్యతి స పశ్యతి.

* * *

పండితు లంటే ఎవరు, అని ప్రశ్నించి,

దానికి సమాధానంగా ఈపద్యం వ్రాస్తున్నారు.

చ. ఆయువు విత్తమున్ గృహమునందునఛిద్రము మంత్రమౌష
దాయ మవజ్ఞసంఘమును దానము మానములాదియౌనవ
న్యాయవితానగోప్యముల నందఱికిన్నెఱిగింపకుండు సు
శ్రేయులె పండితాఖ్యులని జెప్పుదురెప్పుడు తప్ప కిమ్మహిన్.

ఎవరయితే తొమ్మిది రకాలయిన రహస్యాలను పరులక చెప్పకుండా వుంటారో, తనలోనే దాచుకుంటారో, వారినే పండితుల ఈలోకం భావిస్తుంది. ఆ తొమ్మిది రహస్యాలు–

1. ఆయుస్సు, 2. విత్తము, 3.గృహంలో గల లోటులు–అం కాపురంలో వుండే రంధ్రాలు, 4. మంత్రము, 5.ఔషధము 6.ఆదాయము (రాబడి), 7.అవమానము, 8.దానము, 9.అభిమా సంబంధమయిన రహస్యాలు.

ఈ తొమ్మిది రకాలు. ఇంకా ఎవరైయినాసరే తనకు న్యూన కలిగించే రహస్యాలు ఇతరులకు చెప్పకుండా ఉండేవారే శ్రేయస్సులన పొందగలరు. పండితులని ప్రశంసలు పొందగలరు.

శ్లో॥ ఆయుర్విత్తం గృహచ్ఛిద్రం - మంత్రౌషధసమాగమాః
దానమానావమానాశ్చ - నవ గోప్యా మనీషిభిః

* * *



ఈ పద్యం బంధువులు ఎవరో తెలియజెప్తూ వుంది.

ఉ. సత్తెముతల్లియున్ పరమ సమ్మతజ్ఞానముతండ్రి, ధర్మ మ
త్యుత్తమభ్రాత, సత్కరుణయున్ సఖుఁ డంచిత శాంతమున్మహిన్
చిత్తమునొంచుభార్య, జనసేవిత యోరుపుఁపుత్రుఁ డిట్టి సం
పత్తివహించునార్వురును బంధువులంచువచింత్రుసజ్జనుల్.5

ప్రతివారికి సంసారంలో చాలామంది బంధువులు వుంటారు. ఆలివంకవారు, తనతరపువారు ఇలా బంధువులు వుంటారు కదా. వీరు మాత్రమే అసలయిన బంధువులుకారు. ఆరుగురు అసలయిన బంధుసంపదగా శాస్త్రం చెప్తూవుంది. సత్యమే తల్లి, మంచి జ్ఞానమే తండ్రి, సత్‌ధర్మమే అన్న, దయాగుణమే స్నేహితుడు, శాంతమే ప్రియమయిన భార్య, అందరూమెచ్చుకొనే ఓర్పేపుత్రుడు. కావున సత్యం, జ్ఞానం, ధర్మం, దయ, శాంతం, ఓర్పు, ఈ ఆరింటిని మంచి బంధువులుగా అందరూ గుర్తించాలి. సంపదలలో ఇది యొక సంపద అదే బంధుసంపద.

సత్యం మాతా పితా జ్ఞానం -ధర్మో భ్రాతా దయా సఖా,
శాంతిః పత్నీ క్షమా పుత్రః- షడేతే మమ బాంధవాః

* * *

ప్రాణంకంటే మానమే చాలా గొప్పది

ఉ. జీవముఁబోయినన్మదికి చింతరవంతయులేదునాకు రా
జావళిలోన మానమున హాని జనింపగ రాదుయెట్లనన్
గావరతుల్యులైన కలకాలమునుండఁగ బోరుమానమున్
భావనసూర్యచంద్రులటు భాసిలునంచు వచించెభీముఁడున్.6

భీముడు చెప్తూ వున్నాడు, పురుషోత్తమా - రాజసభలో ప్రాణనష్టం జరిగినా ఇబ్బంది లేదుగాని మానమునకు మాత్రం హాని ఎటువంటి పరిస్థితులలో కూడ రాకూడదు. ఎందుకంటే-ప్రాణములు అలలవలె చపలములు. క్షణభంగురములు. వరతుల్యులైనా వారి ప్రాణాలు ఎప్పటికయినా పోకతప్పవు. కాని 'మానం' అనేది చంద్రసూర్యులున్నంతకాలం స్థిరంగా వుంటుంది. అందుచేత ప్రాణహాని కయినా ఒప్పుకోవచ్చుగాని మానహానికి ఎంతమాత్రం కూడా ఒప్పుకోరాదు.

*శ్లో॥ ప్రాణం చాపి పరిత్యజ్య - మానమేవా భిరక్షతు,*
*అనిత్యో భవతి ప్రాణో - మాన మాచంద్రతారకమ్.*

* * *

*వీరులకుండవలసిన గుణసముదాయములు*

ఉ. శౌర్యముఁ దేజమున్ ధృతియు శాంతము సత్యము యుద్ధమందు నౌ
దార్యము దానమున్ యశము ధర్మము భూతదయావిశేష గాం
భీర్యము నీశ్వరత్వమును బ్రీతియు క్షత్రియవంశజన్మ స
ద్వీర్యులకుండ నర్జునుఁడు వేద్కవచించెను శౌరితోఁదగన్. 7

అర్జునుడు చెప్తూ వున్నాడు. పురుషోత్తమా – క్షత్రియ శ్రేష్ఠులకు ఈ గుణాలు తప్పకవుండాలి. శౌర్యము, తేజము, ధైర్యము, శాంతము, సత్యము, యుద్ధంలో ఔదార్యము, దానము, యశము, ధర్మము, భూతదయా విశేషము, గాంభీర్యము, ఈశ్వరత్వము, ప్రియము ఈ పదమూడు సద్గుణములు ఉత్తమ క్షత్రియునకుండాలి.



*శ్లో॥ శౌర్యం తేజో ధృతిః శాంతిః సత్యం రణపరాక్రమః,*
*దానం యశశ్చ ధర్మశ్చ దయాౌచిత్యం చ క్షత్రియే.*

* * *

*ఎవరెవరికి ఏ విషయంలో ఎలా తృప్తి జనిస్తుందో ఈ పద్యం చెప్పింది*

చ. పరులిడుభోజనంబునను బ్రాహ్మణగోష్ఠికిఁదృప్తిగల్గు, సు
స్థిరమగులేతగడ్డినిడ ధేనువితానముఁదృప్తి జెందు స్త్రీ
లిరవుగభర్త రాకఁగన నెంతయొతృప్తి వహింతు, రాజియున్
జరిగిననాకుఁదృప్తియని శౌరితోనర్జునుఁడాడెఁబూర్వమున్. 8

అర్జునుడు చెప్తూ వున్నాడు. పురుషోత్తమా బ్రాహ్మణులు భోజన ప్రియులు. మంచి భోజనంతో వారు తృప్తిపొందుతారు. ఆవులు లేత గడ్డి పరకలతో తృప్తినిపొందగలవు. భర్తరాకతో స్త్రీ తృప్తి పొందుతుంది. నాకేమో యుద్ధం జరిగితే తృప్తిగా వుంటుంది. ఇలా ఒక్కొక్కరికి ఒక్కోరకంగా తృప్తి కలుగుతుందని శ్రీకృష్ణపరమాత్మతో అర్జునుడు పూర్వం ఒక సందర్భంలో చెప్పాడు.

*శ్లో॥ ఆమంత్రణోత్సవా విప్రాః - గావో నవతృణోత్సవాః*
*భర్త్రాగమోత్సవా నార్యః - సోఽహం కృష్ణ! రణోత్సవః*

* * *

*సుఖాలు సర్వకాలం ఉండాలంటే*

ఉ. నిత్యముఁగాదు మేనుసిరి నిల్వదుశాశ్వతవృద్ధిగాను సాం
గత్యముఁజేయుచుండు తన కాలమెఱుంగుచు మృత్యువెప్పుడున్

సత్యముధర్మసంగ్రహణ సారమెఱింగిన బుణ్యమూర్తి యా
దిత్యుఁడుఁజంద్రుఁడుండునటు దేవసుఖంబులఁ బాయకుండెడున్. 9

ధర్మసారం తెలిసిన పుణ్యమూర్తులు శరీరం నిత్యంగాదనీ, సంపదలు శాశ్వతం కాదనీ గుర్తిస్తారు. అంతేకాదు జీవునితో సదా స్నేహం చేస్తూ ఎప్పుడూ వెంటబడి తిరిగేది మృత్యువని గ్రహిస్తారు. ఈ సత్యాన్ని గ్రహించిన వారు చంద్రసూర్యులున్నంతకాలం హాయిగా సుఖాన్ని పొందుతారు. ఎంత సంపాదించినా కూటికే, ఎంతటి వాడయినా కాటికే, అనే సత్యాన్ని గ్రహించిన వాడికి నిత్యం సుఖం వుంటుందని తాత్పర్యం.

*శ్లో॥ అనిత్యాని శరీరాణి - విభవో నైవ శాశ్వతః,*
*నిత్యం సన్నిహితో మృత్యుః - కర్తవ్యో ధర్మ సంగ్రహః*

* * *

*స్త్రీల మనఃప్రవృత్తిని ఈపద్యం చెప్తుంది.*

ఉ. సుందరులాత్మయందుబరిశుద్ధిదృఢంబు విరాగమున్న మే
లందముఁగల్గునగ్రజుని యాత్మజునిన్ బితనైనఁగాంచినన్
డెందముఁజంచలించి యపుడే తమయోనిద్రవించునంచు నా
నందకుమారుతోఁడ, లలనామణిద్రౌపది తెల్పెఁబూర్వమున్. 10

ఒకానొక సందర్భంలో ద్రౌపది నందకుమారునితో ఇలా చెప్పింది. అందగత్తెలయిన స్త్రీలు, తమ ఆత్మలో నిర్మలతను, దృఢవైరాగ్యమునూ సదా కలిగి వుంటే ఎంతో మేలు జరుగును. కాని స్త్రీల అంతరంగం, అధికకామాసక్తికి కేంద్రమై వుంటుంది. అందగాడయిన అన్ననుజూచినా, కొడుకును జూచినా, తండ్రిని చూచినా



స్త్రీకి చిత్త చాంచల్యం కలిగి యోనిద్రవించుట జరుగుతుంది. కావున స్త్రీలు తమ మనస్సులను గాఢవైరాగ్యంతో నిగ్రహిస్తూ వుండాలి.

అందుకే స్త్రీ బుద్ధిః 'ప్రళయాంతకః' అనే మాట వచ్చిందని విజ్ఞులంటారు. శాస్త్రం అలా చెప్తూ వుంది.

*శ్లో॥ సుందరం పురుషం దృష్ట్వా - భ్రాతరం పితరం సుతమ్,*
*యోని ర్ద్రవతి నారీణాం - తథ్యం మే బ్రూహి కేశవ!*

* * *

*శ్రీకృష్ణ పరమాత్మతో ద్రౌపది అంటూ వుంది*

ఉ. నాకునుభర్తలైదుగురనం దగియుండియు వేరువానిపై
లోకముఁగల్గుచున్నయది లోకమునన్ సమయోచితత్వమున్
లేక పతివ్రతాత్వగుణ లీలలుఁగల్గెదు స్త్రీలకంచు సు
శ్లోకతఁగృష్ణమూర్తిమదిశోభిలద్రౌపది పల్కె సత్యమున్. 11

శ్రీకృష్ణా పతివ్రతల లక్షణాలతో సతీత్వ ధర్మాన్ని చక్కగా నిర్వహిస్తున్న నాకే అయిదుగురు భర్తలు కాక, మరొకరు ఆరవ వారు భర్తగా కావాలని మనసు కోరుకుంటున్నది. ఎంతవిచిత్రం. స్త్రీలల్లో ఈ స్వభావం ఎందుకు ఇలా విపరీతంగా వుంటుందో అర్థం కావడం లేదని ద్రౌపది వచనం. (మూలంలో పురుషులనేవారు లేకపోతే స్త్రీలందరూ ప్రతివ్రతలే అవుతారు అని వుంది అనువాదంలో అది కాదు.)

*శ్లో॥ పంచ మే పతయ స్సంతి - కుర్యాం షష్ఠేపి వై రోచతే,*
*పురుషాణా మభావేన - సర్వా నార్యః పతివ్రతాః*

* * *

### స్త్రీల బుద్ధిని ఎవరూ తెలుసుకోలేరు

ఉ. మేడిసుమంబు, వాయసము మేనునవెల్లదనంబు, నీళ్ళలో
నాడెడుమీనుపాదములు నారయవచ్చును స్త్రీలబుద్ధి నె
వ్వాడుఁగనందునిక్కముగ పండితుడైన నటంచు గృష్ణుడున్
బోడిమిమీఱఁబల్కెఁబరిపూర్ణమనంబున నార్యసమ్మతిన్. 12

ఒకానొక సందర్భంలో శ్రీకృష్ణ పరమాత్మ చెప్పాడు. పరిశోధించి ప్రయత్నం చేస్తే మేడిచెట్టుకు పూలనూ, తెల్లటి కాకులనూ, నీళ్ళలో తిరిగే చేపల పాదాలనూ తెలుసుకుంటే తెలియవస్తాయేమోకానీ, స్త్రీల బుద్ధిని మాత్రం తెలుసుకోవాలంటే ఏ పండితునికీ సాధ్యం కాదుకదా!

స్త్రీ బుద్ధిని తెలియడం, మేడిసుమం కంటే, తెల్లకాకిని కనుగొనడం కంటే, మీనుపాదాలు గుర్తించడం కంటే కూడ మహాకష్టమయిన పని. ఏపండితులూ స్త్రీ బుద్ధిని ఇదమిత్థమని తెలుసుకోలేరు.

*శ్లో॥ ఔదుంబరాణి పుష్పాణి - శ్వేతవర్ణం చ వాయసమ్,*
*మత్స్యపాదం జలే పశ్యే - న్న నారీహృదయస్థితమ్.*

* * *

### వీరికి చేతులు మోడ్చి నమస్కరించాలి

చ. కఱవునవన్నదానమిడఁ గల్గినవానికి ధాన్యకాల మం
దిరవుగద్రవ్యమియ్యఁగల యేలిక కప్పునులేనివానికిన్
వెఱవకశత్రుయుద్ధమున వీరతఁజూపెడు పుణ్యమూర్తికిన్
కరములుమోడ్తునంచు యదుకాంతుఁడుఁబల్కెను బూర్వమింపుగన్



శ్రీకృష్ణపరమాత్మ ఒకానొక సందర్భంలో అంటున్నాడు - కఱవుకాలంలో అన్నదానంచేసిన అన్నదాతకూ, పంటల కాలంలో రైతులకు డబ్బు సహాయం చేసే రాజులకూ, అప్పులు లేకుండా బ్రతికేవానికీ, యుద్ధంలో శత్రువులకు భయపడకుండా వీరోచితంగా ఎదుర్కొని పోరాడే యోధునకూ, ఈ పుణ్యమూర్తులందరికీ నేను చేతులు మోడ్చి నమస్కరిస్తున్నాను.

*శ్లో॥ దుర్భిక్షే చాన్నదాతారం - సుభిక్షే చ హిరణ్యదమ్,*
*చతురోఽహం నమస్యామి - రణే ధీరం ఋణే శుచిమ్.*

* * *

### దానగుణశోభితుడు కర్ణుడు చెబుతున్న మాటలు - 'శ్రేయస్సు' అంటే?

చ. ధనమునువిప్రకోటికిని దానమొసంగుట, నగ్నిసాక్షిగాఁ
గొనుసతియందువీర్యమును గూర్చుట దైవమునందుప్రాణము
న్మనము లయింపఁజేసి కదు మన్ననునుండుట శ్రేయమంచు
నా మనమునదోచుచున్నదని మాధవుతోదవచించెఁగర్ణుఁడున్.
14

మాధవునితో ఒకానొక సందర్భంలో కర్ణుడు అంటున్నాడు. మాధవా! విప్రకోటికి ధనాన్ని దానం చేయడమూ, అగ్నిసాక్షిగా వివాహమాడిన భార్యయందు మాత్రమే వీర్యాన్ని గూర్చడమూ, అఖిలాధారుడయిన దైవానికీ తన మనస్సునూ, ప్రాణాన్ని సమర్పించడమూ, ఈ చెప్పిన క్రియలన్నీ శ్రేయస్సులను కూర్చగలవని నేను నమ్ముచున్నాను.

శ్లో॥ దీనహస్తే ధనం దద్యా - త్స్వభార్యాయాం చ యౌవనమ్,
స్వామికార్యేషు చ ప్రాణం - న్వేయో మమ మాధవ.

* * *

ఏవి శ్రేష్ఠములో ఈ పద్యం చెప్తోంది

ఉ. అంగములన్ శిరంబు రుచులారయనుప్పును యింద్రియంబులం
దుంగననేత్రరాజమును దోషవిముక్త నదీనదంబులన్
గంగయముఖ్యమంచు మునికాంతులునార్యజనానుకూల శ్రీ
యుంగలుగంగc బల్కుదురు యుర్విని దీనివినంగ నొప్పుగున్. 15

అంగములన్నింటిలో శిరస్సు ముఖ్యమయినది. రుచులన్నింటిలో ఉ ప్పు శ్రేష్ఠమయినది. ఇంద్రియంబులన్నింటిలో నేత్రములు ముఖ్యములు నదీ నదాలన్నింటిలో గంగానది శ్రేష్ఠమయినది. శ్రేయస్సులు లోకానికందించే మహానుభావులు చెప్పిన మాటలు ఇవి. అందరూ తప్పక వినదగినవి.

శ్లో॥ సర్వస్య గాత్రస్య శిరః ప్రధానం
సర్వేంద్రియాణాం నయనం ప్రధానమ్,
షణ్ణాం రసానాం లవణం ప్రధానం
భవే న్నదీనా ముదకం ప్రధానమ్.

* * *

రూపాలెన్నో - గాని మూలం ఒక్కటే



ఉ. భాండములెన్ని రూపములcబట్టినమట్టి సర్వభూషణా
ఖండ విధానముంగనగ కాంచనమే బహువర్ణగోవులై
యుండినక్షీరమేకగతియున్ గననయ్యెడు జీవకోటుల
న్నిండిన బ్రహ్మమీశ్వరుcడు నిశ్చయమొక్కcడె వేరు లేడిలన్.16

కుండలు రకరకాలుగా వుండవచ్చు. కాని వానిలో వున్న మట్టి ఒక్కటే. ఆభరణాలు ఎన్నో విధాలుగా వుండవచ్చు. కానీ దానిలో వున్న బంగారం ఒక్కటే. గోవులు ఎన్నో రంగులతో అలరారువచ్చు. కానీ వానిపాలుమాత్రం ధావళ్యమే. అలాగే 84 లక్షల జీవరాశులందు వ్యాపించివున్న అంతర్యామి బ్రహ్మమొక్కటే. అదే పరమాత్మ. పరమాత్మకు మించిన వస్తువు ఈ విశ్వంలో మరొకటిలేదు. మనం గమనించాలి.

శ్లో॥ మృత్పిండ మేకం బహుభాండరూపం
సువర్ణమేకం బహుభూషణాని
గోక్షీర మేకం బహుధేనుజాతం
ఏకః పరాత్మా బహుదేహవర్తీ.

* * *

ఆయా సమయాల్లో తెలుసుకోలేని విషయాలు

ఉ. ధనముగడించువారు గురుcధర్మముబంధువులన్ నెఱుంగలే
రనయము విద్యcగోరు నరు లాకలినిద్రcగనంగcబోరు వే
దనగల కాముకాళి, భయదంబునుసిగ్గరయంగ లేరు నా
కొనినమనుష్యులెల్ల రుచిc గోరరు తత్సమయంబునందునన్.17

ధనాన్ని సంపాదించేవారు ధర్మాన్ని తెలుసుకోరు. బంధువులని

కూడా అనుకోరు. విద్యకోరుకునే నరులు ఆకలి-నిద్ర-మఱచిపోతారు. విరహంతో వేగిపోయే కాముకులు భయాన్నీ, సిగ్గుని విడిచిపెడతారు. ఆకలితో వున్నవారు రుచులను గ్రహించరు. ఇవన్నీ ఆయా సందర్భాల్లో మనకు ప్రత్యక్షమయ్యే అంశాలు. గుర్తుపెట్టుకోగలరు.

శ్లో॥ *అర్థాతురాణాం న గురు ర్న బంధుః,*
*కామాతురాణాం న భయం న లజ్జా,*
*విద్యాతురాణాం న సుఖం న నిద్రా,*
*క్షుధాతురాణాం న రుచి ర్నపక్వమ్.*

* * *

*కలికాలంలో కనబడు అవలక్షణాలు*

చ. ధనదుఁడులోభియౌట, కడు దాతదరిద్రుఁడునౌట, పాపిజీ
వనయుతుఁడౌట, శీఘ్రమున వర్జితపుణ్యుఁడు నంత్యుడౌట, రా
జును నకులీనుడౌ, ట పరిశుద్ధకులుండును భృత్యుఁడౌటయున్
గననగువేనవేలు కలికాలమునందిది తప్పదెప్పుడున్. 18

ఈ పాపపు కలికాలంలో, ధనవంతుడు పిసినారిగా వుండుట దాత దరిద్రుడగుట, పాపి చిరకాలము బ్రతుకుట, పుణ్యాత్ముడు త్వరగా మరణించుట, కులములేనివాడు రాజగుట, సత్కులంలో పుట్టినవాడు సేవకుడౌట జరుగును. ఇవి తప్పని పరిస్థితులై లోకంలో ఈ కలికాలంలో కన్పడుతూ వున్నాయి.

శ్లో॥ *దాతా దరిద్రః - కృపణో ధనాఢ్యః*
*పాపీ చిరాయు, స్సుకృతీ గతాయుః*



*రాజాఽ కులీన, స్సుకులీన సేవ్యః,*
*కలౌ యుగే షడ్గుణ మాశ్రయంతి.*

* * *

*నిప్పు లేకనే శరీరాన్ని కాల్చేవి అయిదు వున్నై*

చ. తనవనితావియోగము వృథాయపవాదము నొప్పు నీచ సే
వనముఁదరిద్రకాలమున వచ్చినబంధులదర్శనంబు నే
యనఘుని కైన నీయయిదు నగ్నియులేకనె దేహమాదిగా
ల్చును గడుశీఘ్రమేననుచు జూపదు శాస్త్రమురి త్త బోవునే. 19

కట్టుకున్న భార్య మరణించుట, నిష్కారణంగా అపవాదు పొందుట, అప్పులపాలగుట, నీచులను సేవింపవలసి వచ్చుట, దరిద్రస్థితిలో యింటికి బంధువులు వచ్చుట, వారి దర్శనం - ఈ అయిదు ఎంతటి పుణ్యాత్మునికైనా నిప్పులేకయే శరీరమును దహించు నంతటి బాధను కలిగించును.

శ్లో॥ *భార్యావియోగశ్చ జనాపవాదః*
*ఋణస్య శేషః కుజనస్య సేవా,*
*దారిద్ర్యకాలే ప్రియదర్శనం చ*
*వినాగ్నినా పంచ దహంతి కాయమ్.*

* * *

*ఇష్టమయిన వారికి కూడా ఇవ్వకూడనివి ఇవి.*

ఉ. పొత్తముస్త్రీయువిత్తమును బోయిన రాదదివచ్చెనేని యా
సత్తుదొలంగిజీర్ణమగు సౌష్ఠవహీనతభ్రష్టయౌను నా

మొత్తమురాదుగాన నివి ముఖ్యమటంచును నియ్యరాదు జ్ఞా
నోత్తములైనవారు ప్రియ ముండినవెప్పటికైన నేరికిన్. 20

పుస్తకం, వనితా, విత్తం, ఈమూడింటిని ఎవరికీ, ఎంత ప్రియమయిన వారయినాసరే ఇవ్వకూడదు. కాదని ఇస్తే పుస్తకం పాడవుతుంది. అంగన సౌందర్యం కోలుపోతుంది. డబ్బు పూర్తిగా రాకుండా నష్టం వస్తుంది. కావున జీవితంలో ప్రతివాడు ఈ విషయాన్ని గమనించి నడుచుకోవాలి.

**శ్లో॥ పుస్తకం వనితా విత్తం పరహస్తంగతం గతమ్,**
**అథవా పునరాయాతం జీర్ణం భ్రష్టా చ ఖండశః.**

ఈ సంస్కృత శ్లోకానికి ఆంధ్రీకరణం ఈ పద్యం.

* * *

*'భవం' – స్వరూప స్వభావం అందరికీ తెలియదు.*

చ. భవముఋణానుబంధ పశుపత్నిసుతాలయ రూపమాఋణం
బవిసిననన్నిమాయమగు నావిషయంబు మనంబులోన నీ
భువిఁగలమాన్యులెన్నరది పుణ్యచరిత్రులు పూర్వకర్మ సం
భవమని వేదశాస్త్రముల పద్ధతిఁబల్కిరిసర్వసమ్మతిన్. 21

ఈ సంసారం, పుట్టుక, మూలం అందరికీ తెలియదు. కొంతమంది పుణ్యాత్ములు మాత్రమే ఈ భవము ఋణానుబంధ పశుపత్నీసుతాలయమని గ్రహిస్తారు. ఆ ఋణం తీరగానే ఈ భవం, ఈ జీవితం పరిసమాప్తమవుతుంది. పూర్వజన్మ కర్మసంభవంగా ఋణానుబంధంగా వచ్చిన ఈ జన్మం, కర్మబంధం తీరగానే కనుమరుగై



పోతూంది. అప్పటివరకు మాత్రమే ఈ భార్యాబిడ్డలతో, బంధువులతో, పశుపక్ష్యాదులతో, సంపదలతో సంబంధం. ఋణం తీరగానే ఈ భవం నశిస్తుంది. ఈ విషయం సామాన్యులకు తెలియదు. ఆత్మ విచారం కలవారు మాత్రమే గ్రహిస్తారు.

*శ్లో॥ ఋణానుబంధరూపేణ - పశుపత్నీసుతాలయాః,*
*ఋణక్షయే క్షయం యాంతి - కా తత్ర పరివేదనా.*

* * *

*ఈ పద్యంలో హీనజన్ములెవరో నిరూపించుచున్నాడు*

చ. పరులను నిందఁజేయఁగల పాపియుఁ దుష్కృతముల్ పొనర్చు
నా నరుఁడును లోభి క్రోధము మనంబునమాననివాడు నల్వురీ
దురితులునీచవంశజులతోఁదులదూగెడు వీరికంటె నీ
ధరణిని హీనజన్మ విదితంబుగఁలేదిక నెంచిచూడఁగన్. 22

పరులను పనికట్టుకొని యెపుడూ ఎవడయితే నిందిస్తూ వుంటాడో వాడూ, పాపకర్మలనే ఎపుడూ ఆచరించి పాపాత్ముడని పిలవబడతాడో వాడూ, లోభబుద్ధి కలవాడూ, ఎపుడూ కోపంతో ఊగిపోయేవాడూ, ఈ నల్వురూ పాపాత్ములే. వీరినే నీచ జన్ములని పిలుస్తారు. వీరి జన్మకంటే హీనమయిన జన్మ మరొకటి లేదు. వీరికంటె చండాలజాతిలో పుట్టినవారే ఉత్తములు.

*శ్లో॥ దూషకశ్చ క్రియాశూన్యో - నికృష్టో దీర్ఘకోపనః*
*చత్వారః కర్మచండాలా - జాతిచండాల ఉత్తమః*

* * *

*ఈ పద్యంలో పుత్రుని ఎలా పెంచాలో చెబుతూ వున్నాడు*

ఉ. పుత్రునిపంచవర్షములు పోషణభూపకుమారుఁబోల్చి యా
పుత్రుఁబదేండ్లసేవకునిఁబోలె కరంబభివృద్ధిఁజేసి యీ
ధాత్రిఁబదారుయేండ్లుఁ గడఁదాటిన శ్రీయుత రాజమూర్తిఁగా
మిత్రతఁజూపుపుణ్యులకు మేలులభించిశుభంబుఁగూర్చెదున్. 23

తండ్రి తనకుమారుని అయిదు వర్షముల వరకు రాకుమారుని వలె, 10 సంవత్సరాలనుండి 16 సంవత్సరాల వరకు సేవకునివలెనూ పెంచి, 16 యేండ్ల తరువాత మిత్రునివలె పెంచుచుండవలెను. పుత్రుని అభివృద్ధిని కోరు తండ్రి ఈ పద్ధతులనాచరించిన మేలు జరుగును. శుభములు పొందగలుగును.

*శ్లో॥ రాజవత్పంచవర్షాణి - దశవర్షాణి దాసవత్,*
*ప్రాప్తేతు షోడశే వర్షే - పుత్రం మిత్రవ దాచరేత్.*

* * *

*ఈ పద్యంవృద్ధిని పొందు అన్వయము ఏదియో నిరూపించబడుచున్నది*

ఉ. సింగముమూడుపిల్లలను జెల్వుగఁగాంచును, వ్యాఘ్రమొక్కటై
దుంగను ధేనువొక్కటగు దూడనుదాఁబ్రసవించుచుండు, నెం
దుంగన సింహవ్యాఘ్రములు దుర్గుణముల్ గలవౌటఁజచ్చు పే
లుంగల ధేనువన్వయములున్ గడువృద్ధివహించునారయన్. 24

జంతువులలో సింహము మూడు పిల్లలను పెట్టును. పు
అయిదు పిల్లలను పెట్టును. ధేనువు ఒక దూడను ప్రసవించును
సింహమూ పులి రెండూ దుర్గుణములుగలవీ, క్రూరమైనవీ గనుక దా



పిల్లలు చచ్చుచుండును. కాని ఆవు సాధుజంతువు అందరికీ మేలు కలిగించునదీ. కనుక దాని అన్వయమంతయూ క్రమ క్రమంగా వృద్ధి పొందుచునేయుండును. కావున మంచితనమే ఏనాటికయినా వృద్ధి పొందగలదు. మేలు చేకూర్చుగలదు.

*శ్లో॥ ఏకైవ గౌ స్త్రయస్సింహాః పంచ వ్యాఘ్రాః ప్రసూతిభిః*
*అధర్మే నష్టసంతానః ధర్మ స్సంతానవర్ధనః*

* * *

*ఈపద్యంలో దీర్ఘాయువు కొరకు ఏమార్గంలో పయనించాలో తెలియజెప్పుచున్నాడు*

ఉ. సాయముసూర్యరశ్మిం క్రతు సంభవధూమము, రోగహీనమౌ
ప్రాయఁపుటాలుపొందు, కడు పావనవారియు, రాత్రిక్షీర మి
శ్రాయితఅన్నమున్దినుట, యందుఁగ్రమంబుగ నేరికైన దీ
ర్ఘాయువుఁగల్గఁజేయునను యాగమపద్ధతి నిశ్చయంబగున్. 25

దీర్ఘాయువును పొందాలంటే సాయంవేళ సూర్యరశ్మి సోకునట్లు నడుచుట, క్రతువులలో జనించు ధూమమును గ్రోలుట, ఏరోగములూ లేని జవరాలతో సంగమముజేయుట, నిర్మలమయిన మంచినీటిని త్రాగుట, రాత్రిపూట పాలతో కలిపిన అన్నమును తినుట, ఈ అయిదు పనులు ఆచరించువారికి దీర్ఘాయువు తప్పక కలగునని ఆగమవేత్తలు నిర్ణయించిరి.

*శ్లో॥ వృద్ధార్కో హోమధూమశ్చ - బాలాస్త్రీ నిర్మలోదకమ్,*
*రాత్రౌ క్షీరాన్నభుక్తిశ్చ - ఆయుర్వృద్ధిర్దినే దినే*

* * *

*ఈ పద్యంలో మేలు కలిగే తీరును వివరించడమయినది*

 చ. తనకులవృత్తి శ్రేష్ఠమగుఁ దప్పినమధ్యమువర్తకంబు జీ
వనమధమంబు సేవకము వాటిత్యజించియు చోరబుద్ధిచే
కొనఁగలహీనమానవునకున్మృతిమేలుజగంబునందు దీ
నినిఁగని యార్యనీతిం గమనింపుఁడుసర్వజనంబులొప్పుగన్. 26

ఆర్యులు మేలు పొందు పద్ధతులను గూర్చి ఇలా చెప్పారు. తనకులవృత్తిలో జీవనం చేయుటఉత్తమము. అది కుదరని పక్షంలో వ్యాపారంచేసి జీవించుట మధ్యమము. సేవకా వృత్తితో జీవించుట అధమము. దొంగతనంతోనే బ్రతుకు బ్రతకడం మరణంతో సమానం. అలా బ్రతకడంకంటే చావడం చాలా మేలని తెలుసుకోవాలి. ఇది పెద్దలు నిర్ణయించిన జీవన నీతిసూత్రాలు.

*శ్లో॥ ఉత్తమం కులవిద్యా యా - మధ్యమం కృషివాణిజ్యాత్,*
*అధమం సేవయా వృత్తేః - మృత్యు శ్చౌర్యోపజీవనాత్.*

* * *

*ఈ పద్యంలో కోపం ఎవరెవరికి యెంతసేపుంటుందో వివరించడమయినది*

చ. కోపమునుత్తమోత్తమునకున్ క్షణకాలముమధ్యవర్తులా
కాపురుషుల్ వహింత్రు ఘటి కాద్వయమున్నధమాళి కెల్ల సం
ప్రాపితమాయనేని యొక రాత్రిపగళ్ళధమాధముండునా
పాపికిజీవితాంతమును బాయకనుండెడు నిశ్చయంబుగన్. 27



ఉత్తమోత్తమమునకు కోపం ఒకక్షణం మాత్రమే. మధ్యములకు కోపం రెండు ఘడియలు. అంటే 48 నిమిషాలుండును. అధమునకు కోపం ఒకరాత్రి ఒక పగలు మాత్రం వుండును. అధమాధముదయిన పాపికి కోపం జీవితాంతము వరకూ పోకుండా వుండును. ఇది పెద్దలు చెప్పిన మాట. కోపము ఎవరికయినా హానినే కల్గించును. కానీ ఆ కోపం ఉత్తమ-మధ్యమ-అధమ-అధమాధములకు ఎంత సమయం వుంటుందో చెప్పారు కాబట్టి మీరు కోపం పొందినపుడు ఏ కోవకు చెందినవారో మీరే తెల్సుకోగలరు.

*శ్లో॥ ఉత్తమే క్షణకోప స్స్యా - న్మధ్యమే ఘటికాద్వయమ్,*
*అధమే స్యా దహోరాత్రం - పాపిష్ఠే మరణాంతకమ్.*

* * *

*ఈ పద్యంలో శుభాలను పొందువారు ఎవరి బుద్ధిని ఆదర్శంగా తీసుకోవాలో వివరించడమయినది.*

చ. తనకునుఁగల్గుబుద్ధి శుభదంబు విశేషము నార్యబోధనం
బును పరబుద్ధినాశమును బొందును స్త్రీలకు నుండుబుద్ధిలోఁ
గొనునెడసర్వలోకములుఁ గూలకఁదప్పదు నెవ్వరైన శ్రీఁ
గనఁగఁదలంచువారు వినఁ గాఁదగు దీనినిజంబుగా నిలన్. 28

సంపద, శుభాలను పొందగోరు బుద్ధిమంతులు, ఆయా పనులు నిర్వహించుసమయంలో, తన సొంత బుద్ధితో ఆలోచించి చేసిన పని ఉత్తమ ఫలితం పొందగలదు. పెద్దలు చెప్పిన మార్గంలో పయనించి కార్యనిర్వహణం గావించిన విశేష శుభమును పొందగలరు. పరుల బుద్ధితో కార్యాచరణ గావించిన వాడు నాశనమునూ, నష్టమునూ

పొందును. స్త్రీ బుద్ధిని ప్రమాణంగా కార్యాచరణ గావించిన వాడు తనకే గాక సర్వలోకాలకు నష్టమూ, కష్టమూ కల్గించిన వాడగును. అందుకే 'స్త్రీ బుద్ధిః ప్రళయాంతకః' అన్నారు. ఆయా కార్యాచరణ చేయునపుడు స్త్రీ బుద్ధిని ఆదర్శంగా స్వీకరించరాదు.

*శ్లో॥ ఆత్మబుద్ధిః సుఖం చైవ - గురుబుద్ధి ర్విశేషతః,*
*పరబుద్ధి ర్వినాశాయ - స్త్రీబుద్ధిః ప్రళయాంతకః.*

* * *

*ఈ పద్యంలో అతిథులను సత్కరించనివాడు పొందు దుర్గతిని గూర్చి వివరించినాడు*

చ. అతిథులద్వారమందుఁగని యన్నమొనీరమొవారుఁగోరుప
ద్ధతి నొనగూర్ప కెవ్వఁడు ముదంబుననన్నముపానమేని స
మ్మతినొనరింపం ధేనువుల మాంసముమద్యముముట్టుపాపి దు
ర్గతికినినేగునట్లుఁగదుగల్మషుడాతఁడుఁ, బోవుఁదప్పకన్. 29

ఇంటివాకిట్లో నిలబడిన అతిథులకు ఉచిత మర్యాదలు, అనగా వారికి కావలసిన అన్నమో, మంచినీరో ఇవ్వక వారిని బయటవుంచి, ఇంటి యజమాని తాను మాత్రం అన్నపానాదులు స్వీకరించినట్లయితే అతడు ఆవుమాంసం తిన్నవాడూ, మద్యంత్రాగిన వాడూ, ఎంత పాపం చేసిన వారగుదురో ఇతను కూడా వారివలెనే అంతటి పాపాత్ముడగును. మరియు నరకలోకంలో కఠిన శిక్షలు వారికి యమభటులు విధింతురు. కావున అతిథులను గౌరవించాలి. అంటే అతడు తిన్న అన్నం గోమాంసం – త్రాగిన మంచినీరు మద్యపానం అన్నమాట.



*శ్లో॥ అతిథౌ తిష్ఠతి ద్వారే - హ్యపో గృహ్ణాతి యో నరః,*
*ఆపోశనం సురాపాన - మన్నం గోమాంసభక్షణమ్.*

* * *

*ఈపద్యంలో వేశ్యాసంపర్కం ఎన్ని అనర్థాలు కల్గిస్తుందో వివరించడమయినది.*

చ. కనఁగనె చిత్తచంచలతఁ గల్గగఁజేసెడు, స్పర్శనంబునన్
ధనమునశించు బొందునెడఁ దప్పకపాపము సంభవించు వే
శ్యనునిజరాక్షసాంశముగ నాత్మఁదలంపని వారికెల్ల చే
టునులభియించునంచువన టుల్మనులార్యులుఁబల్కిరింపుగన్. 30

వేశ్యలను చూడగానే మగవాడికి చిత్తచాంచల్యం మొదట కల్గుతుంది. దాన్ని తాకిన వెంటనే తన వద్దవున్న ధనానికి హాని జరుగుతుంది. ఆ తరువాత సంగమంచేసి సంపర్కం పొందినట్లయితే తప్పక పాపం చుట్టుకొంటుంది. కావున బుద్ధిమంతుడయిన మగవాడు వేశ్యా సందర్శనం తనలోవున్న రాక్షసాంశముగ గుర్తించాలని అనుభవజ్ఞులు, జ్ఞానులూ, ఆర్యులూ అయిన పెద్దలు చెప్పారు. వారి బుద్ధిగ్రహించడం మేలయిన విషయమని తెలియాలి.

*శ్లో॥ దర్శనా చ్చిత్తవైకల్యం - స్పర్శనాత్ ధనసంక్షయమ్,*
*సంభోగా త్కిల్బిషం వణ్య - స్త్రీణాం ప్రత్యక్షరక్షసామ్.*

* * *

*మగవాడు ఏ ఏ సంగమాన్ని పొందితే ఎంత ఎంత నష్టాన్ని పొందునో ఈ పద్యం వివరించింది.*

ఉ. దాసినిబొందమానమును దప్పకఁబోవును, వేశ్యపొందు ను

ల్లాసము ద్రవ్యనాశనము నందగఁజేయును, ముండమోపిసా
వాసమునాయువున్దఱుఁగ వాటిలు, నన్యుల స్త్రీలస్నేహమున్
జేసిన మానమున్ ధనముఁ జెన్నగు నాయువుఁగూలుఁదప్పకన్.
31

రతికేళికి వెంపరలాడే మగవాడు - దాసిని పొందినట్లయితే వాడు మానాభిమానాలు లేనివాడనే అపఖ్యాతిని పొందును. మానహాని జరుగును.

వేశ్యాసంగమం ఉల్లాసాన్నీ- ద్రవ్యనాశనాన్నీ-తప్పక కల్గిస్తుంది. ముండమోపి అయిన విధవతో సంపర్కం చేయువాడు ఆయుక్షీణాన్ని పొందగలడు.

పరస్త్రీలతో సంగమాన్ని కోరువాడు, ముఖ్యమయిన మూడింటినీ అనగా మానాన్నీ, ధనాన్నీ, ఆయుష్షునూ, తప్పక కోల్పోతాడు. కావున రతికేళి స్వకాంతతో మాత్రమే నిర్వహించిన శుభం కలుగును.

*శ్లో॥ దాసీ మానధనం హంతి - హంతి వేశ్యా ధనాదికమ్,*
*ఆయూంషి విధవా హంతి - సర్వం హంతి పరాంగనా.*

* * *

*ఈ పద్యంలో కొడితే మంచి ప్రయోజనం కనబడే కొన్ని విషయాలు వివరించడమయినది.*

చ. దురితములాచరించఁగల దుర్జనుదుష్టసతిన్ హిరణ్యమున్
దురగము, నిక్షుఖండతిలఁదోరపుభేరినిఁగొట్టినంత శ్రీ



కరగుణవృద్ధియంచు ననఁ గావినుచుందుముగాన దీనినే
సరసులునైన నార్యజన సమ్మతమంచునొనర్పమేలగున్. 32

నిరంతరం పాపపు పనులు చేసే దుర్మార్గుణ్ణీ, అలాగే దుష్టురాలయిన భార్యనీ, మరియు బంగారన్నీ, గుర్రాన్నీ, చెఱకుగడల్నీ, పెద్దదయిన భేరీనీ, బాగా కొడితేనే దారికివచ్చి శ్రీకరమయిన గుణవృద్ధితో శ్రేయస్సును వారు పొందగలరు. అలా కానిపక్షంలో వారిని చంకన బెట్టుకొంటే కావాలని కష్టాలను పొందినవారే అవుతారు.

*శ్లో॥ దుర్జనం కాంచనం భేరీం - దుష్టస్త్రీం దుష్టవాహనమ్,*
*ఇక్షుఖండాన్ తిలాంశ్చాపి - మర్దయే ద్గుణవృద్ధయే.*

* * *

*ఈ పద్యంలో యే కులంవారు ఎంతమంది కలసి వెళితే పనులు చెడిపోతాయో వివరించబడినది.*

ఉ. క్షత్రియులిద్దరున్భువనస్వాములుముఫ్వురుశూద్రచౌకమున్
ధాత్రినివైశ్యపంచకముదారతనేకముఁజేరిపోవగన్
బాత్రతగాదు కార్యమను భావతఁగల్గఁగఁబోదు దీన త్రై
నేత్రుసహాయమైన జయ నిర్ణయమొప్పదువారికెప్పుడున్. 33

ఏదయినా మంచిపనికి వెళ్లాలనుకొనేవారు-క్షత్రియులు ఇద్దరుగా కలసి వెళ్ళినా, బ్రాహ్మణులు ముగ్గురుగా కలసి వెళ్ళినా, వైశ్యులు అయిదుగురుగా కలసి వెళ్ళినా, శూద్రులు నలుగురుగా కలసి వెళ్ళినా, ఆపని విజయవంతముగా జరుగదు. పరమేశ్వరుని కరుణ గల్గిన అదృష్టవంతులయినాసరే కార్యహానినే పొందగలరు. కార్యసఫలురు

కాలేరు. కావున పైన చెప్పినట్లుగా కలసిపోరాదని తెలియగలరు.

శ్లో॥ *న గచ్ఛేద్రాజయుగ్మం చ - న గచ్ఛేద్బ్రాహ్మణత్రయమ్,*
*చతుశ్శూద్రా న గచ్ఛేయు - ర్నగచ్ఛే ద్వైశ్యపంచకమ్.*

* * *

*ఏ ఏ సమయాల్లో కార్యార్థులు బయలుదేరితే ఎలా శుభం కల్గుతుందో*
*ఈ పద్యం చెప్పింది.*

ఉ. దివ్యశుభంబగున్ బయలు దేరినవేకువనంచుఁగర్గుఁడున్
భవ్యశుభంబగున్ శకునపద్ధతి దేవగురుండు దెల్పె మాం
డవ్యుడు నెప్పుడున్మదిదృఢంబు శుభంబనె సర్వసౌఖ్యముల్
నవ్యయవిప్రవాక్యము శుభాలయమంచు వచించెకృష్ణుడున్. 34

మంచీచెడూ చెప్పే గర్గాచార్యులవారు ఏవనికయినా వేకుమజాముననే బయలుదేరితే తప్పక శుభం కల్గుతుందనీ, అది తన మతమనీవారు చెప్పారు. బృహస్పతి శకునం జూచుకొని బయలుదేరితే చాలా మంచి జరుగుతుందని చెప్పారు. మాండవ్యమహర్షి దృఢమయిన చిత్తంతో బయలుదేరితే శుభం జరుగుతుందని అన్నాడు. విప్రవాక్యాల ననుసరించి అనగా– పండిత ప్రఖాండుల పంచాంగ ముహూర్త కాలము జూచుకొని బయలుదేరితే సర్వశుభాలు కల్గుతాయని శ్రీకృష్ణపరమాత్మ చెప్పారు. దీనిలో ఉత్తమం పంచాంగం జూచుకొని బయలుదేరడం అని తెలియాలి.

శ్లో॥ *ఉషశ్శశంస గార్గ్యస్తు - శకునం తు బృహస్పతిః*
*మనోజవం తు మాండవ్యో - భక్తవాక్యం జనార్దనః*



* * *

*ఈ పద్యం ధనసంపాదనం ఎంత దుఃఖం కల్గిస్తుందో చెప్పింది.*

చ. ధనముఁగడింపదుఃఖమగు దానినిదాపవిశేషదుఃఖమౌ
ధనమునలాభ మెక్కుదువిధంబులభింపక యున్న దుఃఖమౌ
ధనమునశింపదుఃఖమగుఁ దప్పక దుఃఖములన్ని గూర్చునా
ధనమునునిందజేయుదురు ధారుణిలోపల జ్ఞానులెప్పుడున్. 35

ధనాన్ని సంపాదించేటపుడూ, అపుడు పడే కష్టం నష్టం, అంతా దుఃఖమే. దానిని సంపాదించి దాచిపెట్టి వుంచేటప్పుడూ దుఃఖమే. సంపాదించిన ధనం వలన లాభం పొందకపోతే దానివలన కూడా దుఃఖమే. సంపాదించిన ధనం నష్టపోతున్న సమయంలో కూడా దుఃఖమే. ఈ రకంగా అన్నివిధాలుగా, దుఃఖాన్ని కల్గించేధనాన్ని జ్ఞానులు ఎప్పుడూ సుఖం కల్గించే విషయంగా భావించలేదు. జ్ఞానులుధనాన్ని నిందిస్తారేతప్ప మేలని భావించరు.

శ్లో॥ *అర్థానా మార్జనే దుఃఖ - మార్జితానాం చ రక్షణే,*
*ఆయే దుఃఖం వ్యయే దుఃఖం - కి మర్థం దుఃఖభాజనమ్.*

* * *

*ఈ పద్యంలో వేదాలు ఏమిచెప్పాయో వివరిస్తున్నాడు.*

చ. హితమొనరించువాడె తన కింపగు బంధువు సర్వకాలమం
దతిశయప్రేమఁబెంచు సుగుణాఢ్యుఁడె తండ్రియు మేలుగూర్ప న
మ్మతిఁగలవాడెమిత్రుఁడు క్రమంబుగసౌఖ్యము గూర్చునట్టిదే

సతియగునంచుబల్కుదురు సర్వజనుల్ నిగమోక్తి నిమ్మహిన్. 36

తనకు మంచిని చేసేవాడే బంధువు. సర్వకాలాల్లో తనమీద అతిశయ ప్రేమనుజూపి పెంచేవాడే తండ్రి. నిరంతరమూ మేలు గూర్చ ప్రయత్నించువాడే మిత్రుడు. క్రమపరంపరగ సర్వసౌఖ్యాలు కల్గించునదియే సతి. ఈ ధర్మాలు కలవారే బంధువు, తండ్రి, స్నేహితుడు, సతి అనిపించుకుంటారు. ఇవి లేనివారు ఆ పదాలతోపిలుచుటకు అర్హులు కారని వేదం చెప్పింది.

*శ్లో॥ న బంధు ర్యో హితైషీ స్యా - త్స పితా యస్తు పోషకః*
*స సఖా యత్ర విశ్వాస - స్సా భార్యా యత్ర నిర్వృతిః*

* * *

*నుదుటి వ్రాత తప్పించగలవారు ఎవ్వరూలేరని ఈపద్యం చెబుతూవుంది.*

చ. సదయుఁడువిష్ణువేని యల సాంబశివుండునుగాని పద్మమం
దుదయమునందినట్టి జగదుద్భవకారణ బ్రహ్మకాని సం
పదగల దేవముఖ్యులగు పావనులైననుగాని పూని యీ
నుదుటనువ్రాయువ్రాత నెపుడున్ మరలింపఁగలేరు జూడఁగన్. 37

విధాత నుదుటను వ్రాసిన వ్రాతను, సాక్షాత్తు సదయ హృదయుడయిన శ్రీమహావిష్ణువుగానీ, అంబతో కూడిన సాంబ శివుడుగానీ, పద్మమున వసించుబ్రహ్మదేవుడు గానీ, శ్రీమంతులైన, దేవతాముఖ్యులెవరయినా కానీ, విధినిర్ణయాన్ని మార్చలేరు. నుదుట వ్రాసిన వ్రాతను చెరపివేయలేరు.



*శ్లో॥ హరిణా పి హరేణాపి - బ్రహ్మణా పి సురైరపి,*
*లలాటలిఖితా రేఖా - పరిమార్ష్టుం న శక్యతే*

* * *

*ఈ పద్యంలో భోజన విషయంలో ఏది ఉత్తమ మయినదో వివరించబడింది.*

చ. ఘృతమున బుద్ధియున్ బెరుగుఁ గేవలహీనునికైన క్షీరము
నృతముగఁబెంచు నాయువు, గనన్ జెడుకూరలవల్ల రోగమూ
ర్జితమగు మాంసభక్షణముఁజేసిన మాంసమువృద్ధిఁబొందుఁ స
మ్మతముగ తొల్లి రెండుదిను మార్గమునుత్తమమంద్రునన్నిటన్. 38

నేయిధారలతో భోజనం చేస్తే మంచిగా బుద్ధిహీనునికైనా తెలివికలిగినవాడవుతాడు. క్షీరము స్వీకరిస్తే ఆయువు బాగా పెరుగుతుంది. చెడిన కూరలు తినుటవల్ల అనారోగ్యం పాలవుతారు. మాంసాహారము స్వీకరిస్తే శరీరములో కండలు పెరుగుతుంది. భోజన ప్రియులకు ఉత్తమమైన భోజనము అనగా పాలు, నెయ్యి భుజించినవారు ఉత్తమమైన భోజనం స్వీకారం చేసినవారని పెద్దల అభిప్రాయంగా గోవిందదాసకవిగారు తెలిపినారు.

*శ్లో॥ ఘృతేన వర్ధతే బుద్ధిః - క్షీరేణా ఽ ఽ యుష్యవర్ధనమ్*
*శాకేన వర్ధతే వ్యాధి - ర్మాంసం మాంసేన వర్ధతే*

* * *

*ఈపద్యం అంతర్యామి యయిన ఆ శ్రీహరి యెవరియందు కొలువై వుంటాడో చెప్పింది.*

ఉ. శ్రీహరియేరియందు దయఁజేసివసించు నటన్ననిత్యము
త్సాహము సాహసంబుఁగడు ధైర్యముబుద్ధియు శక్తి విక్రమా
ద్యూహలునుండునట్టి పరమోత్తమపుణ్యులయందటంచు ని
ర్మోహులునార్యమూర్తులును మోదముతోవచియింతు రెప్పుడున్. 39

ఏ సాధకులు నిత్యమూ సాహసమూ, ఉత్సాహమూ, మిక్కిలి ధైర్యమూ, మంచిబుద్ధియూ, శక్తీ, పరాక్రమమూ, చక్కని ఆలోచనా మొదలయిన ఉత్తమ గుణములు కల పుణ్యాత్ములవుదురో వారియందు సర్వాంతర్యామియయిన శ్రీహరి సర్వదా నివసించునని పెద్దలు చెప్పారు.

*శ్లో॥ ఉత్సాహః సాహసం ధైర్యం - బుద్ధి శ్శక్తిః - పరాక్రమః,*
*షడేతే యత్ర తిష్ఠంతి - తత్ర దేవో౽పి తిష్ఠతి.*

* * *

*ఎవరు ఎలా నష్టాన్ని పొందగలరో ఈ పద్యం చెప్పింది.*

ఉ. భూసురుఁడాత్మఁదృప్తియును బొందక నష్టమునందుఁ దృప్తిచేఁ
గాసియునష్టమున్ గనును గాదె, నృపాలుఁడు, వేశ్యదాని యు
ల్లాసముఁమాని సిగ్గుపడుటందున భోగముఁద్రవ్య నష్టమా
యాసముఁజెందు సిగ్గువిడ నాడు కులాంగన హానిగాంచెడున్. 40

సద్బ్రాహ్మణుడు ఆత్మతృప్తి పొందనిచో నష్టాన్ని పొందును. రాజు తృప్తి పొందినయెడల కష్టాన్నీ, నష్టాన్నీ పొందగలడు. వేశ్య సిగ్గుపడితే, అనగా ఉల్లాసము మాని సిగ్గుపడుతూ వుంటే, భోగాన్నీ, ద్రవ్యాన్నీ



నష్టపోతోంది. దానికి ఆయాసం తప్ప ఇంకేమీ మిగలదు. కులాంగన సిగ్గును విడిచిపెట్టి నిస్సిగ్గుగా వ్యవహరించినట్లయితే తప్పక హానిని పొందుతుంది. ఇవన్నీ తెలుసుకోదగిన వివేకాలు.

*శ్లో॥ అసంతుష్టో ద్విజో నష్ట - స్సంతుష్టా ఇవ పార్థివః,*
*సలజ్జా గణికా నష్టా - నిర్లజ్జేవ కులాంగనా.*

* * *

*సుఖాలు పొందాలంటే ఏంచేయాలో ఈపద్యం చెప్పింది.*

ఉ. ఆగమమార్యమూలమగు నాలయమూలము భార్యయేయగున్
నాగలిధాన్యమూలము ధనంబు సమస్తశుభావహంబు స
ద్యోగములంద మూలమిది బొందక సౌఖ్యములంద బోరు శ్రీ
రాగముఁబూని యీపని ధరన్‌జనులందఱుఁజేయఁగాఁదగున్. 41

ఆర్యుల ధర్మజ్ఞానాలకు మూలం ఆగమాలే. గృహాలయానికి మూలం భార్యయే. పంటలకూ ధాన్యానికీ మూలం నాగలి సాధనంగా గల వ్యవసాయమే. సమస్త శుభాలూ, మంచి ఔన్నత్యమూ పొందడానికి మూలం ధనమే.

కావున సౌఖ్యములనుభవించువారు ఈ విషయాలను తెలిసికొని ఆగమ విజ్ఞానధనులయిన పెద్దల మాటలను తూచ తప్పక ఆచరిస్తూ, ఇల్లాలినీ, వ్యవసాయాన్నీ, ధనాన్నీ, కలిగివుండి అనురాగంతో సుఖాలు పొందండి. ద్వేషంతో సుఖాలు దూరంగా పోతాయని గ్రహించండి.

*శ్లో॥ వేదమూల మిదం జ్ఞానం - భార్యామూల మిదం గృహమ్,*
*కృషిమూల మిదం ధాన్యం - ధనమూల మిదం జగత్.*

* * *

*సంపదలు ఎవరికయినా ఎలా పోతాయో ఈ పద్యం చెప్పింది.*

ఉ. రాతినిదీసియుంచు కదు రమ్యపుగంధము మేనఁబూసినన్
యాతురతన్ బిడాల మొకటంటిన నోగిరమున్ భుజించినన్
బ్రీతినినీరమందు తన బింబముఁజూచిన వజ్రికైన నీ
భూతలమందు సంపదలుఁ బోవుట నిశ్చయమందురార్యులున్. 42

రాతిమీద అరగదీసిన గంధం నిలువ వుంచిన దానిని శరీరానికి మైపూతగా పూసుకున్నట్లయితే, పిల్లిముట్టిన భోజన పదార్థాలు అన్నం భుజించిననూ, ప్రియంతో నీటిలో తన ప్రతిబింబము జూచిననూ, అతడు వజ్రధారి అయినప్పటికీ అనగా ఇంద్రుడంతటి వాడయినా సంపదలు పోగొట్టుకొని దుఃఖించును. సంపదలు తప్పక నశించును.

*శ్లో॥ శిలాస్థగంధలేప్తశ్చ - మార్జాలోచ్ఛిష్టభోజనమ్,*
*ప్రతిబింబేక్షణం నీరే - శక్రస్యాపి శ్రియం హరేత్.*

* * *

*ఈ పద్యం ఆయుష్షు క్షీణం కావడం ఎలా జరుగునో చెబుతూ వుంది.*

ఉ. మేకలకాలిధూళియును మేదినిగార్దభ కాలిధూళియున్
జీకలికట్టధూళియును స్త్రీపదధూళియు సోకెనేనిమేల్
శ్రీకరసర్వసంపదలుఁ జెల్వునునాయువు నాశమొందు, నా



నాకమునేలునట్టి సురనాథునికైన నటందురార్యులున్. 43

మేకల కాలిధూళియూ, అలాగే గాడిదల కాలిధూళియూ, మరియూ చీపురు కట్టకు సంబంధించిన ధూళియూ, స్త్రీల పాదధూళియూ ఎవరికయితే సోకుతాయో వారికి మేలు జరుగదు. సంపదలు నశిస్తాయి. సొగసు చెడిపోతుంది. ఆయువు కూడా క్షీణమవుతుంది. సురనాథునికైనా ఈ ఆపద తప్పదు. ఇది పెద్దలు చెప్పే సూక్తి.

*శ్లో॥ అజారజః ఖరరజ - స్తథా సమ్మార్జనీరజః,*
*స్త్రీణాం పాదరజశ్చైవ - శక్రస్యాపి శ్రియం హరేత్.*

* * *

*జనుల నడవడిక ఈరీతిగనున్నచో ఎప్పటికి హాని యుండదని ఈ పద్యం తెలియజెబుతూవుంది.*

ఉ. కూలియొనర్చుచున్న తనుఁ గూడుదరిద్రముఁబాయు నిష్ఠని
ర్మూలముఁజేయు పాపమును ముఖ్యము మౌనము వ్యాజ్యమంతయున్
గూలుచు జాగ్రతన్ గనిన క్రూరవిరోధులభీతిలేదు యీ
లీలఁజరించువారలకు లేదిక నెప్పటికైన హానియున్. 44

కష్టపడి కూలిపనిచేసినట్లయితే డబ్బుసమకూరి వచ్చిన దారిద్ర్యాన్ని నిర్మూలించవచ్చును. నియమ నిష్టలతో వుంటే పాపమును నిర్మూలముగా నశింపజేయవచ్చును. మౌనంగా వుంటే తగవులూ వ్యాజ్యములూ అన్నియూ వాటంతట అవే నశించును.

ఎల్లప్పుడూ జాగ్రత్తగా జీవన గమనాన్ని కొనసాగిస్తూ వుంటే క్రూర విరోధులవలన భయముండదు.

ఈవిధంగా జాగ్రత్తలు తీసుకొన్నవారికెపుడూ హాని జరుగదు.

శ్లో॥ కృషితో నాస్తి దుర్భిక్షం - జపతో నాస్తి పాతకమ్,
మౌనేన కలహో నాస్తి - నాస్తి జాగరతో భయమ్.

* * *

ఈ పద్యం మేలైన విషయమేదో ఎటువంటి పుత్రుడు మేలో తెలియచెబుతూ వుంది.

చ. శతసుతులున్న నేల, నవిచారులయోగ్యులుఁ గ్రూరచిత్తులున్
సతతమునొక్కఁడైన సువిచారుఁడుఁ జాలునదెట్టులన్న శా
శ్వతముగ వేనవేలనుడుసంఘములుండిన నేమిమేలు ను
న్నత కుముదప్రియుండు భువనంబులనొక్కఁడు వెల్గఁజేయఁడే. 45

అవిచారులూ, అయోగ్యులు, క్రూరచిత్తులూ అయిన వందమంది పురుషసంతానంకంటే సువిచారుడూ, యోగ్యుడూ, మంచిమనస్సు కల కొడుకు ఒకడయినా చాలు.

అకాశంలో చుక్కలు వేలకువేలున్నప్పటికీ కుముదప్రియుడయిన చంద్రుడొక్కడే భువనంబులకు వెలుగును ప్రసాదించుచున్నాడుకదా! అలాగే మంచివాడు ఒక్క పుత్రుడైనా చాలును.

శ్లో॥ ఏకోఽపి గుణవాన్ పుత్రో - నిర్గుణైస్తు శతైరపి,
ఏకః చంద్రః ప్రకాశేన - నక్షత్రైః కిం ప్రయోజనమ్.

* * *



ఎవరు గొప్పవారో ఈపద్యం చెప్పింది.

ఉ. మాటకు యోగ్యమైన ప్రతి మాటజవాబిడువాడు సారవా
చాటుఁడు నందరొప్పుపని సల్పినఁబుణ్యుఁడు శక్తి కెక్కుఁడున్
జాటనికోపియుత్తముఁడు సర్వమెఱింగిన బండితాళిలో
మేటియనంగఁజెల్లు నెలమిన్దగదీని గ్రహింపుఁ డెల్లరున్. 46

మాటకు యోగ్యమయిన ప్రతిమాట జవాబుగా చెప్పువాడు మంచిమాటకారియని ప్రసిద్ధిని పొందును. అందరూ మెచ్చుకొనే పనిని జేసినవాడు పుణ్యాత్ముడని ప్రఖ్యాతిపొందును. తన శక్తికి మించకుండా తగిన కోపాన్ని ప్రదర్శించేవాడు ఉత్తముడని పిలువబడును. అన్ని విషయాలు తెలిసినట్లయితే వానిని పండితులలో మేటిగా కొనియాడుదురు. ఈ విషయాలు అందరూ గ్రహించి ముందుకుసాగాలి.

శ్లో॥ ప్రస్తావసదృశం వాక్యం - స్వభావసదృశం క్రియామ్,
ఆత్మశక్తిసమం కోపం - యో జానాతి స పండితః

* * *

ఈ పద్యం భార్య ఎలావుండాలో తెలియజెప్పింది.

ఉ. కార్యమునందుదాసివలె కారణమందునమంత్రియట్లు సౌం
దర్యమునందు లక్ష్మివలెదాలిమియందున భూమిరీతి నౌ
దార్యపుపోషణాంశమున దల్లినిఁబోలె మనోజక్రీడ సౌ
కర్యమునందు వేశ్యగతిఁగా కులకాంతనటించఁగాఁదగున్. 47

కులకాంత తన జీవన సరళిలో, ఆయా గృహ కార్యనిర్వహణములందు దాసివలెనూ, ఆలోచనలలో మంత్రివలెనూ, సౌందర్యంలో

శ్రీలక్ష్మీదేవివలెనూ, ఓర్పును జూపించుటలో భూమాతవలెనూ, ఔదార్యంలో భోజన భాజన పోషణలో తల్లివలెనూ, మన్మధకేళిలో వేశ్య వలెనూ వ్యవహరించినట్లయితే సద్గృహిణి యని ప్రసిద్ధి పొందును. 'కార్యేషుదాసీ' అనే ప్రసిద్ధ సంస్కృత శ్లోకానికి అనువాదం ఈపద్యం.

*శ్లో॥ కార్యేషు దాసీ - కరణేషు మంత్రీ*
*రూపేచ లక్ష్మీః - క్షమయా ధరిత్రీ*
*భుక్తేషు మాతా - శయనేషురంభా*
*షట్కర్మయుక్తా కులధర్మపత్నీ*

* * *

*బ్రాహ్మణుల సంపదలను హరిస్తే ఎంత కష్టనష్టాలు ప్రాప్తిస్తాయో ఈపద్యం చెబుతూవుంది.*

ఉ. పాము విషంబునెక్కుఁడని భావమునందలపోయరాదు భూ
స్వాముల సొమ్ముసంగ్రహము సర్వముఁబోవగఁజేయు నెట్లనం
గా మహిసర్పరాజు విష కల్పనమొక్కనిఁగూల్చుఁ బుత్రపౌ
త్రామలమన్వయంబు నారయబ్రాహ్మణ విత్తమంటినన్. 48

భూస్వాములూ, రాజులూ అయినవారు బ్రాహ్మణవేత్తల విత్తాన్ని హరించినట్లయితే, వారి సొమ్ముకాశపడినట్లయితే పాముకఱచిన హానికంటే ఎక్కువ విషము, వారి వంశానికంతటికీ యెక్కి పరంపరగా హాని కలిగించును. పాముకరిస్తే కఱచిన వాడొక్కడే విషమెక్కి చస్తాడు. కానీ భక్తుల ద్రవ్యాన్ని హరించినట్లయితే వాడి సర్వసంపదలూ



నశించుటయేగాక వాడి పుత్ర పౌత్రాదులకు ఆ పాపపు విషము క్రమంగా సోకి వంశాన్ని మొత్తం నాశనం చేస్తుంది. కావున బ్రాహ్మణ ధనం ఆశించరాదు.

*శ్లో॥ న విషం విషమిత్యాహుః - భక్తస్వం విష ముచ్యతే,*
*విష మేకాకినం హంతి - భక్తస్వం పుత్రపౌత్రకమ్.*

* * *

*ఎవరికి ఎంత దూరంగా వుండాలో ఈపద్యం చెబుతూంది.*

చ. శకటముఁజూచి రేని గుణశాలురుఁ దొల్గుదురైదుమూరలున్
బ్రకటితయశ్వమున్గనిన బాఱఁగనొఁ బదిమూరలెప్పుడు
న్నొకగజమున్ గనంగఁజన నొప్పును మూరలువేయుదుష్టుఁజూ
దక బహుదూరభూమి జనుటం గదుశ్రేయమటంద్రునిమ్మహిన్. 49

గుణవంతులయినవారు బండిని చూచి అయిదు మూరల దూరం జరుగుతారు. గుఱ్ఱాని జూస్తే పదిమూరలు దూరంగా జరుగుతారు. ఏనుగును చూస్తే వేయి మూరలు దూరంగా వుంటారు. దుష్టుడ్ని చూస్తే మాత్రం లెక్కలేనంతదూరం బహుదూరంగా ఉండడం ఉత్తమోత్తమం. దుష్టునికి దూరంగా ఉండాలి. ఆ దూరం – ఎంతయినా మంచిదే.

*శ్లో॥ శకటం పంచహస్తేషు - దశహస్తేషు వాజినమ్,*
*గజం హస్తసహస్రేషు - దుర్జనం దూరతస్త్యజేత్.*

* * *

*ఈ పద్యం ధనపతి, రాజు, క్షత్రియుడు, పండితుడు, అనువారలను*

గూర్చితెలియజెప్పింది.

చ. ధనపతి నూరునిష్కము లుదారతఁగల్గినవాడు నూరుశో
భనయుతమైనగ్రామముల, బాలనఁజేసిన రాజుఁగాదగున్
ఘనమగునశ్వముల్ శతముఁ గల్గిన క్షత్రియుఁడౌను వేద్కఁబ్రే
మనుశతశ్లోకముల్ జదువు మాన్యుఁడు పండితుఁడౌనునిమ్మహిన్. 50

నూఋ బంగారు నాణెములు ఉదారంగా దానం చేయగలవాడిని ధనపతి అని పిలవాలి. ఒక వంద శోభనమయిన గ్రామాలు పరిపాలన జేసినవానినిరాజుగా పిలవాలి. మేలు జాతి గుఱ్ఱాలు ఒకవంద కలవానిని క్షత్రియునిగా పిలవాలి. నూఋ శ్లోకముల తప్పులు లేకుండా చూడకుండా చదివే మాన్యుని పండితుడని పిలవాలి.

*శ్లో॥ శతనిష్కో ధనాఢ్యశ్చ - శతగ్రామేణ భూపతిః*
*శతాశ్వః క్షత్రియో రాజా - శతశ్లోకేన పండితః*

* * *

*నాలుక ప్రాధాన్యాన్ని ఈపద్యం చెపింది.*

ఉ. నాలుకమూలమేకలిమి నాలుకమూలమె మిత్రబాంధవుల్
నాలుకగూర్చుఁబంధనము నాలుకచావును గల్గఁజేసెడున్
నాలుకమంచిదైన భువనంబులనన్నిటమేలునందు భూ
పాలురకైన నార్యజన బండితముఖ్యులకైన నెప్పుడున్. 51

రాజులకయినా, పండితులకయినా, పెద్దలకయినా ఎవరికయినా సరే నాలుక అన్ని విషయాలలో తగిన ప్రాధాన్యమును కలిగి వుంటుంది. (కలిమికి మూలము) సంపదలకు మూలము నాలుకయే.



స్నేహితులకు బంధువులకు మూలము నాలుకయే. బంధనమునకు మూలముకూడా నాలుకయే. చావుకల్గుటకు మూలము కూడ నాలుకయే. నాలుక మంచిదైన భువనంబులన్నింటిలోనూ మేలు జరుగును. నాలుక మంచిదిగా గాకుండా నోటికివచ్చినట్లు మాట్లాడినట్లయితే ఎన్ని అనర్థాలు జరగాలో అన్నీ వచ్చి మీదపడతాయి. ఎవరికయినా నాలుక వలననే మంచీచెడూ రెండు ప్రాప్తిస్తాయి.

ఇంద్రియాలలో నాలుక వలన రెండు పనులు జరుగుతాయి. ఒకటి భోజన రసాన్ని స్వీకరించడం రెండవది మాట్లాడటం. మాటలవలననే మిత్రులుగానీ, శత్రువులుగానీ, బంధువులుగానీ, సంపదలుకానీ, చివరకు కారాగారబంధనము కానీ, చావుకానీ, మంచిచెడులురెండూ నాలుకవలననే. దానివలన మాట్లాడే మాటలు వలననే ఉంటుందని తాత్పర్యం. అందుకే ప్రతివారూ నాలుకను అదుపులో పెట్టుకోవాలి.

ఎక్కువగా తిన్నా, అతిగా మాట్లాడినా కోరి కష్టాలు తెచ్చుకున్నవారవుతారు.

*శ్లో॥ జిహ్వాగ్రే వర్తతే లక్ష్మీ - జిహ్వాగ్రే మిత్రబాంధవాః*
*జిహ్వాగ్రే బంధనప్రాప్తిః - జిహ్వాగ్రే మరణం ధ్రువమ్*

* * *

*దానముచేయువాని దుస్థితిని యీ పద్యం చెప్పింది.*

ఉ. ముందటిజన్మమందు ధన మున్గలిగుండియు ధర్మహీనుడౌ

మందుఁడు సర్వకష్టముల ప్రమందుఁదరిద్రతబొంది యెప్పుడు
న్నందున పాపకార్యముల నాచరణంబొనరించి జన్మము
ల్కుందుచునెత్తి నారకమునకున్ జనగిట్టుచుపుట్టుచుండెడున్. 52

ముందటి జన్మంలో ధనం కలిగి కూడా ఎవడయితే దానగుణం లేకుండా జీవిస్తాడో వాడే తరువాత జన్మలో దరిద్రుడుగా పుడతాడు. ఇప్పుడు దరిద్రుడుగా ఉన్నవాడు పూర్వజన్మలో సంపదలుండికూడా దానం చేయనివాడే అని తెలియాలి. ఆనాడు ఆ దానగుణం లేనందున ఈనాడు దరిద్రుడుగా పుట్టి, తినడానికిలేక ఎపుడూ పాపపు పనులు చేస్తూ, బ్రతుకును గడపవలసివస్తుంది. దానివలన నరకలోకాలు ప్రాప్తిస్తాయి. నరకవాసియయిన వాడు మరలా అతి దరిద్రుడుగా పుట్టి మరలా పొట్టకొరకు నీచాతినీచమయిన పాపకార్యాలు చేసి ఘోరనరకాలు అనుభవిస్తాడు.

ఈ విధంగా పుట్టుట, చచ్చుట తప్ప ఒక తీరానికి చేరడం వాడి జన్మకు వుండదు. 'అదాన దోషేణ భవేత్ దరిద్రః' అన్నది రామాయణ మహాకావ్యం.

*శ్లో॥ అదాన దోషేణ భవేద్దరిద్రో,*
*దారిద్ర్యదోషేణ కరోతి పాపమ్,*
*పాపా దవశ్యం నరకం ప్రయాతి,*
*పునర్దరిద్రః పునరేవ పాపీ.*

* * *

కలిమి లేములు గమనించకుండా ఎపుడూ తమకు అన్నికావాలని కోరే వారిని



గూర్చి ఈ పద్యం.

చ. అతిథులుబాలురున్యువతు లార్జిత రాజులునల్లు రెప్పుడున్
స్థితిగతు లుందులేములును జింతనఁజేయక వారుఁగోరు ప
ద్ధతి యనుకూలలాభశుభదంబుల నాత్మఁదలంతురంద్రు యీ
శ్రుతివిహితంబువాక్యమును జూపెడు సర్వజగంబులందులన్. 53

మనము అడిగితే అడిగినవి ఇవ్వడానికి వారివద్ద వానికి తగిన స్థితిగతులు, స్తోమత, సమర్థతా, ఉన్నదా లేదా అని గమనించి అడగాలి కానీ,

ఇంటికి వచ్చిన అతిథులూ, ఇంట్లో వుండే చిన్న పిల్లలూ, యువతీజనం, మహారాజులు, మరియు అల్లుడు వీరు మాత్రం యెటువంటి సంకోచం లేకుండా, వారు కోరినవి కావాలని మంకుపట్టు పడతారు.

కావున లోకంలో ఈ విషయం గమనించి వారి విషయంలో తగిన రీతిగా వ్యవహరించి విజయాలు పొందాలని వేదమార్గం నిర్దేశిస్తూవుంది. 'యీలోకంలో కూడ యిప్పటికీ పైనచెప్పిన వారు అలాగే వ్యవహరించడం' గమనిస్తూ వుంటాం.

*శ్లో॥ అతిథి ర్బాలకశ్చైవ - స్త్రీజనో నృపతిస్తథా,*
*ఏతే విత్తం న జానంతి - జామాతా చైవ పంచమః*

* * *

వైభవ సుఖాలూ, యశస్సంపదలూ, పొందాలంటే మార్గం ఏమిటో

ఈపద్యం చెప్పింది.

చ. చెడుగగుదేశమున్ గుజనస్నేహమురాజ్యముబాంధవంబునున్
ఐదతినిరాష్ట్రమున్విడువ, పావనసౌఖ్యములబ్బు దీని నె
వ్వఁడువిడఁజాలఁడో యతఁడు వైభవమున్ సుఖమున్ యశంబుశ్రీ
బడయఁగలేదు నిశ్చయము భావనఁజేయుడు సర్వమానవుల్. 54

ఏ జనుడయితే పాడయిన దేశాన్నీ, దుష్టుల స్నేహాన్నీ,రాజ్యాన్నీ బాంధవ్యాన్నీ, పడతినీ, రాష్ట్రాన్నీ విడువడో వాడు సౌఖ్యాన్ని పొందలేడు. విడిచినవాడు మంచి సుఖాన్ని పొందగలడు.

అలా విడువనివాడు వైభవాన్నీ, సుఖాన్నీ, యశస్సునూ, సంపదలనూ ఏనాటికీ పొందలేడు. ఈ విషయాన్ని సర్వజీవులూ భావనలో స్థిరం చేసుకొని ఆలోచనతో జీవించాలి.

*శ్లో॥ కుదేశం చ కుమిత్రం చ - కురాజ్యం చ కుబాంధవాన్*
*కుభార్యాం - చ కురాష్ట్రం చ - దూరతః పరివర్జయేత్.*

* * *

ఈపద్యం పురుషుల కంటే స్త్రీలు ఎలా రెట్టింపు శక్తి కలిగి వుంటారో చెప్పింది.

చ. పురుషులకంటె స్త్రీలకును భోజనమున్ ద్విగుణంబు; బుద్ధి శ్రీ
కరమగు నాల్గుభాగములుఁ గల్గెడు. సాహసమారుపాళ్లు; నం
తరమునకామమెన్మిది విధంబుల నెక్కుడు. వారిఁగెల్వ శ్రీ
హరికినిబ్రహ్మకున్ శివుని కైన నశేయము వైరమెంచినన్. 55

హరిహర బ్రహ్మాదులయినా స్త్రీలతో శత్రుత్వము పెంచు



కొన్నట్లయితే వారిని జయించుట అసాధ్యము. ఎందువలననగా వారు పురుషులకంటే రెట్టింపు భోజనము చేయగలరు. బుద్ధివైభవం పురుషులకంటే నాలుగురెట్లు అధికంగా వుండును. సాహసగుణం ఆరు రెట్లు అధికంగా వుండును. అందువలన పురుషుడు స్త్రీలను జయించుట అసాధ్యము. అందుకే ప్రతివాడూ కాంతదాసుడే అని ప్రసిద్ధిని పొందుచున్నాడు. కాంతాకనకములకు దాసుడు కానివాడు జగతిలో లేడని అనుభవజ్ఞులవచనం.

*శ్లో॥ స్త్రీణాం ద్విగుణ ఆహారో - బుద్ధిశ్చాపి చతుర్గుణామ్,*
*సాహసం షడ్గుణం చైవ - కామోఽష్టగుణ ఉచ్యతే.*

* * *

*ఈపద్యంలో ఎవరిపాపాలు ఎవరికి సంక్రమిస్తాయో వివరిస్తుంది.*

చ. ప్రజలొనరించుపాపములుఁ బాలనభూపతినందు; నాతఁడు
న్నిజముగఁ జేయుపాపములు నిల్చుఁ బురోహితునందుభార్యయున్
కుజగుణియైన బాపమొనఁగూడును భర్తకు, శిష్యపాపము
న్నజసముఁడైన దేశికున కంటకమానదు నిశ్చయంబుగన్ 56

ప్రజలు చేసిన పాపాలు ప్రజాపాలన చేస్తున్న రాజుకు వస్తాయి. రాజు చేసిన పాపాలు పురోహితునకు చుట్టుకుంటాయి. భార్య చేసిన పాపాలు భర్తకు వస్తాయి. శిష్యుడు చేసిన పాపాలు బ్రహ్మదేవునితో సమానుడయిన గురువుగారయిన సరే ఆ గురువుగారికే శిష్యుడు చేసిన పాపాలు చుట్టుముడతాయి.

కావున రాజులు, పురోహితులూ, భర్తలూ, గురువులూ, వారికి

సంబంధించిన ఆయా విషయాలలో జాగ్రత్తలు పడుతూ వుండాలి.

శ్లో॥ రాజా రాష్ట్రకృతం పాపం - రాజ పాపం పురోహితః
భర్తా చ స్త్రీకృతం పాపం - శిష్యపాపం గురుర్వ్రజేత్.

* * *

గుణశాలుర యందవమానము జరుగుటకు తప్పని పరిస్థితులేమిటో ఈ పద్యం చెబుతూ వుంది.

ఉ. గీతమువాద్యమున్ సభను ఖేలనముల్నొనరించువేళ యు
ద్ధాతురతన్ విపక్షకరమందునంజిక్కినవేళ భుక్తసం
ప్రీతివహించువేళ నిజ పీడితవాదమువేళ సిగ్గునన్
జాతురిఁజూపకున్న గుణశాలురయందవమానమబ్బెడున్. 57

ఆయా సంగీత సభలలో, ఆటలలో, పాటలలో ఆయా వాయిద్యాల వాదనల పోటీలలో, యుద్ధరంగంలో శత్రువులకు చిక్కిన వేళల్లో, భోజనం చేసే విషయంలో తనకు బాధ కలుగుచున్న సమయంలో సిగ్గుపడితే తగిన చాతుర్యం చూపకపోతే గుణశాలురయిన బుద్ధిమంతుల ముందఋ అవమానం తప్పని సరిగా కల్గుతుంది. సభల్లో చాతుర్యం తప్పనిసరిగా వుండవలసిందే. అలాగే భోజన విషయంలో నిస్సిగ్గుగా వుంటే కడుపు నిండగలదు. శత్రువులకు చిక్కినపుడు చాతుర్యం లేకపోతే పీడనం తప్పదు. ఆటల్లో తగిన చాతుర్యం లేకపోవడం వలన, సిగ్గుపడడం వలన విజయం వరించదు.

శ్లో॥ గీతే వాద్యే తథా వృత్తే - సంగ్రామే రిపుసంకటే,
ఆహారే వ్యవహారే చ - త్యక్తలజ్జ స్సుఖీ భవేత్.



* * *

ఈ పద్యం ఆయా గొప్పతనాలు లేకపోయినా ఎలా ప్రసిద్ధిని పొందుతారో చెప్పింది.

ఉ. కోకిలకున్ స్వరంబుఁ గడు కోమలరూపము స్త్రీజనాళికిన్
శ్రీకరరూపమై వినుతిఁ జేయగ నొప్పుపతివ్రతత్వమున్
లోకమునందరూపికిని రూఢిగవిద్య స్వరూపమయ్యెడిన్;
బ్రాకటరూపమైదగు తపస్వికిఁజూడఁగ శాంతమిమ్మహిన్. 58

కోయిలకు దాని సుస్వర పంచమనాదమే మనోజ్ఞమయిన రూపసౌందర్యమయి ప్రకాశించును. స్త్రీజనాలకు పతివ్రతా ధర్మమే మిక్కిలి సౌందర్యమై భాసిల్లును. అరూపికి సురూపము విద్యానిధిత్వమే. తపస్వికి రూపము తగిన శాంతగుణమే. ఇలా రూపసౌందర్యంలేని వారయినా వీరంతా ఆయా విశేష గుణాలవలన గుణసౌందర్య వంతులయి భాసిస్తూ వుంటారు.

శ్లో॥ కోకిలానాం స్వరో రూపం - పాతివ్రత్యం తు యోషితామ్,
విద్యా రూపం విరూపాణాం - క్షమా రూపం తపస్వినామ్.

* * *

ఈ పద్యం శుభాలను పొందే విషయాన్ని చెప్పింది.

ఉ. దైవమధీనమున్ జగము దైవము మంత్రమధీనమైదగున్
పావనమైనమంత్రమును బ్రాహ్మణు నాత్మకధీనమైదగున్
సేవితుఁ దట్టిబ్రాహ్మణుఁడుఁ జింతితదైవము వానిపాదరా
జీవములందఋ న్వినుతిఁ జేయఁగ సర్వశుభంబులబ్బెడున్. 59

ఈ జగమంతా దైవానికి అధీనమయి వుంది. దైవము మంత్రాధీనమై

వున్నాడు. మంత్రము బ్రాహ్మణాధీనమయి వుంది. కావున బ్రాహ్మణుడు తప్పక పూజింపతగిన వాడై వున్నాడు. ఆ బ్రాహ్మణుని పాదపద్మారాధనం, ఆ బ్రాహ్మణుని ప్రశంస చేసిన వారు సర్వశుభాలను పొందగలరు. ఈ పద్యం మూలశ్లోకాన్ని అనుసరించలేదు. మూలంలో భక్తినిగూర్చి ఇక్కడ బ్రాహ్మణుని గూర్చి వుంది.

*శ్లో॥ దైవాధీనం జగత్సర్వం భక్త్యధీనం తు దైవతమ్,*
*తద్భక్తి రుత్తమాధీనా ఉత్తమో మమ దేవతా.*

* * *

*ఈ పద్యం పరోపకారుల స్వభావం ఎటువంటిదో వివరించింది.*

చ. నదులనుగల్గునీరును జనంబులకున్దగుఁ దాముఁద్రావవిం
పొదవఫలానిందినవుయుర్విరుహంబులు నన్యప్రీతి కి
న్నొదవెడుమేఘమున్ గురియుచుందుజలంబునఁ బండుపంట తా
ముఁదినవు నట్లెలోకమున పుణ్యులొనర్తు పరోపకారముల్. 60

జీవనదులు, తమనీటిని తాము త్రాగుట యనునదిలేదు. ఆయా వృక్షములు తమ ఫలసంతతిని తాము స్వీకరించుటలేదు. మేఘములు తమ వర్ష జలాన్ని తాము స్వీకరించుటలేదు. అవన్నీ నదులు, వృక్షములు, మేఘములు, వానికున్న వనరులన్నీ పరులకు సమర్పించుటకేగాని స్వార్థానికి మాత్రముకాదు. అలాగే పుణ్యాత్ములు పరోపకారమునకే తమ జీవనం కొనసాగిస్తారు.

*శ్లో॥ పిబంతి నద్య స్స్వయమేవ నాంభః*



*ఖాదంతి న స్వాదుఫలాని వృక్షాః*
*పయోధరా స్సస్య మదంతి నైవ*
*పరోపకారాయ సతాం విభూతిః*

* * *

*ఈ పద్యం విషస్వభావులను గూర్చి చెప్పింది.*

ఉ. తేలువిషంబు కొండెకొనఁ దేలును శీర్షమునందు నీగకున్
దేలువిషంబు పామునకుఁ దీయకనుండువిషంబు కోరలన్
గూళులకన్నియంగములకున్విషముండు నటంచుఁబల్క నా
ర్యాళులమాటలన్ని నిజ మటంచుఁదలంచుట యోగ్యమైదగున్. 61

తేలునకు విషము కొండెకొనలో, ఈగకు తలలో, పామునకు శీర్షమునందలి కోరలలో వుండును. కుత్సితులకు మాత్రం తలతోక అనకుండా పాదమునుండి తలవరకు విషముండును. ఈ పెద్దలమాట మనసులో పెట్టుకొని దుష్టుల బారి నుండి ఎవరెంతటివారో అని గ్రహించి తగిన రీతిగా రక్షణను పొందుతూ జాగ్రతపడాలి.

*శ్లో॥ వృశ్చికస్య విషం పుచ్ఛం - మక్షికస్య విషం శిరః*
*తక్షకస్య విషం దంష్ట్రా - సర్వాంగం దుర్జనే విషమ్.*

* * *

*కావ్యాలలో వున్న విద్యాధనం ఉదారుని దగ్గఱ అప్పుగా తీసుకొన్న మిక్కిలి రొక్కం ఉత్తమ రీతి సౌఖ్యాన్ని ఇవ్వలేదు అని తెలిపే పద్యం*

ఉ. పొత్తమునందునుండు పరిపూరణవిద్య సపండితాలి సం

వున్నాడు. మంత్రము బ్రాహ్మణాధీనమయి వుంది. కావున బ్రాహ్మణుడు తప్పక పూజింపతగిన వాడై వున్నాడు. ఆ బ్రాహ్మణుని పాదపద్మారాధనం, ఆ బ్రాహ్మణుని ప్రశంస చేసిన వారు సర్వశుభాలను పొందగలరు. ఈ పద్యం మూలశ్లోకాన్ని అనుసరించలేదు. మూలంలో భక్తినిగూర్చి ఇక్కడ బ్రాహ్మణుని గూర్చి వుంది.

*శ్లో॥ దైవాధీనం జగత్సర్వం భక్త్యధీనం తు దైవతమ్,*
*తద్భక్తి రుత్తమాధీనా ఉత్తమో మమ దేవతా.*

* * *

*ఈ పద్యం పరోపకారుల స్వభావం ఎటువంటిదో వివరించింది.*

చ. నదులనుగల్గునీరును జనంబులకున్దగుఁ దాముఁద్రావవిం
పొదవఫలానిందినవుయుర్విరుహంబులు నన్యప్రీతి కి
న్నొదవెదుమేఘమున్ గురియుచుందుజలంబునఁ బందుపంట తా
ముఁదినవు నట్లెలోకమున పుణ్యులొనర్తు పరోపకారముల్. 60

జీవనదులు, తమనీటిని తాము త్రాగుట యనునదిలేదు. ఆయా వృక్షములు తమ ఫలసంతతిని తాము స్వీకరించుటలేదు. మేఘములు తమ వర్ష జలాన్ని తాము స్వీకరించుటలేదు. అవన్నీ నదులు, వృక్షములు, మేఘములు, వానికున్న వనరులన్నీ పరులకు సమర్పించుటకేగాని స్వార్థానికి మాత్రముకాదు. అలాగే పుణ్యాత్ములు పరోపకారమునకే తమ జీవనం కొనసాగిస్తారు.

*శ్లో॥ పిబంతి నద్య స్స్వయమేవ నాంభః*



*ఖాదంతి న స్వాదుఫలాని వృక్షాః*
*పయోధరా స్సస్య మదంతి నైవ*
*పరోపకారాయ సతాం విభూతిః*

* * *

*ఈ పద్యం విషస్వభావులను గూర్చి చెప్పింది.*

ఉ. తేలువిషంబు కొండెకొనఁ దేలును శీర్షమునందు నీగకున్
దేలువిషంబు పామునకుఁ దీయకనుండువిషంబు కోరలన్
గూళులకన్నియంగములకున్విషముందు నటంచుఁబల్క నా
ర్యాళులమాటలన్ని నిజ మటంచుఁదలంచుట యోగ్యమైదగున్. 61

తేలునకు విషము కొండెకొనలో, ఈగకు తలలో, పామునకు శీర్షమునందలి కోరలలో వుండును. కుత్సితులకు మాత్రం తలతోక అనకుండా పాదమునుండి తలవరకు విషముండును. ఈ పెద్దలమాట మనసులో పెట్టుకొని దుష్టుల బారి నుండి ఎవరెంతటివారో అని గ్రహించి తగిన రీతిగా రక్షణను పొందుతూ జాగ్రతపడాలి.

*శ్లో॥ వృశ్చికస్య విషం పుచ్ఛం - మక్షికస్య విషం శిరః*
*తక్షకస్య విషం దంష్ట్రా - సర్వాంగం దుర్జనే విషమ్.*

* * *

*కావ్యాలలో వున్న విద్యాధనం ఉదారుని దగ్గఱ అప్పుగా తీసుకొన్న మిక్కిలి రొక్కం ఉత్తమ రీతి సౌఖ్యాన్ని ఇవ్వలేదు అని తెలిపే పద్యం*

ఉ. పొత్తమునందునుండు పరిపూరణవిద్య సపండితాళి సం

పత్తినిఁగూర్చ నెట్లగును పాఠముఁగామినుదారముండినన్
బొత్తుగనప్పునిచ్చు ధన పుంజములాపదమాన్పి కార్యమం
దుత్తమరీతిసౌఖ్యమగు యోగ్యతఁబొందగఁ జేయనెట్లగున్. 62

పుస్తకంలో వున్న పరిపూర్ణ విద్యాధనం పఠన పాఠన క్రియలచే అధ్యయనం చేసి నేర్చుకున్న అతడు పండితులలో పండితుడుగ గుర్తింపబడలేదు. అందుకే పుస్తకంలో విద్యమస్తకంలో చేరినప్పుడే ఆ విద్య అతనిని పండితునిగ చేస్తుంది.

అలాగే అప్పుగా ఎంతో ధనాన్ని ఉదారంగా ఇస్తున్నాడని తీసుకొని ఆఅప్పుతో పప్పుకూడు తింటే వాడు భవిష్యత్తులో ఉత్తమ రీతి సౌఖ్యాన్ని పొందలేడు. అప్పుగా తీసుకొన్న రొక్కం కట్టలేక వాడి బ్రతుకంతా దుఃఖమయం అవుతుంది.

అందుకే అప్పుగా తీసుకున్న ధనంతో వాడు శ్రీమంతుడు కాలేడు. అలాగే ఆ పుస్తకాలు వాడి వద్ద వున్నంత మాత్రాన వాడు పండితుడు కాదు.

నేర్చిన చదువు వల్ల, సంపాదించిన ధనం వల్ల, విద్యావంతుడూ, శ్రీమంతుడూ అవుతాడు.

*శ్లో॥ పుస్తకేషు చ యా విద్యా - పరహస్తేషు యద్ధనమ్,*
*సమయే తు పరిప్రాప్తే - నసావిద్యా నతద్ధనమ్.*

* * *

*ఈ పద్యం విద్యయొక్క ఆధిక్యతను గూర్చి వివరించింది.*

ఉ. ఎంతసురూపమున్న తన కెంతటి యౌవనమున్న వంశమం



దెంతటియోగ్యమున్న పర మేగతిఁజూపెడు విద్యలేని వా
డంతట నల్పమానసము నందియ యోగ్యతఁబొందు నెట్లనన్
కాంతినిఁగల్గిమోదుగ సుగంధవిహీనత నందుచాద్పునన్. 63

ఎంత అందమున్నా, తనకెంతగా మెచ్చుకొనే యౌవన వయోఝరి వున్నా, మరింతగా చెప్పుకొనే వంశమర్యాద వున్నా పరమార్థాన్నీ మరియు జీవనగమనాన్నీ చక్కగా తీర్చిదిద్దే విద్యాసంపదలేని వ్యక్తి అల్పమనస్కుడై, అయోగ్యుడై, కాంతివున్నా పరిమళం తెలియని మోదుగ పుష్పం వలె గౌరవానికి దూరం కాగలడు. కావున అన్నీ వున్నా విద్యాగంధం లేకపోతే ఇహపరాలు రెండూ వాడు సాధించలేడు.

*శ్లో॥ రూపయౌవనసంపన్నాః - విశుద్ధకులసంభవాః,*
*విద్యాహీనా న శోభంతే - నిర్గంధా ఇవ కింశుకాః*

* * *

*ఈ పద్యం పూర్వజన్మపుణ్యాధిక్యతను గూర్చి వివరించింది.*

చ. అనుభవమాశ్రయించి పరమార్థపువిద్య మెలంగుచుండుక
ర్మనుగనిపెట్టి బుద్ధి తగుమార్గముఁజూపుచునుండు లక్ష్మియున్
బనికనుకూలలాభమగు భాగ్యమునిచ్చుచునుండు యేఫలం
బును దనపూర్వపుణ్యగతిఁ బూజ్యతనందగఁజేయు నెప్పుడున్. 64

వ్యక్తికి ఎంతటి తెలివి తేటలున్నా అతని అనుభవనైపుణ్యాన్ని అనుసరించి ఆ వ్యక్తిపూర్వజన్మలో సముపార్జించిన పుణ్యవిశేషాన్ని అనుసరించి విద్యయొక్క పరమార్థము అతనికి లభిస్తుంది.

ఎంత బుద్ధిమంతుడయినా అతను చేసే కర్మనిపుణతను

పత్తినిఁగూర్చ నెట్లగును పాతముఁగామినుదారముండినన్
బొత్తుగనప్పునిచ్చు ధన పుంజములాపదమాన్పి కార్యమం
దుత్తమరీతిసౌఖ్యమగు యోగ్యతఁబొందగఁ జేయనెట్లగున్. 62

పుస్తకంలో వున్న పరిపూర్ణ విద్యాధనం పఠన పాఠన క్రియలచే అధ్యయనం చేసి నేర్వకున్న అతడు పండితులలో పండితుడుగ గుర్తింపబడలేడు. అందుకే పుస్తకంలో విద్యమస్తకంలో చేరినప్పుడే ఆ విద్య అతనిని పండితునిగ చేస్తుంది.

అలాగే అప్పుగా ఎంతో ధనాన్ని ఉదారంగా ఇస్తున్నాడని తీసుకొని ఆఅప్పుతో పప్పుకూడు తింటే వాడు భవిష్యత్తులో ఉత్తమ రీతి సౌఖ్యాన్ని పొందలేడు. అప్పుగా తీసుకొన్న రొక్కం కట్టలేక వాడి బ్రతుకంతా దుఃఖమయం అవుతుంది.

అందుకే అప్పుగా తీసుకున్న ధనంతో వాడు శ్రీమంతుడ కాలేడు. అలాగే ఆ పుస్తకాలు వాడి వద్ద వున్నంత మాత్రాన వాడు పండితుడు కాదు.

నేర్చిన చదువు వల్ల, సంపాదించిన ధనం వల్ల, విద్యావంతుడూ, శ్రీమంతుడూ అవుతాడు.

*శ్లో॥ పుస్తకేషు చ యా విద్యా - పరహస్తేషు యద్ధనమ్,*
*సమయే తు పరిప్రాప్తే - నసావిద్యా నతద్ధనమ్.*

* * *

*ఈ పద్యం విద్యయొక్క అధిక్యతను గూర్చి వివరించింది.*

ఉ. ఎంతసురూపమున్న తన కెంతటి యౌవనమున్న వంశమం



దెంతటియోగ్యమున్న పర మేగతిఁజూపెడు విద్యలేని వా
డంతట నల్పమానసము నందియ యోగ్యతఁబొందు నెట్లనన్
కాంతినిఁగల్గిమోదుగ సుగంధవిహీనత నందుచాద్పునన్. 63

ఎంత అందమున్నా, తనకెంతగా మెచ్చుకొనే యౌవన వయోఝరి వున్నా, మరింతగా చెప్పుకొనే వంశమర్యాద వున్నా పరమార్థాన్నీ మరియు జీవనగమనాన్నీ చక్కగా తీర్చిదిద్దే విద్యాసంపదలేని వ్యక్తి అల్పమనస్కుడై, అయోగ్యుడై, కాంతివున్నా పరిమళం తెలియని మోదుగ పుష్పం వలె గౌరవానికి దూరం కాగలడు. కావున అన్నీ వున్నా విద్యాగంధం లేకపోతే ఇహపరాలు రెండూ వాడు సాధించలేడు.

*శ్లో॥ రూపయౌవనసంపన్నాః - విశుద్ధకులసంభవాః,*
*విద్యాహీనా న శోభంతే - నిర్గంధా ఇవ కింశుకాః*

* * *

*ఈ పద్యం పూర్వజన్మపుణ్యాధిక్యతను గూర్చి వివరించింది.*

చ. అనుభవమాశ్రయించి పరమార్థపువిద్య మెలంగుచుండుక
ర్మనుగనిపెట్టి బుద్ధి తగుమార్గముఁజూపుచునుండు లక్ష్మియున్
బనికనుకూలలాభమగు భాగ్యమునిచ్చుచునుండు యేఫలం
బును దనపూర్వపుణ్యగతిఁ బూజ్యతనందగఁజేయు నెప్పుడున్. 64

వ్యక్తికి ఎంతటి తెలివి తేటలున్నా అతని అనుభవనైపుణ్యాన్ని అనుసరించి ఆ వ్యక్తిపూర్వజన్మలో సముపార్జించిన పుణ్యవిశేషాన్ని అనుసరించి విద్యయొక్క పరమార్థము అతనికి లభిస్తుంది.

ఎంత బుద్ధిమంతుడయినా అతను చేసే కర్మనిపుణతను

అనుసరించి మరియు పూర్వజన్మ సుకృతమునను సరించి ఆ బుద్ధివైభవం అతనికి పరమార్థాన్ని కలుగజేస్తుంది. సంపదలు కూడ అతను చేసే పనికనుకూలంగా పూర్వజన్మ సుకృతఫలంగా భాగ్యవంతుణ్ణి చేస్తుంది. ఇలా ఎప్పుడయినా సరే వారి వారి గొప్పతనాలతో కలసి ఏ ఫలమయినా పూర్వజన్మ సుకృతానన్నుసరించి వారిని విజేతలు చేస్తుంది.

*శ్లో॥ అభ్యాసానుసరీ విద్యా - బుద్ధిః కర్మానుసారిణీ,*
*ఉద్యోగసారిణీ లక్ష్మీః - ఫలం భాగ్యానుసారి చ.*

* * *

ఈ పద్యం ఎవరెవరికి యౌవనం ఏదో వివరించింది.

ఉ. భూరుహరాజి యౌవనముఁబొందువసంతమునందు ద్రవ్యమే
పూరుషులందు యౌవనముఁ బుట్టఁగఁజేయును స్త్రీలకాత్మలోఁ
గోరినభోగభాగ్యములుఁ గూడుటె యౌవనమంద్రు విద్యయా
దారము పండితాళికిని దాల్చెడు యౌవనమద్భుతంబుగన్. 65

జీవులలో యౌవనం మరువలేనిది. మరవురానిది. మధురమయినది మరియు కాదనరానిది. అయితే ఎవరెవరికి యౌవనం ఎప్పుడు ఎలా వుంటుందో పరిశీలిస్తే – వృక్షసమూహానికి యౌవనం వసంతంలో వుంటుంది. పురుషులకు ద్రవ్యమే యౌవనము. తమ ఆత్మలో కోరుకున్న భోగభాగ్యములు అన్నీ లభిస్తే స్త్రీలకు అదియౌవనమవుతుంది.

పండితాళికది ఆయా విద్యలన్నీ పట్టుబడి కరతలామలకము



లయితే వారికదే యౌవనము. ఇలా వయసులోనేకాదు ఆయా వేళల్లో కూడ యౌవనాలు విరితోటలా విరిసి పరిమళాలు వెదజల్లుతాయి.

*శ్లో॥ వసంతయౌవనా వృక్షాః - పురుషా ధనయౌవనాః,*
*సౌభాగ్యయౌవనా నార్యో - యువానో విద్యయా బుధాః*

* * *

ఈ పద్యం ద్రవ్యం లేకపోతే యౌవనమున్నా నిష్ప్రయోజనంగానే వుంటుందని చెప్పింది

ఉ. వారిధరంబులబ్ధిపయి వారకవర్షముఁగుర్యునట్లు నా
హారముఁగొన్న వానికిని యన్నముఁబెట్టిన భంగిలేక నా
దారతద్రవ్యవంతునకు దాన మొసంగినరీతి భూమిలో
నారయద్రవ్యహీనునకు యౌవనముండి ఫలంబులేదిలన్. 66

ఈ జగతిలో యౌవనముకంటే కూడ ధనమే గొప్పది. ఆ ధనం లేనపుడు మంచియౌవనమున్నా ఆ యౌవనం ఎటువంటి దవుతుందంటే-

మేఘాలు సారవంతమయిన భూమిలో వర్షించకుండా ఉప్పుసముద్రాల్లో వర్షిస్తే ఎలాగో అలా మరియు కడుపునిండా భోజనం చేసిన వానికి అన్నదానంచేస్తే ఎలాగో అలా మరియు బాగా ధనం కల ధనవంతునికి దానంచేస్తే ఎలాగో అలా నిష్ప్రయోజనమవుతుంది.

అందమయిన యౌవన మున్నప్పుడు ధనం కూడా కావలసినంత వుంటే వాని జీవితం సుఖమయమవుతుంది. ధనం లేకపోతే పైన చెప్పినట్లు నిష్ఫలమవుతుంది.

*శ్లో॥ వృథా వృష్టి స్సముద్రే చ - వృథా తృప్తే చ భోజనమ్,*
*వృథా ధనవతే దానం - దరిద్రే యౌవనం వృథా.*

* * *

*కలకాలమూ ప్రతివారూ పుణ్యకార్యములే జీవన పరమార్థంగా భావించి చేస్తూ వుండాలి.*

ఉ. తానుగతించిపోవునెడ ద్రవ్యమునింటనె మిత్రబంధు సం
తానమురుద్రభూమి కడదాకనె పుణ్యముపాప మాతని
న్మానకవెంటనంటి జను మార్గమువీడకఁబోవుఁగాన సు
జ్ఞానులు దీనిఁగాంచి కలకాలముఁ బుణ్యమొనర్పమేలగున్. 67

వ్యక్తి మరణిస్తే తాను సంపాదించిన ధనమంతా ఇంటిలోనే వుంటుంది. మిత్రులూ బంధువులూ వల్లకాటివరకు వస్తారు. కాని అతను చేసిన పుణ్యపాపాలు దేహందహించినా తన వెంబడినే కడదాకా అనుసరించి వుంటాయి. వచ్చే జన్మజన్మలకు అవే కారణమవుతాయి. కావున జ్ఞానులయినవారు ఈ విషయాన్ని గుర్తుపెట్టుకొని గొప్ప పుణ్యకార్యాలు చేసి పుణ్యాత్ములుగా ప్రసిద్ధిని పొందాలి. అదే జీవితంలో మేలైనది.

*శ్లో॥ అర్థా గృహే నివర్తంతే - శ్మశానే మిత్ర బాంధవాః*
*సుకృతం దుష్కృతం చైవ - గచ్ఛంత మనుగచ్ఛతః*

* * *

*ఆయా నీచపు పనులు చేసిన వారికి వేదాంగ విషయమయిన శిక్ష ఎటువంటిదో ఈ పద్యం చెప్పింది.*

ఉ. దొంగకు హింసదండనము తొత్తుకు దండనముండనంబగున్
యంగనదండనంబు శయనంబునఁజేర్పకనుంట భాషణా
లింగనమాని మౌనము వహించుట మిత్రునిదండనంబు వే
దాంగవిశేషధర్మమిది యారయమాన్యులుఁజేయఁగాఁదగున్. 68



దొంగతనం చేసినవానికి హింసయే తగిన దండనము. తిరుగుబోతుస్త్రీకి ముండనం చేయడమే తగిన దండన. తప్పుచేసిన అంగనకు తన భర్త శయనమందున దగ్గఱకు చేరదీయకుండుటయే తగిన దండన. మిత్రుడు తప్పుచేస్తే మాట్లాడటం మానివేయడం– మౌనం వహించడం, ఆలింగనం చేసుకోకుండా ఉండడం ఇవి దండనలు. కనుక వివేకవంతులు ఈ విషయాన్ని గమనించి తగిన రీతిలో మసలుకోవాలి.

*శ్లో॥ తస్కరస్య వధో దండో - దాసీదండస్తు ముండనమ్,*
*భార్యాదండః పృథక్శయ్యా - మిత్రదండ మభాషణమ్.*

* * *

*మామూలుగా మనకుండే శత్రువులు కొందరుంటారు. ఆశత్రువులు గాక విశేషమయిన శత్రువులను గూర్చి ఈ పద్యం చెప్పింది.*

ఉ. అప్పొనరించుతండ్రియును యన్యులఁబొందుచునుండు తల్లియున్
గొప్పగురూపయుక్త సతి కోమలవిద్య విహీనపుత్రుఁడున్
దప్పక శత్రులట్లు విదితంబుగఁ గన్పడుచుంటగాక వా
రెప్పుడు గౌరవోన్నతి వహింపరుజూడఁగ లోకమందునన్. 69

ఎప్పుడూ అప్పులు చేసి కుటుంబానికి కష్టనష్టాలు కల్గించే తండ్రి శత్రువే. పరులతో సంగమానికి బయలుదేరే కన్నతల్లి కూడా శత్రువే. మహాసౌందర్యంతో ప్రకాశించే రూపవతి అయిన భార్య కూడా పరమశత్రువులే. విద్యావిహీనుడయిన కుమారుడు కూడా శత్రువే. ఇలా వీరంతా శత్రువులుగ కన్పడుటయేకాదు వారెప్పుడూ గౌరవాన్ని

పొందడం కూడా వుండదు.

కావున లోకంలో సహజంగా కన్పడే ఈ విషయం గమనించి వివేకవంతులు తమ జీవితాన్ని తగినరీతిగా తీర్చి దిద్దుకోవాలి.

*శ్లో॥ పితా చ ఋణవాన్ శత్రు - ర్మాతా చ వ్యభిచారిణీ,*
*భార్యా రూపవతీ శత్రుః - పుత్ర శ్శత్రు రపణ్డితః*

* * *

*'స్త్రీ స్వాతంత్ర్యమర్హతి' అనే విషయాన్ని గూర్చి ఈ పద్యం చెప్పింది.*

చ. జనకుఁడు బాల్యమందుఁగడు సమ్మతి రక్షణఁజేయుచుండు యౌ
వనమున భర్తరక్షణమవారితరీతిని జేయుఁ బుత్రుఁడున్
గనికర మొప్పవార్ధకముఁ గల్గిన రక్షణఁ జేయుచుండు జీ
వనము స్వతంత్రమంగనకు వచ్చుటలేదిది నిశ్చయంబగున్. 70

స్త్రీలు యెల్లప్పుడూ సంరక్షింపవలసి వున్నవారే వారికి పూర్తిగా ఎపుడూ స్వాతంత్ర్యం–స్వేచ్ఛ ఉండవు. బాల్యంలో తండ్రిరక్షణ, యౌవనంలో భర్త సంరక్షణ, వార్ధక్యంలో పుత్రునివద్ద సంరక్షణ. ఇలా ప్రతిక్షణం స్త్రీలు మరొకరి సంరక్షణలో వుండవలసిందేతప్ప వారికి స్వతంత్రత లేదనుట నిశ్చయము. ఈ పూర్వాచారము ఈనాటి ఆధునిక కాలానికి విపరీతార్థం కలిగించినా విజ్ఞులు ప్రాచీన సంప్రదాయ ఆచారమే గొప్పదని వివరిస్తారు.

*శ్లో॥ పితా రక్షతి కౌమారే - భర్తా రక్షతి యౌవనే,*
*రక్షంతి వార్ధకే పుత్రా - న స్త్రీ స్వాతంత్ర్య మర్హతి.*



* * *

*ఎక్కడెక్కడికి వెళ్ళేటప్పుడు వట్టిచేతులతో వెళ్ళగూడదో ఈ పద్యం చెప్పింది.*

చ. క్రతువునుస్వగృహంబు గురు గర్భిణివృద్ధుని దైవబాల శ్రీ
యుతుఁడగు రాజుక్షేత్రముల నొప్పుగఁజూడఁగఁబోవునప్డు పూ
జితమతు లుత్తచేతులను జేరరు పువ్వులుఁబండులాది రా
జితశుభవస్తుసంఘమును జేకొన కెప్పుడుగాని యిమ్మహిన్. 71

యజ్ఞయాగాది క్రతువులు చూచుటకు వెళ్ళేటప్పుడూ, పొరుగూరి నుండి తన స్వగృహానికి వెళ్ళేటప్పుడూ, గురువులవద్దకు, గర్భిణీ స్త్రీల వద్దకూ, దేవాలయాల్లోని దేవుని వద్దకూ, చిన్న పిల్లల వద్దకూ, మహారాజుగారి వద్దకూ, భార్యవద్దకూ వెళ్ళేటప్పుడు వట్టిచేతులతో వెళ్ళకూడదు. పూలో, పండ్లో, కానుకలో తీసుకొని వెళ్ళాలి. ఇది పెద్దలు చెప్పిన ధర్మపద్ధతి.

*శ్లో॥ అగ్నిహోత్రం గృహక్షేత్రే - గర్భిణీం వృద్ధబాలకౌ,*
*రిక్తహస్తేన నోపేయా - ద్రాజానం దైవతం గురుమ్.*

* * *

*కొన్నింటి స్వరూప స్వభావాలు ఈ పద్యం చెప్పింది.*

చ. దురితుఁడుమంచిమాటలకుఁదోడ్పడకాగ్రహమున్వహించు బం
ధురమగు తీపివస్తువులతో నభివృద్ధివహించు శ్లేష్మమున్
సరసతమర్ధనంబునను సంభవమందును సాధువృత్తి నీ
ధరకటువస్తుసంచయము తాపముమాపు తదీయవ్యాధినిన్. 72

దుర్మార్గునకు మంచి మాటలు ఆగ్రహాన్ని తెప్పిస్తాయి. ఎప్పుడూ తీయని వస్తువులు తింటుంటే 'శ్లేష్మము' కఫము శరీరంలో పెరుగుతుంది. కోరికలను అదుపులో వుంచుకుంటేనే సాధువృత్తి కల్గుతుంది. ఔషధాలు చేదుగా ఉంటేనే వ్యాధులను మర్దిస్తాయి.

మంచిమాటలు వినడానికి సహకరించకుండా, వినడంలో ఎవడైతే ఆగ్రహాన్ని పొందుతుంటాడో వాడు దుర్మార్గుడుగా, పాపాత్ముడుగా, గుర్తించవచ్చు. మందుచేదుగా వుంటేనే రోగం తగ్గుతుంది.

*శ్లో॥ అహిూ ప్రకృతిసాదృశ్యం - శ్లేష్మణో దుర్జనస్య చ,*
*మధురైః కోప మాయాతః కటుకై రుపశామ్యతః*

* * *

*ఈ పద్యం కన్నతండ్రే తండ్రికాదు – ఇంకా ఒక నలుగురు*
*తండ్రులతోసమానమయినవారు వున్నారని చెప్పింది.*

చ. కదుపునగన్న వాడు. వటు కర్మమొనర్చినవాడు, విద్య యు
న్నుడివినవాడు, భోజనమునున్నిడువాడు, భయంబుమాన్పి శ్రీ
నిడఁగలవారలైదుగురు నెప్పటికైనను దండ్రులంచు నీ
పుడిమినిగొల్చుచుండగల పుణ్యులకబ్బుఁజిరాయురోన్నతుల్. 73

కడుపున కన్నవాడు, వడుగు చేయించినవాడు, విద్యలు బోధించినవాడు, అన్నముపెట్టినవాడు, భయాన్ని పోగొట్టి సంపదలు



ఇచ్చినవాడూ, ఈ అయిదుగురూ తండ్రులని భావించి వారికి పూజ్యగౌరవాదులు చేయువారు. అభ్యుదయ పరంపరలతో వృద్ధి పొందుతారు.

*శ్లో॥ జనితా చోపనేతా చ - యేన విద్యోపదిశ్యతే*
*అన్నదాతా భయత్రాతా - పంచైతే పితరః స్మృతాః*

* * *

*అశ్వమేధ యాగము వలన వచ్చే పుణ్యమెంతటిదో ఈ పనులు చేసినా అంతటి*
*పుణ్యం వస్తుందని తెలిపే పద్యం.*

ఉ. బీదకు దానమిచ్చుటయుఁ బ్రీతినిజీర్ణపు లింగపూజ స
మ్మోదమొనర్పఁజేయుటయు ముఖ్యులులేని శవంబుఁగాల్చి క
ర్మాదు లమర్చియుంచుటయు మానితమైదగు నశ్వమేధ సం
పాదితయజ్ఞమందుఁగల పావనపుణ్యము లభ్యమౌగదా! 74

నిరుపేదకు తగిన దానం చేసినా, జీర్ణమై శిథిలమయిన శివాలయాన్ని ఉద్ధరించి దానిలోని శివలింగానికి పూజచేసినా, అనాథశవానికి ప్రేత సంస్కారాలు కావించినా, ఇవన్నీ అశ్వమేధయాగం చేసి సంపాదించిన పవిత్ర పుణ్యంతో సమానమయిన పుణ్యాన్ని లభింపచేస్తాయని తెలియాలి.

*శ్లో॥ దరిద్రాయ కృతం దానం - శూన్యలింగస్య పూజనమ్,*
*అనాథ ప్రేతసంస్కారం - అశ్వమేధసమం విదుః*

* * *

*పూర్వజన్మపుణ్యాం వలన స్వతస్సిద్ధంగా పుట్టుకతో వచ్చే గుణాలను గూర్చి ఈపద్యం చెప్పింది.*

ఉ. దానగుణంబు మంచిసుధ ధారలనొల్కెడి భాషణంబు శ్రీ
మానితధైర్యమున్ సమయ మార్గమెఱుంగు దయావిశేష సు
జ్ఞానము పూర్వజన్మ ఫల కల్పితపుణ్యముఁగాక యన్యులన్
దానొకవేళఁజేరి విదితంబుగ నేర్చుటఁగాదు యేరికిన్. 75

దాతృత్వమూ ప్రియవక్తృత్వమూ ధైర్యం, దయ, ఈనాలుగు గుణాలు అంటే – సుధలు చిందే అమృత ప్రియములయిన మాటలూ, ఆయా సమస్యలను యెదుర్కొని ముందుకు దూసుకొని వెళ్ళగల గొప్పధైర్యమూ, దానగుణం, దయాగుణంతో కూడిన సువిజ్ఞానమూ ఇవన్నీ ఇతరులవద్ద నేర్చుకుంటే వచ్చేవికావు. అవన్నీ ఆజీవి పుట్టుకతోనే పూర్వజన్మ పుణ్యఫలంగా వస్తాయని తెలియాలి.

*శ్లో॥ దాతృత్వం ప్రియవక్తృత్వం - ధీరత్వ ముచితజ్ఞతా,*
*అభ్యాసేన న లభ్యంతే - చత్వార స్సహజా గుణాః*

* * *.

*ఏయే ఫలాలు ఎపుడెపుడు స్వీకరించాలో తెలిపే పద్యం.*

చ. ఉదయమునందు నామలక యొప్పును భోజనమైనపిమ్మటన్
బదరిఫలంబుయుక్తమగు బాగుకపిత్థఫలంబు సర్వదా
కదళిఫలం బొకప్పుడును గాదుభుజింపగ పథ్యరీతి యం
చిదిగని యీవిధంబున నటించుట శ్రేయముసర్వకాలమున్. 76



ఉదయకాలంలో ఉసిరిక కాయ– భోజనానంతరం రేగుపండు, మరియు వెలగపండు స్వీకరించుట మంచిది. కదళీఫలం, అరటిపండు ఎపుడయినా సరే తినగూడదు.

*శ్లో॥ అభుక్త్వాఽ మలకం పథ్యం - భుక్త్వా తు బదరీఫలమ్,*
*కపిత్థం సర్వదా పథ్యం - కదళీ న కదాచన.*

* * *

*వీరిదగ్గఱ వసించడం పాముదగ్గర నివాసం చేయడమే.*

ఉ. క్రూరగుణంబులుండగల కోమలిభార్యగనుంట నమ్మకా
ధారముఁజూపి ప్రాణభయదంబునుగూర్చెడు మిత్రుఁడుంట సం
పూరణగర్వశోభితముఁ బొందిన సేవకుఁడుంట పాములున్
జేరినయింటవాసమును జేయుట మృత్యువుదప్ప దేటికిన్. 77

క్రూరమయిన గుణాలుగల అందమయిన భార్యతో కాపురం చేయడం, నమ్మక ద్రోహం చేస్తూ ఆధారాలతో ప్రాణభయాన్ని కల్గించే మిత్రునితో స్నేహంచేయడం, మహాగర్వంతో చెప్పినపని ఏమాత్రం చేయని సేవకుడు కలిగి వుండడం, పాములు చేరిన యింట్లో నివాసం చేయడం ఇవన్నీ మృత్యువును కోరి తెచ్చుకోవడమే. వారికి మృత్యువు తప్పక కల్గును.

*శ్లో॥ దుష్టా భార్యా శఠో మిత్రం - భృత్యోఽ హం కారసంయుతః*
*ససర్పే చ గృహే వాసో - మృత్యు రేవ న సంశయః*

* * *

ఈపద్యం ఎటువంటి పట్టణంలో నివాసం చేయగూడదో చెబుతూ వుంది.

చ. పరువును బ్రేమయున్ దగిన బంధులు విద్యధనంబు సర్వ శ్రీ
కరమిదిలేని దేశమునఁ గాపురముండఁగరాదు దానిచే
నిరతమునాపదల్గలుగు – నిర్మలమానసులైన వారలా
పురిఁగదు శీఘ్రమేవిడచి – బోవుట యుత్తమమన్యభూమికిన్. 78

నిర్మల మనస్కులు నివాసాన్ని కోరేవేళ ఆ ప్రాంతంలో పరువు, పేరు ప్రఖ్యాతులు కలిగిన ప్రేమించే బంధు జనులు, సరయిన విద్యావసతులు, ధనసంపాదన మార్గములు ఇవన్నీ వనరులు చక్కగా వున్న దేశాన్ని ఎన్నిక చేయాలి. అలాకాక ఎక్కడ బడితే అక్కడ జీవనం చేయడానికి పూనుకుంటే చాలా అవస్థలు పడవలసి వస్తుంది. ఆవసతులులేని వూరును నివాసానికి ఎన్నుకోగూడదు. ఒకవేళ ఉన్నవని భావించి తరువాత లేవని తెలిస్తే వెంటనే ఆ దేశాన్ని విడిచిపెట్టాలి.

శ్లో॥ యస్మిన్ దేశే న సమ్మానో - న ప్రీతి ర్నచ బాంధవాః
న విద్యా నాఽస్తి ధనికో - న తత్ర దివసం వసేత్.

* * *

కొన్ని విషయాలకు వేరే సాక్షులు అక్కఱలేదని తెలిపే పద్యం.

ఉ. వేదమెఱిఁగినందులకు వీడక నగ్నిని బూజఁజేసి స
మ్మోదమునందుటే ధనము పొందుగనుండిన దానధర్మ సం
పాదనలందుటే తగిన భార్యయుఁగల్గిన కామసౌఖ్య భో
గాదులసంతతిన్ బడసి హాయిగనుండుటె శాస్త్రముల్ సదా
గాదిలినేర్చినందులకుఁ గా కడుశీలతనుంట సాక్షియౌ. 79



వేదం తెలిసిన సద్బ్రాహ్మణుడీతడని చెప్పడానికి సాక్ష్యం ఆతడు నిరంతరం అగ్నిదేవుని ఆరాధించడమే. దాని వలన ఆనందంగా జీవించడమే.

చక్కని దానధర్మాలు చేయడమే సాక్ష్యం అతడు ధనవంతుడని చెప్పడానికి, తగిన భార్య కలిగిన వాడనడానికి సాక్ష్యం కామ సౌఖ్యభోగాలలో తేలియాడుతూ చక్కని సంతానం కల్గి వుండడమే. శాస్త్ర జ్ఞానం కల్గిన వాడనడానికి సాక్ష్యం అతడు చల్లని ప్రశాంత జీవనం గడపడమే. ఇవన్నీవేరే సాక్ష్యాధారాలతో పనిలేని విషయాలని తెలియాలి.

వేదవేత్తకావడం, దానధర్మాలు చేయడం, అనుకూలవతి యయిన భార్యతో కాపురం, ప్రశాంత జీవనం, వీటన్నింటికీ సాక్ష్యాలు నిరంతర అగ్నికార్యం, ధనవంతుడని పిలువబడటం, భోగిగా గుర్తింపు- శాస్త్ర విజ్ఞానం కల్గివుండడమని గ్రహించాలి.

శ్లో॥ అగ్నిహోత్రఫలా వేదాః - దత్తభుక్తఫలం ధనమ్,
రతిపుత్రఫలా దారాః - శీలవృత్తఫలం శ్రుతమ్.

* * *

ఈ పద్యంలో ఎవరెవరు ఎక్కడెక్కడ పూజింపబడతారో చెప్పింది.

చ. తన గృహమందు మూర్ఖుఁడును తత్పురిద్రవ్యనిధుండు రాజుపా
లనగల దేశమందు నుతులంగను విద్య నెఱింగినట్టి యా
ఘనుఁడు సమస్తరాష్ట్రములఁ గల్గినపుణ్యులచేతఁ పూజఁగై
కొనఁగలవాడటంచు బుధ కుంజరు లాగమరీతిఁబల్కెడున్. 80

మూర్ఖుడు తన గృహంలో మాత్రమే పూజలందుకుంటాడు.

డబ్బు గలవాడు తన ఊరిలో పూజింపబడతాడు. రాజు తన రాజ్యంలో పూజింపబడును. కాని విద్యలు నేర్చిన విద్యావేత్త దేశవిదేశాలలో అన్నిచోట్ల పూజింపబడును. కావున ప్రతివారు చదువులు నేర్చి అన్ని చోట్లా పూజలందుకోవాలి. ఇది ఆగమ పద్ధతి.

శ్లో॥ స్వగృహే పూజ్యతే మూర్ఖః - స్వగ్రామే పూజ్యతే ప్రభుః
స్వదేశే పూజ్యతే రాజా - విద్వాన్ సర్వత్ర పూజ్యతే.

* * *

*శ్రీహరితో సమానుడయినా, ఈ లక్షణాలు కలిగివుంటే దరిద్రుడుకాక తప్పదు.*

చ. మలినంపువస్త్రధారుణుని మాసినదంతములున్న వాని నా
కలిఁగదుఁదిండి వాని బహు కష్టపుమాటలుఁ బల్కువాని మే
నలయక రాత్రియుంబవలు నారయ నిద్రనుబొందువాని శ్రీ
దొలగుటనిశ్చయంబు హరితోసముఁడైనను యాధరాతలిన్. 81

మురికి వస్త్రాలు ధరించడం, పళ్లు తోముకోకుండా పాచిపళ్లతో ఉండడం, ఆకలి ఉడుగని కడుపుకల్గి ఎప్పుడూ తింటూ వుండడం, బహుకష్టపు మాటలు మాట్లాడటం, శరీరం తెలియకుండా పగలూ రాత్రి ఘోరంగా గుర్రుపెడ్తూ నిద్రపోవడం, ఈ అవలక్షణాలు కలవారు ఎంత శ్రీమంతులయినా వారి వద్దవున్న సంపద నశించుట తప్పక జరుగును. వారు దరిద్రులగుదురు. ఈ భూమిలో ఇది ఋజువయిన విషయమని తెలియాలి.

శ్లో॥ కుచేలినం దంత మలాపహారిణం
బహ్వాశినం నిష్ఠురవాక్యభాషిణమ్,



సూర్యోదయే చాస్తమయే చ శాయినం
విముంచతి శ్రీరపి చక్రపాణినమ్.

* * *

*ఈ పద్యం ఎప్పుడయినా మోసం జరుగుతుందనే*
*కొన్ని విషయాలను గూర్చి చెప్పింది.*

ఉ. కొమ్ములు దీర్ఘమైయెసగు కోడెను లజ్జత్యజించు ముండమో
పమ్మను విద్యయుంగలిగి యాత్మనెఱుంగని యట్టివానినిన్
సమ్మతిఁదూరమందు విడజాలనివారల కెప్పుడైన మో
సమ్ముఘటించుఁ దప్పదిది సత్యమునీతి నెఱుంగఁగోరినన్. 82

కొమ్ములు పొడవుగా వున్న కోడె - సిగ్గువదలిన ముండమోపమ్మ, చదువువున్నా తనంటే ఏమిటో తెలియని, ఆత్మజ్ఞానం లేనివాడూ, ఈ ముగ్గురుని దూరంగా విడిచిపెట్టకపోతే వారి వలన ఎప్పుడయినా హాని, మోసం జరుగుతుందని గ్రహించాలి. ఇది సత్యము.

శ్లో॥ దీర్ఘశృంగ మనడ్వాహం - నిర్లజ్జాం విధవాస్త్రియమ్
దుష్ట ముక్షరసంయుక్తం - దూరతః పరివర్జయేత్.

* * *

*ఈపద్యం పాపం కలిగే ధూర్తుని విషయాలను గూర్చి చెప్పింది.*

చ. సరసిజ వైరియాననముం గదుఁజల్లని మాటలుమానసంబుక
త్తైరసరిధూర్త లక్షణముఁదెల్పెదునాతని నార్యులైన వే
గిరమునదూరమందు దొలఁగింపక మైత్రి వహించి రేని శ్రీ

కరముఁదొలంగు హానియగుఁ గల్మషమబ్బెడు నిశ్చయంబుగన్. 83

చందమామలాగా అందమయిన చూడచక్కనయిన ముఖం, చల్లని మాటలు, కత్తెరలాగా తెలియకుండా కత్తిరించే ముక్కలుచేసే కఠినమయిన మనస్సూ, ఇవన్నీ కలిగీ, ధూర్తుడుగా వ్యవహరించేవానికి దూరంగా ఉండకుండా వానితో స్నేహం చేస్తే శుభాలు దూరమవుతాయి. ప్రాణహాని మానహాని జరుగుతుంది. కాబట్టి అందంగా వున్నాడని ధూర్తుని ఆదరించకూడదు. అన్నీ అనర్థాలే వాటి వలన లభిస్తాయి. తస్మాత్ వానివలన జాగరూకులై వుండాలి.

శ్లో॥ ముఖం పద్మదళాకారం - వచశ్చందనశీతలమ్,
హృత్కర్తరీసమం చాతి - వినయం ధూర్తలక్షణమ్.

* * *

ఈ పద్యం ప్రయోజనంలేని కొన్ని విషయాలను గూర్చి చెప్పింది.

చ. జననిగతించిపోవు శిశుజన్మము ముండకునుండుయౌవనం
బునుగదుశాంతహీను దప మున్గుపుల్పునులేని గూరయున్
గనఁగవృథాయటంచుఁబలు కంద గునంద్రు మునీంద్రచంద్రులు
న్ననుపమవేదశాస్త్రయితి హాసముఖోన్నత పూర్వకంబుగన్. 84

పుట్టగానే కన్నతల్లిని పోగొట్టుకున్న శిశు జన్మమూ, ముండమోసిన విధవకున్న యౌవనమూ, శాంతగుణంలేని తపస్వి తపస్సూ, తగిన పులుపులేని కూరా, ఇవన్నీ నిష్ప్రయోజనములయినవనీ పూర్వం మహర్షులు చెప్పారు. తెలుసుకోండి. ఆయా ఇతిహాస పురాణాలు



కూడా వీటిని నిర్ధారించాయి.

శ్లో॥ మాతృహీన శిశుజీవనం వృథా,
కాంతహీననవయౌవనం వృథా,
శాంతిహీనతపసః ఫలం వృథా,
తింత్రిణీఫలవిహీనభోజనమ్.

* * *

ఈ పద్యం దివ్యతరమయిన అమృతంతో తుల్యమయిన కొన్నింటిని గూర్చి చెప్పింది.

ఉ. మంచిగుణంబులున్గలుగుమానినిబాలుర ముద్దుపల్కులున్
మించినప్రేమచేనృపుల మేలగుగౌరవమూనియుంట ప్రా
ర్థించియునుంచుభోజనము దివ్యతరామృత తుల్యమంచు జ్ఞా
నాంచితమూర్తులైన విబుధావళియందురుయింపుమీఱఁగన్. 85

సద్గుణవతి యయిన భార్య, ముద్దులు మూటగట్టుకొనునట్లు మాట్లాడే పిల్లలు, మించిన ప్రేమతో గౌరవాలు చేయురాజులు, ఎంతో బ్రతిమలాడుతూ పెట్టే విందుభోజనమూ, ఈ నాలుగు విషయాలు అమృతంతో సమానమయినవని సుజ్ఞానులయిన వారు చెప్పారు.

శ్లో॥ అమృతం సద్గుణా భార్యా - అమృతం బాలభాషితమ్,
అమృతం రాజసమ్మాన - మమృతం మానభోజనమ్.

* * *

ఈ పద్యం అష్టభోగాలను గూర్చి చెప్పింది.

చ. ధనమునుధాన్యమున్భటులు దాసిజనంబులుఁబుత్రబంధువా
హనములువస్తువుల్ గలుగు టారయనుర్విని యష్టభోగ జీ
వనయుతులంద్రు వీరలతివర్ణితసౌఖ్యములంది నిత్యపా
వనయశులౌచు సంతసపువార్నిధిఁదేలుదు రెల్లకాలమున్. 86

ధనమూ, ధాన్యమూ, రక్షకభటులూ, దాసీజనంబులూ, పుత్రులూ, బంధువులూ, వాహనములూ, కావలసిన నిత్యావసర వస్తువులూ ఇవన్నీ అష్టభోగములుగా పెద్దలు నిర్ణయించారు. ఇవి కల్గిన వారిని అష్టైశ్వర్యవంతులని పిలుస్తారు. వీరు కవులు వర్ణించ తగినంత సౌఖ్యాలతో జీవిస్తూ, నిత్యమూ పవిత్ర యశశ్శుకలవారై సంతోష సముద్రంలో తేలియాడుతూ, హాయిగా జీవిస్తూ కడుప్రసిద్ధిని పొందుతారు.

*శ్లో॥ దాసీ భృత్య స్సుతో బంధు - ర్వస్తు వాహన మేవ చ,*
*ధనధాన్యసమృద్ధిశ్చా - ష్టభోగాః ప్రకీర్తితాః*

* * *

*కన్నతల్లిని పూజిస్తే ఎంత పుణ్యమో ఈ పద్యం చెప్పింది.*

ఉ. భూమినియారుమార్లు పరిపూర్ణప్రదక్షిణఁ జేయుపుణ్యమున్
వేమరుకాశియాత్ర పదివేలునమర్చిన యట్టిపుణ్యమున్
బ్రేమననేకమార్లుఁగడుఁబ్రీతిని సేతువులోనగ్రుంకు నా
శ్రీమదనంతపుణ్యమునుఁ జేకురుదల్లికిమ్రొక్కినంతటన్. 87

ఈ భూమిని మొత్తాన్ని ఆరుసార్లు ప్రదక్షణంచేస్తే వచ్చే పుణ్యం, పదివేలసార్లు కాశీయాత్రచేస్తే వచ్చే పుణ్యం, ఎంతో ప్రేమతో అనేక



మారులు సేతువులో రామేశ్వరంలో చేసిన అనంతమయిన సముద్రస్నాన పుణ్యం, కన్నతల్లికి నమస్కరిస్తే కల్గుతుంది. అందుచే అందరూ తల్లిదండ్రులను తప్పక పూజించాలి. కన్నతల్లికి చేసే నమస్కార పుణ్యం విలువకట్టలేనిది.

*శ్లో॥ భూప్రదక్షిణషట్కేన - కాశీయాత్రా యుతేన చ,*
*సేతుస్నానశతై ర్యచ్చ - తత్ఫలం మాతృవందనే.*

* * *

*సంపన్నులు ఆత్మలో గుర్తుపెట్టుకోవలసిన కొన్ని విషయాలు ఈ పద్యం చెప్పింది.*

ఉ. అన్నముకన్నదానమును యన్నివ్రతంబులకన్న ద్వాదశం
దున్నఫలంబు మంత్రముల నున్నతమౌనజపంబుకన్న మో
క్షోన్నతితల్లికన్నఁ గడుయుత్తమదైవము లేదులేదు సం
పన్నులుదీనినాత్మనిడి బాలనజేయగనొప్పుఁదప్పకన్. 88

అన్నదానానికంటే మించిన దానం మరొకటిలేదు. ద్వాదశీ కంటే మించిన వ్రతం మరొకటిలేదు. మౌనజపం కంటే మించిన జపం మరొకటిలేదు. తల్లికంటే మించిన దైవం మరొకటిలేదు. కావున జ్ఞాన సంపన్నులు ఈ విషయాలు గుర్తెఱింగి జీవనయానం చేయాలి.

*శ్లో॥ నా న్నోదకసమం దానం - న ద్వాదశ్యాః పరం వ్రతమ్,*
*న గాయత్ర్యాః పరో మంత్రో - న మాతుః పరదైవతమ్.*

* * *

*ఈ పద్యం శ్రేష్ఠునిగా విలువబడేవారిని గూర్చి చెప్పింది.*

చ. కలిమియునున్నవాని నిజకాంతయుఁపుత్రులు రాజురీతిగాఁ
దలతురు మిత్రబాంధవులు దైవగతిన్నుతియింత్రు రాట్సభన్
కులగురుభాతిఁజూతురు నకుంఠితగౌరవమొప్పఁగాన శ్రీ
గలిగినవారె శ్రేష్ఠులయి గ్రాలుదురీధర సర్వకాలమున్. 89

డబ్బు బాగా కలిగిన వానిని భార్య పుత్రులు రాజులాగా చూస్తారు. స్నేహితులు బంధువులూ దైవంగా భావిస్తారు. రాజసభలో వానిని కులగురువుగా చూస్తారు. అకుంఠిత మయిన గౌరవాలన్నీ ధనవంతుడగుట వల్ల లభిస్తాయి. కావున శ్రీమంతులే అందరిలో శ్రేష్ఠులయిన వారుగా రాణిస్తారు. కావున ప్రతివారూ కష్టపడి ధనం సంపాదించాలి. శ్రీమంతులు కావాలి.

శ్లో॥ రాజవ త్పుత్రదారాశ్చ - స్వామివన్మిత్రబాంధవాః
ఆచార్యవ త్సభామధ్యే - భాగ్యవంతం స్తువంతి హి.

* * *

*ఈ పద్యం ఎటువంటి వారితో స్నేహం చేయకూడదో చెప్పింది.*

చ. అనుగుణమైన లోకవ్యవహారముసిగ్గుఁభయంబుఁ బ్రేమ యిం
పును ఘనధర్మభావమును బొందనివారితొ మైత్రిఁజేఁయఁగా
దని మునివర్యులెప్పుడును ధారుణిలోపలఁజాటుచుందు పా
వనమగు శాస్త్రపద్ధతులు వర్జితమైఁదగునెల్ల వారికిన్. 90

సరయిన అవగాహనతో లోకవ్యవహారములు నడపలేనివారితో, సిగ్గూ, భయమూ, ప్రేమా, ఇష్టం, గొప్పదయిన ధర్మపద్ధతి, మంచిమనసు ఇవిలేనివానితో స్నేహం చేయకూడదని జ్ఞానులయిన మహామునులు



చెప్పారు. ఇది అందరూ తెలుసుకొని స్నేహం చేయాలి.

శ్లో॥ లోకయాత్రా భయం లజ్జా - దాక్షిణ్యం ధర్మశీలతా,
పంచ యస్మి న్న విద్యంతే - న కుర్యాత్తేన సంగమమ్.

* * *

*ఈ పద్యం గుణశాలురలో అవమానం జరిగితే విషయాలను గూర్చి చెప్పింది.*

ఉ. బాలుహితం బకారణపు పద్ధతినవ్వుట స్త్రీలతోడఁదాఁ
జాలవివాదమున్ బడుట సారవిహీనుని గొల్చుచుంట ని
శ్శీలఖరంబు నెక్కుటయుఁ జెల్వగుదేవ సుభాషలోభ వా
చాలతనొప్పియుంట గుణశాలులయందవమానమబ్బెడున్. 91

చిన్న పిల్లలకు హితం చెప్పడం, అకారణంగా నవ్వడం, స్త్రీలతో చాలా సమయంవాదులాడటం, సారహీనుని సేవించడం, గాడిదపై ఎక్కి తిరగడం, పెద్ద భాషావేత్తనని బడాయిగా నోటి కొచ్చినదంతా వాగడం – ఈ అవలక్షణాలన్నీ కలవాడు గుణవంతులలో అవమానాన్ని తప్పకపొందుతాడు. కావున ప్రతివారూ ఈ విషయాలు తెలుసుకోవాలి.

శ్లో॥ బాలసఖిత్వమకారణహాస్యం
స్త్రీషు వివాద మసజ్జన సేవా
గర్దభయాన మసంస్కృతవాణీ
షట్సునరో లఘుతా ముపయాతి.

* * *

*గొడ్రాలికి ప్రసవ వేదన తెలియదు.*

చ. కలిమియునున్నవాని నిజకాంతయుఁపుత్రులు రాజురీతిగాఁ
దలతురు మిత్రబాంధవులు దైవగతిన్నుతియింత్రు రాట్సభన్
కులగురుభాతిఁజూతురు నకుంఠితగౌరవమొప్పఁగాన శ్రీ
గలిగినవారె శ్రేష్ఠులయి గ్రాలుదురీధర సర్వకాలమున్. 89

డబ్బు బాగా కలిగిన వానిని భార్య పుత్రులు రాజులాగా చూస్తారు. స్నేహితులు బంధువులూ దైవంగా భావిస్తారు. రాజసభలో వానిని కులగురువుగా చూస్తారు. అకుంఠిత మయిన గౌరవాలన్నీ ధనవంతుడగుట వల్ల లభిస్తాయి. కావున శ్రీమంతులే అందరిలో శ్రేష్ఠులయిన వారుగా రాణిస్తారు. కావున ప్రతివారూ కష్టపడి ధనం సంపాదించాలి. శ్రీమంతులు కావాలి.

*శ్లో॥ రాజవ త్పుత్రదారాశ్చ - స్వామివన్మిత్రబాంధవాః*
*ఆచార్యవ త్సభాయశ్చే - భాగ్యవంతం స్తువంతి హి.*

* * *

*ఈ పద్యం ఎటువంటి వారితో స్నేహం చేయకూడదో చెప్పింది.*

చ. అనుగుణమైన లోకవ్యవహారముసిగ్గుఁభయంబుఁ బ్రేమ యిం
పును ఘనధర్మభావమును బొందనివారితొ మైత్రిఁజేయఁగా
దని మునివర్యులెప్పుడును ధారుణిలోపలఁజాటుచుండు పా
వనమగు శాస్త్రపద్ధతులు వర్ణితమైఁదగునెల్ల వారికిన్. 90

సరయిన అవగాహనతో లోకవ్యవహారములు నడపలేనివారితో, సిగ్గూ, భయమూ, ప్రేమా, ఇష్టం, గొప్పదయిన ధర్మపద్ధతి, మంచిమనసు ఇవిలేనివానితో స్నేహం చేయకూడదని జ్ఞానులయిన మహామునులు



చెప్పారు. ఇది అందరూ తెలుసుకొని స్నేహం చేయాలి.

*శ్లో॥ లోకయాత్రా భయం లజ్జా - దాక్షిణ్యం ధర్మశీలతా,*
*పంచ యస్మి న్న విద్యంతే - న కుర్యాత్తేన సంగతిమ్.*

* * *

*ఈ పద్యం గుణశాలురలో అవమానం జరిగితే విషయాలను గూర్చి చెప్పింది.*

ఉ. బాలుహితం బకారణపు పద్ధతినవ్వుట స్త్రీలతోడఁదాఁ
జాలవివాదమున్ బడుట సారవిహీనుని గొల్చుచుంట ని
శ్శీలఖరంబు నెక్కుటయుఁ జెల్వగుదేవ సుభాషలోభ వా
చాలతనొప్పియుంట గుణశాలులయందవమానమబ్బెడున్. 91

చిన్న పిల్లలకు హితం చెప్పడం, అకారణంగా నవ్వడం, స్త్రీలతో చాలా సమయంవాదులాడటం, సారహీనుని సేవించడం, గాడిదపై ఎక్కి తిరగడం, పెద్ద భాషావేత్తనని బడాయిగా నోటి కొచ్చినదంతా వాగడం – ఈ అవలక్షణాలన్నీ కలవాడు గుణవంతులలో అవమానాన్ని తప్పకపొందుతాడు. కావున ప్రతివారూ ఈ విషయాలు తెలుసుకోవాలి.

*శ్లో॥ బాలసఖిత్వమకారణహాస్యం*
*స్త్రీషు వివాద మసజ్జన సేవా*
*గర్దభయాన మసంస్కృతవాణీ*
*షట్సు నరో లఘుతా ముపయాతి.*

* * *

*గొడ్రాలికి ప్రసవ వేదన తెలియదు*

ఉ. పండితమూర్తి గూర్చు పదపద్ధతిలోపలఁగల్గుకష్టమున్
బండితమూర్తి కేయెఱుక పామరజాతి యెఱుంగ రెట్లనన్
దండిగబిడ్డలున్గనిన దానికిఁగాక ప్రసూతికాల మం
దుండెడు బాధనెట్లెఱుక నొప్పుగ నీయిల గొడ్డురాండ్రకున్. 92

పండితుని విద్యావైభవం, పదప్రయోగ వైచిత్రి, పరమార్థ తాత్పర్యం, పండితుడైన వానికే తెలుస్తుంది. కాని పామరుడికి తెలియదు. సంతానవతికి మాత్రమే తెలిసిన ప్రసవ వేదన పిల్లలు కలుగని గొడ్రాలికి తెలియదుకదా. అలాగే పాండిత్యం కూడ. 'నహివంధ్యా విజానాతి గుర్వీంప్రసవవేదనా'అనే ప్రసిద్ధశ్లోకానికి ఆంధ్రీకరణం.

శ్లో॥ విద్వానేవ విజానాతి విద్వజ్జన పరిశ్రమమ్,
న హి వంధ్యా విజానాతి గుర్వీం ప్రసవవేదనామ్.

* * *

*పుట్టుకతో మాత్రమే వచ్చే కొన్నిమేలిమి గుణాలు.*

ఉ. గీతముఁబాడునైపుణియుఁ గీర్తి వహించు కవిత్వవిద్యయున్
ఖ్యాతిఁగణించుశూరతయుఁ గల్మషహారణ దానశీలమున్
జాతతోడపుణ్యులకు సంభవమందునుగాక యన్యులు
న్నేతపమాచరింప జని యింపదునిశ్చయ మీజగంబునన్. 93

సంగీతనైపుణి, కీర్తినికల్గించే ఉత్తమ విద్యయయిన కవిత్వమూ, ఖ్యాతిని కల్గించే శూరత్వమూ, పాపాలన్నీ నశింపజేయు దానగుణ వైభవమూ, ఈ నాల్గు పుట్టుకతో రావలసిందేతప్ప ఏతపస్సో చేసి సంపాదిద్దామంటే ఇవి లభించవు.



శ్లో॥ సాధ్యాస్త్ర తస్రో సాధ్యాస్సుర్జన్మనా సహ సంభవా.
గాంధర్వం చ కవిత్వం చ శూరత్వం దానశీలతా.

* * *

*ధనప్రభావం ఎంతగొప్పదో మరొక ఈ పద్యం చెప్పింది.*

ఉ. తల్లియునిందఁజేయుఁ దనదండ్రియుఁదృప్తి వహింపకుండు మే
లల్లెడునన్నదూఱు భటులందఱుఁగోపముఁజేతు రెప్పుడున్
బిల్లలువెంటరారు కదు ప్రేమవహింపదుభార్య లోకమం
దెల్లరు ద్రవ్యమున్న తనకే వశులౌదురు యర్థకాంక్షచేన్. 94

ద్రవ్యంలేకపోతే కన్నతల్లే నిందిస్తుంది. తండ్రి అతృప్తుడుగా వుంటాడు. మేలయిన మాటలు మాట్లాడినా చలించకుండా మహాచెప్పొచ్చావులే అని తిట్టుతారు. సేవకులు కూడా చెప్పిన పని చేయక తిరుగుతూ వుంటారు. కోపపడతారు. పుట్టిన పిల్లలు వెంట వుండరు. కట్టుకొన్న పెండ్లాముప్రేమించదు. ఈ రకంగా లోకమంతా ద్రవ్యహీనున్ని కొంతయినా గణించరు. అదే డబ్బు బాగా వుంటే అందరూ నీవశమవుతారు. పైన చెప్పినవారంతా ముందురీతిగాకాక విపరీతంగా ప్రేమిస్తారు.

శ్లో॥ మాతా నిందతి నాభినందతి పితా భ్రాతా న సంభాషతే
భృత్యః కుప్యతి నానుగచ్ఛతి సుతః కాంతాపి నాలింగతే
అర్థప్రార్థనశంకయా న కురుతే సల్లాపమాత్రం సుహృ
త్తస్మాదర్థముపార్జయ శృణు సఖే హ్యర్థేన సర్వే వశాః

* * *

ఉత్తముడు చిన్న తప్పు చేసినా గొప్ప అపకీర్తి పొందుతాడు. పాపాత్ముడవుతాడని చెప్పే పద్యం.

ఉ. పాలునగోవుమూత్రమును బడ్డ నశించి తదీయరూప ని
ర్మూలనమందు తక్రమున మూత్రముఁజిందిన నష్టమూనఁగా
జాలదు ఉత్తముండు కదు స్వల్ప యఘంబున బొందుకష్టమున్
బాలిశుఁడాపదంగొనదు పాపములెక్కుడొనర్చిసుంతయున్. 95

పాలల్లో గోమూత్రం చుక్కబడితే పాలన్నీ రూపం మారిపోతాయి. పనికి రాకుండా వుంటాయి. అదే మజ్జిగలో మూత్రం పడినా ఏమీ కాదు. రంగు మారదు. అలాగే ఉత్తముడు కదు అల్పమయిన తప్పిదంతో పాపాన్ని-కష్టాన్నిపొందుతాడు.

అదే పాపాత్ముడు ఎన్నిపాపాలు చేసినా వాడికి కొంతకూడ కష్టం కలుగదు. వాడు నవ్వుతూ వుంటాడు మూత్రం వల్ల పాలు పాడయ్యాయి-మజ్జిగ మామూలుగానే వుంది.

శ్లో॥ గోమూత్రమాత్రేణ పయో వినష్టం
తక్రస్య గోమూత్రశతేన కిం వా,
అత్యల్పపాపై ర్ద్విపదస్య చేనాం
పాపాత్మనాం పాపశతేన కిం వా.

* * *

ఈ పద్యం అదృష్టమహిమను వివరించింది

చ. శరధిమథించువేళ గుణసాగరలక్ష్మిలభించెఁవిష్ణుకున్
హరునకుఁజిక్కెనావిషము నందునవారి ఫలానుసార శ్రీ



కరమును బూర్వభాగ్యమనఁ గావలెఁగాక జగంబునందు నం
దరికినియొక్కరీతి శుభదం బొనగూడదు విద్యగల్గినన్. 96

క్షీరసాగరాన్ని దేవతలూ రాక్షసులూ కలసి మథనము చేసిన వేళ శ్రీమహాలక్ష్మి ఉదయించింది. శ్రీదేవికి ముందు హాలాహలం పుట్టింది. విషం పరమేశ్వరుడికి దక్కింది. సిరులరాణి శ్రీహరిని వరించింది.

అలాగా వారి వారి పూర్వజన్మ కర్మానుసారిగా, పుణ్యాలుగా, భాగ్యాలు లభిస్తాయి. అందుచే చాలా మంది విద్యలు నేర్చి విద్యావేత్తల యినా అందరికీ ఉద్యోగాలూ గొప్పతనాలు కలుగవు. ఆ గొప్పతనమనేది వారి వారి సుకృతాన్ని బట్టి వుంటుంది.

శ్లో॥ సముద్రమథనే లేభే హరి ర్లక్ష్మీం హరో విషమ్,
భాగ్యం ఫలతి సర్వత్ర న విద్యా న చ పౌరుషమ్.

* * *

నిత్యకర్మలు కొందరు ఆచరింపకపోయినా వారికి కల్మషం రాదని చెప్పేపద్యం.

ఉ. రోగికిబాలకున్ ముదిమి లోగొనువానికి శీలనైష్ఠికా
రోగికి నిత్యకర్మముల లోభముఁగల్గిన బాపమందు ల
న్మాగదు సౌఖ్యమున్గలిగి ముందుత్యజించిన కల్మషంబులున్
దాగకఁవచ్చునిక్కమిది ధర్మమటంచుఁదలంచుడిమ్మహిన్. 97

రోగంతో బాధపడేవాడూ, చిన్నపిల్లవాడూ, ముసలివారు, శీలనిష్ఠ కల్గిన నైష్ఠిక రోగి, వీరందరూ నిత్యకర్మల్లో లోభ బుద్ధి చూపించినా వారికి పాపం కల్గదు. ఇదంతా ముందుజన్మలో సుఖాలు అనుభవిస్తూ

వారు చేసిన దోషాల వల్ల ప్రాప్తించే అవస్థలు.

ఇది ధర్మపద్ధతి, తెలియండి, వాళ్ళు చేసే నిత్య కర్మలోపం గణించకూడదని తాత్పర్యం.

*శ్లో॥ ఆతురే నియమో నాస్తి బాలే వృద్ధే తథైవ చ,*
*సదాచారరతే చైవ హ్యేష ధర్మ స్సనాతనః*

* * *

*ఏదోరకంగా ఈలోకంలో ఉండవచ్చు తప్పులేదు అని చెప్పే పద్యం.*

చ. హరియొ హరుండొ నొక్కడని యాత్మదలంచిభజింపనౌనుకా
పుర మొకపల్లొపట్టణమొ బొందియుఁదృప్తి వహింపనౌను భూ
వరుఁడొయతీశ్వరుండొజెలువంబగుస్నేహముఁ జేయనౌను సుం
దరియొనరూపియొ సుగుణ దర్పిత భార్యనుగూడియైన భూ
ధరగుహలందునైన విదితంబుగనుండగ నౌనుయిమ్మహిన్. 98

పూజించి కొలుచుటకు హరియయినా, హరుడయినా, ఎవరయినా బాధలేదు. కాపురం పల్లెలోనో, పట్టణంలోనో ఎక్కడయినా చేయవచ్చు. తృప్తిని పొందవచ్చు. భూవరుడో, యతీశ్వరుడో ఎవరో ఒకరు వారితో స్నేహం చేయవచ్చు. సుందరియో, అసుందరియో ఎవరో ఒకరు భార్యగా కలిగిన ఎక్కడో ఒకచోట గొండగుహల్లో జీవించవచ్చు. ఏదో ఒకరకంగా, ఈ భూమిలో జీవించి ఉండడమనేది కావాలి. అంతేగాని నేను కోరుకున్నది లభించలేదని కనబడకుండా కనుమరుగైపోరాదు.



*శ్లో॥ ఏకో దేవః కేశవో వా శివో వా - ఏకో వాసః పత్తనం వా వనం వా,*
*ఏకో మిత్రం భూపతిర్వా యతిర్వా - ఏకా నారీ సుందరీ వా దరీ వా.*

* * *

*మొదట్లో కోపం బాగా వుండి చివర తగ్గిపోయే పరిస్థితిని గూర్చి ఈ పద్యం చెప్పింది.*

చ. అజకలహంబుమౌనివరు నాచరణోన్నతమైన శ్రాద్ధమున్
ద్రిజగములన్ బ్రభాతమున దేజపుమేఘునియార్భటంబునున్
నిజముగదంపతుల్మదిని నించెదుకోపము నాదినెక్కుఁడై
తృజమొనరించుకాలమున దక్కువయైగననొప్పునిమ్మహిన్
రుజువుననంత్యమందున నిరూపణతో గడుస్వల్పమేర్పడున్. 99

మేకపోతుల యుద్ధమూ, మునివరుని క్రోధమూ, ఆచరణోన్నతమయిన శ్రాద్ధమూ, ప్రభాతంలో వుండే వెలుగూ, మేఘుని యార్భాటమూ, ఆలుమగల తగవూ, మొదట్లో వీరికోపమంతా ఆర్భాటమంతా చాలా హడావుడిగా వుంటుంది. చివరకు తగ్గిపోయి ఇంతేనా వీరికోపమూ, ఆర్భాటమూ అని అనిపిస్తాయి. ఇది నిజము.

*శ్లో॥ అజాయుద్ధే ఋషిశ్రాద్ధే ప్రాభాతే మేఘడంబరే,*
*దంపత్యోః కలహే చైవ బహ్వారంభో లఘుక్రియా.*

* * *

*ఈ పద్యం ఫలం లభించని విషయాన్ని గురించి వివరించింది.*

ఉ. వేదమెఱుంగనట్టిపృథి వీసురుకిచ్చెదు భూరిదానమున్
యాదిననాథసైన్యమునుయాత్మజులుండని దానిరూపమున్
దాఁదరియింపనెంచి తగు దక్షణలీయకంజేయు యజ్ఞమున్

మోదుగపువ్వురీతి ఘనమున్వహియించు ఫలంబు లేదిలన్. 100

వేదం తెలియని, చదవని బ్రాహ్మణునికిచ్చిన భూరిదానమూ, రాజులేని సైన్యమూ, సంతానములేని స్త్రీ రూపమూ, తరించాలనే సంకల్పంతో దక్షిణలు ఇవ్వకుండా చేసే యజ్ఞమూ, ఇవన్నీ మోదుగ పువ్వులాగా ఘనంగా వున్న ఆపూవుకు ఫలం ఎలాలేదో అలాగే పైన చెప్పినవి కూడ నిష్ఫలములే. ఇలలో నిరూపితమయిన విషయమిది.

*శ్లో॥ అవేదజ్ఞాయ యద్దానం సైన్యం చ యదనాయకమ్,*
*వంధ్యారూపం నిష్ఫలంచ యస్యే యజ్ఞం త్వదక్షిణమ్.*

* * *

*ఈ పద్యం గృహచిక్కుల కోర్చుకోవడం ఎంత కష్టమో చెబుతూవుంది.*

ఉ. సారవిహీనమైన గృహసంభవచిక్కులకంటె నత్తవా
రే రమణీయసౌఖ్యముల నిచ్చెదరంచు హిమాచలంబు నా
మారహరుండుఁజేరె సుషమంబగుసాగరమందు విష్ణువున్
జేరెను యెవ్వరింక గృహచిక్కులకోర్చెద రీమహీతలిన్. 101

సారవిహీన గృహచిక్కులను తట్టుకోలేక అత్తగారింట్లోనే అసలయిన గృహసౌఖ్యం లభిస్తుందని పరమేశ్వరుడంతటివాడు తన మామగారయిన హిమాలయుని వద్దకు ప్రియమార వెళ్ళాడు. శ్రీమహావిష్ణువు కూడ క్షీరసముద్రానికెళ్ళాడు. లోక పాలకులయిన వీరే గృహచిక్కులు భరించలేక అత్తగారింటికి వెళితే ఇంకెవరూ ఈ చిక్కుల నుండి బయట వడగలవారు. అందువలన గృహసమస్యలు, గృహచ్ఛిద్రాలు అందరి ఇళ్ళల్లో వుంటాయి. ఎంతచెట్టుకు అంతగాలి.



*శ్లో॥ అసారే ఖలు సంసారే సారం శ్వశురమందిరమ్,*
*హిమాలయే హర శ్శేతే హరిః శేతే మహోదధౌ.*

* * *

*ధర్మసేవనమే అన్నింటి కన్నా ముఖ్యమయినదని తెలిపే పద్యం.*

ఉ. జీవనమస్థిరంబు, తమ చెల్వును యౌవనమస్థిరంబు, మో
హావహద్రవ్యమస్థిరము, నాత్మకునింపగు దారపుత్ర సం
భావితమస్థిరంబు, గుణభవ్యులకెల్ల స్థిరంబుధర్మమున్
సేవితమైన కీర్తియని జెప్పుదు రెప్పుదు నార్యసంఘమున్. 102

జీవితం క్షణభంగురం, వయసూ, యౌవనం రెండూ కూడా అస్థిరాలే. మోహాలు కలిగించే కోరికలూ సంపదలు కూడ అస్థిరాలే. ఆత్మానందకరమగు భార్యాపుత్రులు అనిత్యాలే. నిత్యమయినదీ, స్థిరమయినదీ, సత్యమయినదీ ఒక్క ధర్మమే. కావున ఆధర్మం ఆచరించి కీర్తిని పొందడమే జీవిత లక్ష్యమని తెలియండి.

*శ్లో॥ అస్థిరం జీవనం లోకే హ్యస్థిరం యౌవనం ధనమ్,*
*అస్థిరం దారపుత్రాద్యాః ధర్మకీర్తిద్వయం స్థిరమ్.*

* * *

*ఈ పద్యంలో ఆ యా ప్రాణులకు దీనదశ కలుగుటకు కారణాలు చెప్పబడినాయి.*

చ. మనుజునికాత్మ చింతయును మానితవస్త్రముకర్కరశ్మి యు
న్వనితకులేమియున్ సహజవాజికి మైథునమున్నొనర్చుటన్
గనుఁగొనవ్యాధిరూపమయి కాయములో జ్వరముప్పతిల్లియున్

దినదినమున్ గృశింపఁగల దీనదశం బొనరించుఁ దప్పకన్. 103

మనుజునకు ఆత్మలో దిగులు పట్టుకొనినపుడూ, మంచి ఖరీదయిన చీరకు సూర్యరశ్మితో కూడిన ఎండ బాగా తగిలినపుడూ, వనితకు లేమి ప్రాప్తించినపుడూ, గుఱ్ఱానికి మైధునక్రియ చేయుట చేతనూ మనో వ్యాధితో కుమిలిపోతూ జ్వరపడిన దేహానికినీ, వీటన్నింటికినీరోజు రోజుకూ కృశత్వము కలిగి సన్నబడిపోవుట, కృశించుట, క్షీణించుట జరుగును. ఇది తప్పక జరుగు విషయమని తెలియాలి.

*శ్లో॥ చింతా జ్వరో మనుష్యాణాం వస్త్రాణా మాతపో జ్వరః*
*అసౌభాగ్యం జ్వరః స్త్రీణా మశ్వానాం మైథునం జ్వరః*

* * *

*చేయకూడని పనులను ఈ పద్యం చెప్పింది.*

ఉ. ఎవ్వరు లేనియింట నొకఁ డే నిదురింపగరాదు నిద్రితు
న్నెవ్వఁడు నెట్టికార్యమున నేమియు లేపగ రాదు యింటిలో
నవ్వలఁబోయియున్న జవరాలితో మాటలనాదరాదు బి
ల్విప్వకనున్న యజ్ఞమున కేగకనుండఁగరాదు యిమ్మహిన్. 104

ఎవ్వరూ లేని యింటిలో ఒక్కడే నిదురించరాదు. నిద్రపోయే వానిని ఏపనికయినాసరే నిద్రలేపగూడదు. చెఱగుమాసిన యువతితో బయట వున్న స్థితిలో మాట్లాడకూడదు. యజ్ఞయాగాది క్రతువులకూ, పిలువకపోయినా పోకుండా ఉండకూడదు. ఇవి మహిలో ఆచరింపవలసిన మంచి పద్ధతులు.



*శ్లో॥ నైకస్స్వప్యా చ్ఛూన్యగేహే శయానం వా ప్రధర్షయేత్,*
*నోదక్యయా భిభాషేత యజ్ఞం గచ్ఛేదనావృతః*

* * *

*ఎక్కడెక్కడ వుండకూడదో ఈ పద్యం చెప్పింది.*

ఉ. దాతయులేని గ్రామమును దప్పకరోగముఁగల్గు గ్రామమున్
బ్రీతియుఁగాదునుంట విడిపించుటమేలగు నొంటిదారి న
త్యాతుర మొప్పఁబోవఁ జనదందురు కొండలమీద కాపురం
బూతగనుండ సౌఖ్యమన నొప్పదు కావున వీడఁ గాదగున్. 105

దానగుణం కలదాతలు లేని గ్రామంలో, తప్పక రోగాలు వచ్చే పరిస్థితులున్న గ్రామంలో ప్రేమతో నివసించడం మంచిదికాదు. వెంటనే ఊరుమారాలి. అడవిదారిలో ఒంటరిగా పోకూడదు. కొండలమీద కాపురం సజావుగా వుంటుందని సౌఖ్యమని చెప్పుటకు వీలుకాదు. కావున ఈ పరిస్థితులు తెలిసికొని జీవనయానం చేయాలి.

*శ్లో॥ నాధార్మికే వసేద్గ్రామే న వ్యాధిబహులే భృశమ్,*
*నైకః ప్రపద్యే తాధ్వానంచ చిరం పర్వతే వసేత్.*

* * *

*కీడు లభించు సంఘటనలను కూర్చి యీ పద్యం చెప్పింది.*

ఉ. మొక్కవహించుకొమ్ములును మోదగుబట్టెలు తోఁకకోతయున్
దొక్కలుపల్లము న్ముసరుఁదోగెడు కన్నులుగ్రుడ్డియైన నా
బక్కగు నెద్దులన్నిడిన బండిసవారియుఁజేయఁరాదు బల్
జక్కనగాకయున్న గుణశాలికి కీడులభించుఁ దప్పకన్. 106

మొక్క వహించు కొమ్ములు, మోడయిన బత్తెలూ, తోకలు కోసినవీ, డొక్కలు పల్లంగా వుండేవీ, ముసరు తూగుతూ గ్రుడ్డియైన కన్నులు గల బక్కచిక్కిన ఎద్దులతో కట్టిన బండిమీద సవారిని చేయకూడదు. ఆ బండి యెంత చక్కగా వున్నా ఇటువంటి ఎద్దులతో లాగే బండిమీద మాత్రం ప్రయాణం చేయకూడదు. అలా చేసిన ఏ గుణశాలికయినా కీడు తప్పక కలుగును.

శ్లో॥ నావినీతైర్వ్రజేద్ధుర్యైః న చక్షుర్వ్యాధిపీడితైః,
న భిన్న శృంగాక్షి ఖురైః న వాలధివిరూపితైః॥

* * *

శీఘ్రంగా నశించే వారిని ఈపద్యం తెలిపింది.

ఉ. మట్టినినల్పువాడు పలుమారును చీపురిలోనిపుల్లలన్
బట్టియుఁద్రుంచు వాడొరులపైన నెపంబులుగూర్చు వాడుచే
బట్టునఖంబులంగొఱుకు బుద్ధివిహీనుఁడు శుద్ధిశూన్యుడే
పట్టుననైన నాపదల పాల్గొని, శీఘ్రముగా నశించెడున్. 107

శీఘ్రంగా నశించే వారిని ఈపద్యం తెలిపింది. ఎపుడూ మట్టిని నలిపేవాడూ, అనేకసార్లు చీపురు కట్టలోని పుల్లలను చేత్తో తుంచేవాడూ, పరులపై నెపాలు ఆరోపణలు చేసేవాడూ, చేతిగోళ్ళు ఎపుడూ కొఱుకుతుండే బుద్ధిహీనుడు. ఇటువంటి శుభ్రత శుద్ధీ లేనివారు ఏ సమయంలో నయినా ఆపదలపాలై శీఘ్రంగా నశిస్తారు.

శ్లో॥ లోష్టమర్దీ తృణచ్ఛేదీ నఖఖాదీ చ యో నరః
స వినాశం వ్రజత్యాశుసూచకో౽శుచిరేవ సః



* * *

నయశోభిత నీతులను గూర్చి ఈ పద్యం వివరించింది.

ఉ. ఊరికినింటికిన్ మొదట నుండెడుదారినిమూసి యన్యహా
దారినిబోవు టెప్పటికి ధర్మవిరుద్ధము రాత్రికాలమున్
భూరుహమూలగూర్చొనుటఁ బొత్తుగయోగ్యముఁగాదుగాననో
సూరిజనాళులార నయ శోభితనీతు లెఱుంగఁగాఁదగున్. 108

ఊరికి గాని, ఇంటికి గాని, మొదటగా నుండెడి దారిని మూసి వేసి అన్యమయిన దారిలో లోపలికి ప్రవేశించుట ధర్మ విరుద్ధము. వాస్తు విరుద్ధము. రాత్రిపూట చెట్టుమూలమువద్ద కూర్చొనుట అసలు మంచిదికాదు. పండితులారా ఈ విషయాలను పరిగణించి జీవితంలో ముందుకు వెళ్ళండి.

శ్లో॥ అద్వారేణ చ నాతీయా ద్గ్రామం వా వేశ్మవా వృతమ్,
రాత్రౌ చ వృక్షమూలాని దూరతః పరివర్జయేత్

* * *

ఈ అయిదుగురిని పురుషవరేణ్యులు కలవరాదు.

చ. తనకునుగానివాని నొరుఁ దారసిలంగను గూర్చువాని శ్రీ
యొనరఁగఁగల్గి దానముల నొప్పుగఁజేయనివాని దొంగబు
ద్ధినిగలిగుండువాని నొరు దేవి వరించెడు నిట్టి పంచకం
బును గలయంగ రాదనుచు పూరుషవర్యులు నెంచఁగాఁదగున్. 109

తనకు ఉపయోగంలేనివానినీ, ఎవరినో ఒక పరుని సంబంధం

లేనివానిని తనకు కూర్చువానినీ, సంపదలు కల్గి కూడా దానం చేయనివానినీ, దొంగ బుద్ధి కలిగిన వానినీ, పరకాంతను వలచేవానినీ ఈ అయిదుగురినీ మంచివారెపుడూ కలువకూడదు.

*శ్లో॥ వైరిణం నోపసేవేత సహాయం చ వైరిణమ్,*
*అధార్మికం తస్కరం చ తథైవ పరయోషితమ్.*

* * *

నింద చేయకూడని వారిని గురించి ఈ పద్యం చెప్పింది.

చ. తనకభివృద్ధిఁగోరఁగల ధర్మచరిత్రుఁడు రాజ్యమేలు నా
జనపతిఁ బాముఁబ్రాహ్మణుని సర్వమెఱింగిన బండితాళినిన్
వనటఁగృశశ్శరీరులగు వారలనెప్పుడు నింద జేయఁగా
జనదనియెంచియుంట బుధ సమ్మతనీతి మహీతలంబునన్. 110

తన కభివృద్ధిని కోరుచూ ధర్మచరిత్రుడై రాజ్యాన్ని పరిపాలించే రాజుగారినీ, పామునూ తన పెంపును ఆకాంక్షించే బ్రాహ్మణునీ, సర్వమెఱింగిన పండితులనూ, ఏవో బాధలతో కృశించుచున్నవారినీ, వీరందరినీ ఎప్పుడూ కూడ నిందించకూడదు. ఇది బుధులు చెప్పిన మాట వినండి.

*శ్లో॥ క్షత్రియం చైవ సర్పం చ బ్రాహ్మణం చ బహుశ్రుతమ్,*
*నావమన్యేత వై భూష్ణుః కృశానపి కదాచన.*

* * *

*పాపం వచ్చే విషయాలను ఈ పద్యం చెప్పింది.*



ఉ. హీనశరీరునిన్ బలమొకింతయుఁలేక నశించువాని సు
జ్ఞానముఁగల్గు విద్యయును గాననివానిని వృద్ధమానవున్
మానితయంగలోభకుని మాజెడియుండెడు బీదవానినిన్
బూనికహీనజాతులను బోవిడనాడిన బాపమబ్బెడున్. 111

హీనమయిన శరీరం కలవానినీ, బలం లేక సన్నగా నశించి పోతున్న వానినీ, సుజ్ఞానాన్నిచ్చే విద్యలు చదువలేనివానినీ, వృద్ధ మానవునీ, అవయవలోపాలుకల అంగవికలురనూ, డబ్బులేని నిరుపేదవానినీ, హీనజాతులలో పుట్టిన వానినీ, వీరందరినీ జూచి పరుష భాషణంతో తూలనాడితే పాపం తప్పక చుట్టుకుంటుంది. తస్మాత్ జాగ్రత్త

*శ్లో॥ హీనాంగా నతిరిక్తాంగాన్ విద్యాహీనాన్ వయోఽధికాన్,*
*రూపద్రవ్య విహీనాంశ్చ జాతిహీనాంశ్చ నాక్షిపేత్.*

* * *

ఈ పద్యం మేలైన విషయం ఎక్కడున్నా గ్రహించాలని చెప్పింది.

ఉ. తక్కువజాతివానికడ దాస్యమొనర్చియునైన నీతి పెం
పెక్కెడి విద్యనేర్వనగు నెక్కుఁడు ధర్మముహీనజాతికిన్
మ్రొక్కియునైన నేర్వనగు మూర్ఖపుదుష్కులజాతువేడిమేల్
చక్కనియుత్త మాంగనను సంగ్రహణం బొనరింపఁగాదగున్.112

నీతిశాస్త్రకోవిదుని చేయగల మంచివిద్య, తక్కువ జాతివాని వద్దవున్నట్లయితే ఆ విద్యకొఱకు అతని హీనజాతిని లెక్కించకుండా వెళ్ళి అతనికి గురుశుశ్రూషచేసి ఆ విద్యను నేర్చుకోవాలి.

అలాగే ధర్మవిచారం చేసి తెలుసుకోదగిన ధర్మాలు, హీనజాతి వద్దవున్నట్లయితే అతనికి మ్రొక్కి నమస్కార గౌరవాలు అన్నీ సమర్పించి ఆధర్మాలన్నీ నేర్చుకోవాలి.

మూర్ఖులయిననూ - దుష్టులైననూ వారి వద్ద "ఉత్తమాంగన" వుంటే వారిని వేడుకొని ప్రార్థించయినాసరే ఆవనితను మనువాడాలి.

ఇవన్నీ మేలైన విషయాలుగా గ్రహించండి.

శ్లో॥ శ్రద్దధానా శ్శుభాం విద్యా మాదదీతావరాదపి,
అంత్యాదపి పరం ధర్మం స్త్రీరత్నం దుష్కులాదపి.

* * *

దోషము రాని విషయం - ఈపద్యం చెప్పింది.

ఉ. మేలుగుణంబు స్త్రీల వెలమించినరత్నములన్ సధర్మమున్
శీలముఁనీతిమార్గమును శిల్పము విద్యయు నెందునున్న వా
చాలురు సంగ్రహింపనగు సర్వవిధంబుల దీనివల్ల రా
జాలదు దోషమెవ్వరికి సత్యమటంచుదలంచు డెల్లరున్. 113

మేలుగుణాలుకల స్త్రీలనూ, వెలకట్టలేని రత్నాలనూ, మంచిధర్మాలనూ, శీలాన్నీ, నీతిమార్గమునూ, శిల్పమునూ, విద్యయునూ, ఇవన్నీ ఎక్కడున్నా సంగ్రహించవచ్చును. దీనివలన దోషమురాదు. ఇది సత్యమని పెద్దలు చెప్పారు.

శ్లో॥ స్త్రియో రత్నాన్యథో విద్యా ధర్మ శ్శౌచం సుభాషితమ్,
వివిధాని చ శిల్పాని సమాధేయాని సర్వతః.



* * *

గ్రహింపదగిన కొన్ని విషయాలు.

చ. విషముననున్ననట్టి సుధవీడక దానిగ్రహింపఁగాదగున్
మృషనుడిగాకయున్నను యమేయమె బాలునిచే వినన్దగున్
నిషదునిబోలు శత్రుఁడును నేర్పినమేల్నడ కొప్పగాఁదగున్
మిషనుయమేధ్యమందు గల మేటిహిరణ్యముఁ బొందగాఁదగున్. 114

విషంతో కూడినప్పటికి అమృతాన్ని వదలిపెట్టకుండా గ్రహించాలి. అబద్ధముకాకుండా సత్యమయినమాట చిన్న పిల్లవాడు చెప్పినా వినాలి. నిషాదుడయినా శత్రువు అయినవాడు చెప్పినా మంచి నడవడిని నేర్పినట్లయిన దానిని ఒప్పుగా స్వీకరించాలి.

ఏదో మిషతో అమేధ్యములో వుంచిన బంగారమయినా స్వీకరించాలి. ఇవన్నీ మేలయిన విషయాలను గ్రహించడమవుతుంది.

శ్లో॥ విషాదప్యమృతం గ్రాహ్యం బాలాదపి సుభాషితమ్,
అమిత్రాదపి సద్వృత్త మమేధ్యాదపి కాఞ్చనమ్.

* * *

వీళ్ళను కూడ శూద్రులనే చెప్పాలి

చ. ధరణిసురోత్తమాదులును దర్పితరాజులు వైశ్యులాదిగన్
సురతకు నన్యజాతియగు సుందరిఁగోరి వరింపఁగల్గు నా
నరులను శూద్రులంచు భువనంబునబల్కఁగనొప్పునిక్క మీ
గుఱుతు నెఱింగియుండగ దగున్ జనులెల్లరు ధర్మపద్ధతిన్. 115

ఎవరయితే వారి వారి జాతులలోని స్త్రీలనుగాక అన్యజాతి

స్త్రీలను కోరి వరించి పెండ్లి చేసుకొన్నవారు బ్రాహ్మణాది ఉత్తమ కులంలో పుట్టినవారయినా, గొప్ప గొప్ప రాజవంశాలలో పుట్టిన వారయినా వైశ్యకులంలో పుట్టినవారయినా, వారగ్రకులజులయినా నాలుగవ కులములోనికి సంబంధించిన శూద్రులుగానే పరిగణించాలి. ఇది ధర్మపద్ధతులు ఎఱింగిన ధర్మజ్ఞులు చెప్పిన నీతులు – ఈ గుఱుతులను అందరూ గుర్తించాలి.

*శ్లో॥ హీనజాతిస్త్రియం మోహా దుద్వహంతో ద్విజాతయః,*
*కులాన్యేవ నయంత్యాశు ససంతానాని శూద్రతామ్.*

* * *

సద్బ్రాహ్మణుడు కొలువునకొప్పుకొనుట హీనమయిన విషయమని
ఈపద్యం చెబుతూవుంది.

ఉ. ఇంటనువుండు రోలుకడ నేరినగింజలు నుంఛమండ్రు మే
ల్పంటలచేల నేరబడు పద్ధతి శీలమటండ్రు యాచకం
బుంటయు ప్రామృతంబనగనొప్పెడు నుంఛమునాది తానుగై
కొంటయెమేలు బ్రాహ్మణుఁడు కొల్వునకుందుట హీనమిమ్మహిన్. 116

ఇంట్లోరోలు వద్ద పడితే ఏరిన గింజలు ఉంఛమని పిలుస్తారు. పంటచేలల్లో ఏరుకొన్న గింజలను పరిగలంటారు. శీలమని కూడా పిలుస్తారు. యాచించి తెచ్చిన ధాన్యాన్ని ప్రామృతం అంటారు. ఇలా వచ్చే గింజలు ఏరుకొని వచ్చి సద్బ్రాహ్మణుడయిన వాడు – ఉంఛ వృత్తిచే గాని–శీలవృత్తిచేగాని, ప్రామృతవృత్తిచేగాని జీవించడంఉత్తమం గాని, బ్రతకటానికి మరొకరివద్ద సేవకావృత్తి చేయడం హీనమని తెలియాలి.



*శ్లో॥ ఋతామృతాభ్యాం జీవేత్తు మృతేన ప్రమృతేన వా,*
*సత్యానృతాభ్యా మపి వా నశ్వవృత్త్యా కదాచన.*
*ఋత ముఞ్ఛశిలం జ్ఞేయ మమృతం స్యాదయాచితమ్,*
*మృతం తు యాచితం భైక్షం ప్రమృతం కర్షణం స్మృతమ్.*

* * *

*ధనవంతుడె అన్నింటా గమణనీయుడు.*

చ. ధనికుఁడె లోకమందు విశదంబగువంశకరుండు పండితుం
డును గుణయుక్తుఁడున్ సుకృతుడున్ మధురోక్తియుసజ్జనుండు జీ
వనయుతుఁడున్మహాయశుఁడు వాంఛితసిద్ధుఁడు సర్వపూజ్యుడున్
ధనమునశించెనేని యొక – దమ్మిడికిన్ గొఱగానివాడగున్. 117

లోకంలో ధనముగలవాడే నిర్మలమయిన వంశం కలవాడు–ప్రియవాగ్మి–సజ్జనుండు, జీవనయుతుడు, మహాయశుడు, వాంఛితసిద్ధుడు, పూజ్యుడు, ఇవన్నీ ఒక్కడే గాగలడు. ఆ ధనమే నశిస్తే ఒక దమ్మిడీకి కూడా కొఱగాని వాడవుతాడు. ధనమే అన్నింటినీ ఇస్తుంది. ఆ ధనమే లోకపోతే ఏమీ వుండవు.

*శ్లో॥ యస్యాస్తి విత్తం స నరః కులీన*
*స్స పండిత స్స శ్రుతవా న్గుణజ్ఞః*
*స ఏవ వక్తా స చ దర్శనీయ*
*స్సర్వే గుణాః కాంచన మాశ్రయన్తి.*

* * *

సాధుసాంగత్యమును సకలార్థసాధకమని ఈ పద్యం చెప్పిది.

ఉ. సత్యముగౌరవంబు కలుషంబుఁదొలంగగఁజేయుయుక్తియున్
నిత్యమనోవికాసమును నిర్మలమైవిలసిల్లు కీర్తియున్
యత్యనుకూలలోకమును యార్యజనానుమతంబు సాధుసాం
గత్యమువల్ల గల్గనది గల్గిన ముక్తి యుఁగల్గుఁ దప్పకన్. 118

లోకంలో సజ్జన సాంగత్యంవల్ల ఎంతో మేలు జరుగుతుంది. ఈ సజ్జన సాంగత్యం సత్యాన్నీ, గౌరవాన్నీ, పాపములును తొలగించు శక్తినీ, మనోవికాసాన్నీ, నిర్మలమై విలసిల్లే సత్కీర్తినీ లోకానుకూల్యతనూ, ఆర్యజనానుమతాన్నీ కల్గిస్తుంది. ఇవన్నీ కల్గిన పిమ్మట పరంలో మోక్షం కూడ దీనివల్లనే లభిస్తుంది.

శ్లో॥ జాడ్యం ధియోహరతి సించతి వాచి సత్యం
మానోన్నతిం దిశతిపాపమపాకరోతి,
చేతః ప్రసాద యతి దిక్షుతనోతి కీర్తిం
సత్సంగతిః కథయకిం న కరోతి పుంసామ్॥

* * *

పండితుడయినా వాడు దుష్టుడైతే వానినిదూరంగా వుంచాలని ఈ పద్యం చెప్పింది.

చ. పలువిధవిద్యలుంగలుగు బండితుఁడైనను గ్రూరకార్యమున్
గలిగిన దూరముం దొలుగఁగావలె నెట్లన పాముశీర్షమం
దులమణియున్న ఘోరవిషదోషమునన్ భయకంపితాత్ములై
తలపకదాని లాభశుభదంబును మానెదుమాడ్కి నీయిలన్. 119



అనేక విద్యలు నేర్చిన విద్యావంతుడు దుర్మార్గుడై క్రూరమయిన కర్మలను చేస్తే వానిని దూరంగా నెట్టివేయవలసిందే. పాము శిరసుపై మణివున్నా విషం దాని కోరల్లో ఎపుడూ చిమ్ముతూ కరవడానికి చూస్తుంటే ఆ మణిస్వీకరణకు ఎవడు పూనుకోడుగదా. అలాగే దుష్టుడుగా మారిన విద్యావేత్త మణిని ధరించిన పాముపడగవంటివాడు. కావున ఆశపడి దగ్గఱకు వెళితే ప్రాణాపాయం తప్పదు. భర్తృహరి సుభాషితానికి అనువాదం.

శ్లో॥ దుర్జనః పరిహర్తవ్యో విద్యయా లంకృతోఽపి సన్,
మణినా భూషిత స్సర్పః కి మసౌ న భయంకరః

* * *

ఈ పద్యం మంచివారు ఎపుడూ మేలుచేయాలనే చూస్తారని చెప్పింది.

ఉ. భానుఁడు పద్మసంతతిని బద్మవిరోధుఁడు కల్వసంతతిన్
మానసముబ్బఁజేయుదురు మాన్యులజన్మంబు లన్యతృప్తికిన్
గానగు మేఘుదందటికిఁ గాఁ గురిపించెదు వర్షమట్లు సు
జ్ఞానులు తామువేలుగలుగన్దలపోయుదు రెల్లవారికిన్. 120

పూజ్యులయిన వారి జన్మములు పరులసంతోషము కొఱకే కదా. సూర్యుడు పద్మాలను వికసింపజేస్తున్నాడు. చంద్రుడు కలువపూలను వికసింపచేస్తున్నారు. అలాగే మేఘుడు కూడా పరులకొఱకే వర్షధారలు కురిపించుచున్నాడు. ఈ విధంగా జ్ఞానులయినవారు పరోపకారం జీవనానికి పరమార్థమని భావిస్తారు.

శ్లో॥ రవిర్నోదయతే పద్మం చంద్రః కువలయం తథా

*మేఘో వర్షతి లోకార్థం సజ్జనోః లోకత్రయే.*

* * *

*విధిలిఖితము విచిత్రము కదా.*

ఉ. ఏనుగుఁబాముఁ బక్షు లివియెల్లనకారణకట్లుబొందుటన్
భానుఁడుఁజంద్రుఁడున్ గ్రహణబాధకులోఁబడియుంటపుణ్యులున్
మానకద్రవ్యహీనమతి మగ్నతనందుట బ్రహ్మలిఖ్యమున్
గానగుఁ గాకయున్న నటుఁ గాదగుకారణమేమి వారికిన్. 121

వనంలో తిరిగే ఏనుగులు-పాములు, ఆకసంలో ఎగిరేపక్షులు అకారణంగా వలల్లో చిక్కుబడటం, గొప్పవారయిన సూర్యచంద్రులు గ్రహణాలలో చిక్కుకొనడం, పుణ్యాత్ములు లేమితో క్రుంగిపోవడం ఇవన్నీ విధిలిఖితంకాక మరొకటి కాదుకదా, అందువలననే విధి బలీయమని అంటారు.

శ్లో॥ *శశిదివాకరయోర్గ్రహపీడనం*
*గజ భుజంగమయోరపి బంధనమ్,*
*మతిమతాం చవిలోక్య దరిద్రతాం*
*విధిరహో బలవానితి మే మతిః.*

* * *

*కడుదూష్యములైన విషయాలను గురించి ఈ పద్యం చెప్పింది.*

ఉ. నిందితమౌ ప్రబంధమును నేర్పునసృష్టి యొనర్చుటన్ పరు
ల్పొందిన పుష్పమాలలను బొల్పుగఁదాల్చుట గోపతిన్మహా
నందముతోడనెక్కుట గనంగ దుదూష్యమటందురార్యు లీ



చందమెఱింగి సర్వజన సమ్మతినుండుట మేలగున్ధరన్. 122

నిందింపదగిన కావ్యాన్ని నేర్పుతో విరచన చేయడం, పరులు పొందిన పుష్పమాలలను తాను ధరించడం-ఎద్దు మహానందంతో ఆవును ఎక్కడాన్ని చూడడం ఇవి మిన్మిక్కిలిగా దూషింప తగిన విషయములని తెలుసుకోండి. ఆర్యులు వీటిని మెచ్చరు.

శ్లో॥ *న విగర్హ్య కథాం కుర్యాద్బహిర్మాల్యం న ధారయేత్,*
*గవాం చ యానం పృష్ఠేన సర్వదైవ విగర్హితమ్.*

* * *

*ఈ పద్యం ఎపుడెపుడు స్నానం చేయకూడదో చెప్పింది.*

ఉ. అన్నముఁదిన్న పిమ్మటను యారయరోగముఁ బొందినప్పుడు
న్నెన్నడుఁ దానెఱుంగక మహిందనరారు జలాశయంబునన్
బన్నుగవస్త్రహీనతను బాయనిబ్రీతిని యర్ధరాత్రినిన్
సన్నుతికెక్కినట్టి గుణశాలురు స్నానముఁజేయ రెప్పుడున్. 123

భోజనం చేసిన తరువాత, జబ్బుగా వున్నప్పుడూ, తనకు తెలియని జలాశయంలో, వంటిపై తగిన వస్త్రంలేకుండా నగ్నంగానూ, మరియు అర్ధరాత్రి సమయంలో స్నానం చేయకూడదు. ఇది గుణశీలురయిన బుద్ధిమంతులు పాటించే మంచి ఆచరణ. దీనినే అందరూ ఆచరించాలి.

శ్లో॥ *న స్నానమాచరేద్భుక్త్వా నాతురో న మహానిశి*
*న వాసోభి ర్వినాజస్రం నావిజ్ఞాతే జలాశయే*

ఈ పద్యం ధనానికి గల మూడు అవస్థలను గురించి చెప్పింది.

ఉ. దానముభోగనాశనము ద్రవ్యముకుంగల మూడు త్రోవలన్
దానమొసంగకన్ దినకదాచిన దొంగలపాలగున్ గనం
గాన నరుండుశక్తికిని గల్గిన ధర్మముఁజేయఁగీర్తి స
న్మానములబ్బెడున్ సుగుణ మాన్యులు దీని గ్రహింపగాదగున్. 124

ధనానికి మూడుగతులున్నాయని పెద్దలు చెప్పారు. అవి క్రమంగా దానము, భోగము నాశము. కావున ధనవంతుడు ధనాన్ని తగిన రీతిగా దానం చేయగా, తను అనుభవించక-దాచినట్లయితే అదంతా దొంగలపాలు అవుతుంది.

కావున సుగుణశీలియయిన నరుడు తన వద్ద వున్న ధనాన్ని ధర్మగుణంతో దానంచేస్తే కీర్తిప్రతిష్ఠలు సన్మాన సభా గౌరవాలు పొందుతారు.

కావున సుగుణశీలురు ఈ విషయాన్ని గ్రహించండి.

*శ్లో॥ దానం భోగో నాశ స్తిస్రో గతయో భవంతి విత్తస్య.*
*యో న దదాతి న భుంక్తే తస్య తృతీయా గతిర్భవతి.*

* * *

*సజ్జనులను జూచి దుర్మార్గులిలా అంటారు.*

చ. తులువలు సజ్జనాళిఁగని దోషములెన్నుదు రెట్లనంగ హ్రీ
గలిగినవాని జాడ్యుడని క్రమవ్రతస్థుని దంబుడంచు శౌ
చ లలితు దంబుడంచు ఖలశాసను నిర్దయుఁడంచు మౌని ధీ
దొలగిన వాడటంచుఁ గదు దుర్భరతేజుని గర్వుడంచిలన్. 125

దుష్టులయినవ్యక్తులు సజ్జనుల గుణాలను ఇలా దూషిస్తూ



వుంటారు. సజ్జనుడు గొంతసిగ్గు పడేలక్షణం కలిగివుంటే వానిని జడునిగానూ, క్రమవ్రతాన్ని-బడాయికలవాడనీ, శౌచశీలున్ని-లలితుడనీ, డంబుగలవాడనీ, ఖలశాసనుడనీ, నిర్దయుడనీ, మౌనంగలవాడని-బుద్ధిలేనివాడని, దుర్భరతేజుని-గర్వాత్ముడని, ఈవిధంగా సజ్జనుల సుగుణాలయందు దుష్టత్వాన్ని ఆరోపించి తమ దుష్టత్వాన్ని ప్రదర్శిస్తారు.

*శ్లో॥ జాడ్యం హ్రీమతి గణ్యతే వ్రతరతే దంభశ్శుచే కైతవం*
*శూరే నిర్ఘృణతా మునౌ విమతతా దైన్యం ప్రియాలాపిని,*
*తేజస్విన్యవలిప్తతా ముఖరతా వక్తర్యశక్తిస్థిరే*
*తత్కోనామ గుణో భవేత్సగుణీనాం యోదుర్జనైర్నాంకితః.*

* * *

*ఈ పద్యం ఆయుస్సును తొలగించు విశేషాలను తెలియజేస్తుంది.*

చ. ఉదయము బాలసూర్యు సెగనుండుట ప్రేతములోనిధూమ మిం
పొదవగ మేనసోకుట నయుక్తముఁజూడఁగ పూరుషాళికిన్
ముదుసలిపొందు నాకులను ముణ్గిననీరును రాత్రికాలమం
దు దధినియుక్త భోజనము దోషములాయువుగూల్చుఁ దప్పకన్. 126

ఉదయకాలంలోని ఎండలో నివసించుట, ప్రేతాన్ని దహించునపుడు వచ్చు ధూమమును ఇష్టంగా మేనసోకునట్లు వసించుట ఈ రెండూ అయుక్తములు. అలాగే ముదునలితో పూరుషాళి చేయుపొందు, ఆకులతో మురిగిపోయి నిల్వవున్న నీరు త్రాగడం, రాత్రి పెరుగుతోకూడిన భోజనం, ఇవి కూడతగనివి. ఈ అనుచితాలను చేసే

వ్యక్తులు త్వరగా ఆయుష్షును తప్పక కోల్పోతారు.

శ్లో॥ బాలార్క ప్రేతధూమశ్చ - వృద్ధా స్త్రీ పల్వలోదకమ్,
రాత్రౌ దధ్యన్నభుక్తిశ్చ - ఆయుః క్షీణం దినేదినే.

* * *

ఈ లక్షణాదులుకల బోటిని వెంటనే విడిచిపెట్టాలి.

చ. తనకెదురాడుచున్న తనద్రవ్యము నష్టముఁజేయుచున్న ప్రీ
తిని నొకరందునున్న విరతిన్ బెఱవారితొ నవ్వుచుండినన్
మునుభుజియింపుచు న్నిరతమున్పొరుగిండ్లఁ జరించుచున్న నిం
పున దశపుత్రులంగనిన బోటినినైనను వీడఁగాఁదగున్. 127

తనకెదురుచెప్పుపడతిని-తన ధనాన్నంతా పాడుచేయుచున్న దానిని, ప్రేమతో పరుని పొందుకోరుకొనేదానిని, ఇతరులతో ఎపుడు నవ్వుచుండేదానిని, తనకంటే ముందుగా భుజించుదానిని, నిరతమూ పొరుగు వారింటికి వెళ్ళేదానినీ, ఈ లక్షణాలు కలభార్యను పదిమంది పుత్రులు కనిన దానినైనా వెంటనే వదలిపెట్టాలి. లేకపోతే అప్రతిష్ఠపాలు కావలసి వస్తుంది.

శ్లో॥ వివాదశీలాం స్వయమర్థచోరిణీం
పరానుకూలాం పరిహాసభాషిణీమ్,
అగ్రాశినీ మన్యగృహప్రవేశినీం
త్యజంతి భార్యాం దశపుత్ర మాతరమ్.

* * *



ఈ పద్యం ఎవరికి ఏదివిషమో వివరంగా చెప్పింది.

చ. ఎఱుగనివానికిన్ విషము నీయిలశాస్త్ర మజీర్ణమే విషం
బరయగభుక్తి న్విషమునౌను దరిద్రతగోష్ఠి వృద్ధతన్
తరుణివిషంబటంచు విదితంబుగ నార్యులుఁజాటుచుంట నీ
తెరగుసమస్త మానవులుఁ దెల్లముగా నెఱిగుండగాఁదగున్. 128

తెలియని వానికి శాస్త్రమే విషము, భోజనానికి అజీర్ణము విషము, దరిద్రునకు గోష్ఠి పరమవిషము, వృద్ధునకు తరుణవయస్కురాలైన యువతి విషము, ఈవిధంగా నిజంగా అవి విషాలు కాకపోయినా, ఆయా అవస్థల్లో వారికి పై విషయాలన్నీ విషసదృశాలుగా వుంటాయని తాత్పర్యం.

శ్లో॥ అనభ్యాసే విషం శాస్త్ర - మజీర్ణే భోజనం విషమ్,
దరిద్రస్య విషం గోష్ఠీ - వృద్ధస్య తరుణీ విషమ్.

* * *

అన్ని గ్రంథాలలోని సారాన్ని రెండు వాక్యాలతో చెపుతున్న పద్యం.

చ. ధరనుసమస్త గ్రంథముల ధర్మములెల్లను యొక్కరీతి సు
స్థిరముగ పద్యరూపమునఁ దెల్పుదునేను పరోపకారమున్
గురిగనిజేయుటెల్లను దగున్ సుకృతంబునకై దురూహచే
పరులను నిందఁజేయఁగల పద్ధతి పాపముకై యటంచొగిన్. 129

ఈ ప్రపంచంలోగల ఉత్తమ గ్రంథాలలోని ధర్మాలన్నింటిని నేను చాతుర్యంతో రెండు వాక్యాలతో తెలియజేస్తాను. ఆ పరమార్థసారం

యేమిటంటే పరులకు ఉపకారం చేయి నీకు దానివలన పుణ్యం వస్తుంది. అలాగాక పరులను నిందిస్తే నీకు పాపం వస్తుంది. అందువలన పరోపకారః పుణ్యాయ-పాపాయ పరపీడనం' అని తెలియండి. అందువలన నీకు పుణ్యంకావాలో పాపం కావాలో తెలుసుకొని పుణ్యమే చేయండి. పుణ్యాత్ములుగా ప్రసిద్ధి పొందండి.

శ్లో॥ శ్లోకార్ధేన ప్రవక్ష్యామి - య దుక్తం గ్రంథకోటిభిః
పరోపకారః పుణ్యాయ - పాపాయ పరపీడనమ్.

* * *

*ఎవరికేది ముఖ్యమో ఈ పద్యం చెప్పింది.*

చ. వలువయలంకృతంబునకు వావిరిప్రీతియె భోజనంబుకున్
కలికికిమేలు యౌవనముఁగల్గుట బ్రాహ్మణజాతి కెప్పుడున్
పలువిధవిద్యలుంగలిగి భాసిలుచుండుట ముఖ్యమంచు నీ
యిలగల మానవుల్దెలిసి యింపువహించిన మేలుఁగల్గెడిన్ 130

అలంకారానికి వస్త్రమే ముఖ్యము. భోజనానికి ప్రీతియే ముఖ్యము. స్త్రీకి యౌవనమే ముఖ్యము. బ్రాహ్మణ జాతికి పలు విద్యలు నేర్పడమే ముఖ్యము. ఈ విధంగా ముఖ్యమయిన వానిని తెలుసుకొని జీవనయానం చేయడం ఉత్తమం.

శ్లో॥ వస్త్ర ముఖ్య స్త్వలంకారః - ప్రియముఖ్యం తు భోజనమ్,
గుణో ముఖ్యస్తు నారీణాం - విద్యాముఖ్యస్తు పూరుషః

* * *



*ఈపద్యం కాషాయాంబరధారిని గూర్చి చెప్పింది.*

ఉ. న్యాయవిదూర్యుడైన సుగుణాలయుఁడైనను మూర్ఖుఁడైన వి
ద్యాయనుసారియైన శుభదంబుఁయశంబునుగూర్చు దండకా
షాయములన్ ధరించినను స్వామియటంచని లోకులెల్లరున్
తోయముపుష్పముల్ నిడియథోచితపూజలొనర్తు రిమ్మహిన్. 131

న్యాయవిదుడు కాకపోయినా సుగునాలయుడయినా కాకపోయినా మూర్ఖుడైనా విద్యాధనంలేకపోయినా శుభాలను ఇచ్చి-యశాన్ని కలిగించే దండాన్నీ కాషాయవస్త్రాలను ధరించినట్లయితే లోకం అతనిని స్వామియని సంబోధించి పూలు పండ్లు కానుకలుగా యిచ్చి తప్పక పూజచేస్తారు. దండకాషాయాలకు లోకంలో అంత పూజ్యగౌరవముంది.

శ్లో॥ దుర్వృత్తో వా సువృత్తో వా - మూర్ఖః పండిత ఏవవా,
కాషాయదండమాత్రేణ - యతిః పూజ్యో న సంశయః

* * *

*ఈ పద్యం నీచులకు మేలు చేస్తే పాముకు పాలుపోసినట్లే అని చెప్పింది.*

ఉ. నీచులనెంతయేని గమనించి విశేషపుమేలుగూర్చు సం
కోచములేక మోదమున గ్రూరగుణంబులుఁగల్గు నెట్లనన్
యోచనఁజేయ సర్పమున కొయ్యనఁబోసిన పాలవల్ల దో
షాచరణంబవృద్ధియగు నట్లనినమ్ముఁడు లోకులెల్లరున్. 132

లోకంలో నీచులయినవారిని ఎంతగానో గమనించి విశేషమయిన మేలును చేసి గౌరవిస్తే, ఆ నీచుడు తన వెనుకటి గుణం

మఱచిపోకుండా మేలు చేసిన వాడనే కృతజ్ఞత కూడా చూపకుండా కీడే చేస్తాడు. అదియెటువంటిదంటే పామునకు ప్రేమతో పాలుపోసి పెంచితే ఆపాలవల్ల పామునకున్న దోషము తొలగిపోలేదుకదా, ఇంకా వృద్ధి పొందింది. కావున నీచులకు మేలు చేయడం పామునకు పాలు పోయడం వంటిదని గమనించాలి.

శ్లో॥ *ఉపకారేణ నీచానా - మపకారో హి జాయతే,*
*పయః పానం భుజంగానాం - కేవలం విషవర్ధనమ్.*

* * *

*వీరంతా ఆత్మసుఖాన్ని కోరుకొని ఇతరులను హింసిస్తూ వుంటారు.*

ఉ. ఈగయుగాలియున్ కరణ మింపగువేశ్యయుచకుందు ను
దోగియుమూషకంబు నెపు డొప్పుగ నన్యులకష్టజాలముల్
లోగనఁజాల కాత్మ సుఖలోలత బాధయొనర్చుచుందు రీ
లాగనిదెల్పియుంట సుకరంబునిజంబిది నమ్ముడెల్లరున్. 133

లోకంలో ఈగ, గాలి, కరణము, ఇంపుగావుండే వేశ్య, యాచకుడు, ఉద్యోగి, ఎలుక, వీరంతా తమవలన అన్యులుపడే కష్టజాలాన్ని గమనించరు. తమసుఖమే ముఖ్యమని యితరులను బాధిస్తూ వుంటారు. ఇది నిజమయిన విషయం. తెలిసి మసలుకోండి.

శ్లో॥ *మక్షీ కా మారుతో వేశ్యా - యాచకో మూషిక స్తథా,*
*గ్రామణీర్గణకశ్చైవ - సప్తైతే పరబాధకాః*

* * *

*విప్రజాతికి కావలసిన పరిపక్వతను గూర్చి ఈ పద్యం చెప్పింది.*



చ. ఆపద వేళలన్ నితరు లాత్మల కెల్లను ద్రోహమెప్పుడున్
జూపదనట్టి వృత్తిఁగొనుచుం బ్రతుకంగడుమేలు లేనిచో
నాపదసుంతయున్ బరుల కబ్బినదూష్యముఁగాదు విప్రజా
తీపరిపక్వరీతి జరియించుట మేలని యెంచఁగాఁదగున్. 134

విప్రులయిన వారు తమకు ఆపదలు వచ్చిన సమయంలో పరులకు ద్రోహం కల్గని వృత్తిని చేపట్టి బ్రతుకుట కడుమేలు, అలా వారు ఆ వృత్తిని చేయుటవలన ఇతరులు బాధపడితే ఆ జీవనము నిందింపతగివుంటుంది. కావున విప్రజాతి ఈ పరిపక్వస్థితి కలిగి ఆపదలవేళ ఆయా జాతులవారికి ఇబ్బందికలుగని వృత్తులను చేపట్టి బ్రతుకుట న్యాయపద్ధతి అదిమేలయినదిగా భావించాలని తెలుసుకోవాలి.

శ్లో॥ *అద్రోహేణ చ భూతానామల్పద్రోహేణ వా పునః,*
*యా వృత్తిస్తాం సమాస్థాయ విప్రో జీవేద్యథాపది.*

* * *

*ఆ యా వర్ణాలలో ఎవరు ఏరకంగా పెద్దలో ఈపద్యం చెప్పింది.*

ఉ. ధరసురలందుజ్ఞానమును దాతియుతంగల్గినవాఁడుఁబెద్ద భూ
వరసముదాయమందు రిపు వర్గముఁగూల్చినవాఁడుఁ బెద్ద సు
స్థిరముగవైశ్యులందు బహు శ్రీయుతుఁడై మనువాఁడుఁ బెద్ద యిం
పరయఁగశూద్రులందున వయోధికుడేఁ గడుబెద్దగాదగున్. 135

లోకంలో బ్రాహ్మణులందు ఎవరికి గొప్ప జ్ఞానము, ఉదార బుద్ధికలిగి వుంటుందో వారు ఆ జాతిలో పెద్దలవుతారు.

శత్రువర్గాన్ని కూల్చిన విజేత రాజులలో పెద్దగా వుంటాడు. బాగా ధనం వుండి శ్రీమంతుడుగా బ్రతికేవాడు వైశ్యులలో పెద్ద అవుతాడు.

శూద్రుల్లో వయస్సులో పెద్దవాడయిన వాడే పెద్దగా పిలువబడతాడు. ఇది లోకధర్మం తెలుసుకోండి.

*శ్లో॥ విప్రాణాం జ్ఞానతో జ్యేష్ఠం క్షత్రియాణాం తు వీర్యతః*
*వైశ్యానాం ధాన్యధనత శ్శూద్రాణా మేవ జన్మతః*

* * *

*పూజ్యతను పొందాలంటే ఏధనంతో జీవించాలో ఈపద్యం చెప్పింది*

చ. తనుగడియించు విత్తసముదాయమునుత్తము తండ్రిసొమ్ము తాఁ
గొనుటరయంగ మధ్యమమగున్ యధమంబగు భ్రాతృవిత్త ము
న్ననువుగ స్త్రీలసొమ్ము నధమాధమమంచు నెఱింగి యాచరిం
చినవరులెల్లఁ బూజ్యతను జేకురిబొందుదు రెల్లసౌఖ్యముల్. 136

లోకంలో తాను సంపాదించిన ధనంతో జీవనం చేయడం ఉత్తమం, తండ్రిసొమ్ముతో తాను బ్రతకడం మధ్యమం, భ్రాతృవిత్తంతో జీవనం చేయడం అధమం, స్త్రీలు సంపాదించిన ధనంతో బ్రతకడం అధమాధమం, ఇది తెలుసుకొని ఉత్తమపద్ధతులననుసరిస్తే పూజ్యగౌరవాన్ని పొందగలడని తెలియాలి.

*శ్లో॥ ఉత్తమం స్వార్జితం విత్తం - మధ్యమం పితురార్జితమ్,*
*అధమం భ్రాతృవిత్తం చ - స్త్రీవిత్త మధమాధమమ్.*



* * *

*నివాసపట్టణాన్ని తప్పక వదలివేయవలసిన సన్నివేశాన్ని చెప్పింది ఈపద్యం.*

ఉ. ఒక్కనివల్ల వంశమున కొయ్యనహాని జనింప వానిని
న్నొక్కపురంబుఁజేరఁగదునొప్పగుచుండెడి వాని బంధుల
న్దొక్కత రా పదావళులు నోడకఁగల్గిన దత్పురంబునున్
గ్రక్కునదప్పకన్ విడువఁ గా సుఖమబ్బెదు నెల్లవారికిన్. 137

లోకంలో ఏ ఒక్కనివల్ల వంశానికంతటికీ హాని కల్గించునో, వానిని గ్రక్కున విడిచిపెట్టాలి. కడుప్రసిద్ధునిగ పేరుపొంది జీవనం చేస్తున్న పురంలో అతని బంధువులందరికీ ఒకేసారి బృహత్తరమయిన ఆపదలు పరంపరగా వస్తే ఆపట్టణాన్ని కూడా వెంటనే వదలివెళ్ళాలి. అప్పుడే వారంతా సుఖపడతారు. ఇది యెల్లవారు తెలుసుకోదగిన విషయం.

*శ్లో॥ త్యజేదేకం కులస్యార్థే - గ్రామస్యార్థే కులం త్యజేత్,*
*గ్రామం జనపదస్యార్థే - ఆత్మార్థే పృథివీం త్యజేత్.*

* * *

*ఈ పద్యం కార్యం సానుకూలసాఫల్యం పొందాలంటే ఏంకావాలో చెప్పింది.*

ఉ. కార్యమునందు బాలురును గాంతలుఁ జిత్తవికారు లున్మహా
దార్యతఁ బెక్కు నాయకులుఁ దప్పకఁగల్గిన లోకమందునన్
యార్యజనానుకూలుఁదగునట్టి యొకండగుకర్తలేమి సా
కర్యముఁబొంద దెప్పటికిఁ గాన నెఱింగి చరించఁగాఁదగున్. 138

ఈ లోకంలో ఒకవనిలో విజయాన్ని పొందాలంటే ఆర్యజనానుకూలుడయిన ఒక నాయకుడు కర్తగా తప్పక కావాలి. అలా గాకుండా, చిన్న పిల్లలు, స్త్రీలు, చిత్తవికారులు, మహౌదార్యం గల పెక్కునాయకులు, ఇంతమంది కలసి ఒకపనికి పూనుకుంటే ఆ పని నెరవేఱదు. చెడిపోతుంది. కాని వీరందరిని సంధానం చేసే మంచి బుద్ధి విశేషం కల అందరికీ అనుకూలుడయిన ఒక నాయకుడు సంధాన కర్తగా వుంటే అపుడు తప్పక ఆ కార్యం సఫలమవుతుంది. కావున తెలుసుకొని ఒకనిని నాయకునిగా కర్తగా వుంచి కార్యాన్ని చేపట్టాలి.

*శ్లో॥ నశ్యత్య నాయకం కార్యం తథైవ శిశు నాయకమ్,*
*స్త్రీ నాయకం తథోన్మత్త నాయకం - బహునాయకమ్.*

* * *

*చింత చిచ్చుకన్నా గొప్పదని చెప్పింది ఈపద్యం.*

ఉ. చిచ్చున కన్న మిన్నయగుఁ జింతరయంగ నదెట్లనంచనన్
చచ్చినవానిఁగాల్చును కృశానుఁడుఁ జూడఁగ దుఃఖమట్లుగా
దచ్చుపడంగఁగాల్చును సుఖావహదేహము దీనినాత్మలో
సచ్చరితుల్ నెఱింగి కదు సమ్మతిఁజింత వహింపకుండెదున్. 139

లోకంలో చింత అనేది దిగులు, నిప్పుకంటే కూడా అధిక మయినదిగా గుర్తించాలి. అదెట్లనగా చిచ్చు చనిపోయిన శవాన్ని మాత్రమే కాలుస్తుంది. కాని ఈ దిగులువల్ల వచ్చు దుఃఖము అట్లుగాదు. దేహము సుఖాలతో హాయిగ బ్రతికి వున్నప్పుడే ఇది దహించడమే క్రియను అధికంగా చేస్తుంది. కావున దిగులు పడడం ఎవరికీ మంచిదికాదు.



దిగులు పడడమంటే బ్రతికుండగా తగులబడడమే అని గుర్తించాలి.

*శ్లో॥ చితా చింతా ద్వయోర్మధ్యే చింతా నామ గరీయసీ,*
*చితా దహతి నిర్జీవం చింతా ప్రాణయుతం వపుః*

* * *

ఈపద్యం మానవులు గ్రహింపవలసిన కొన్ని విషయాలను గూర్చి చెప్పింది.

ఉ. భానుఁడుఁ గ్రుంకువేళను ప్రభాతమువేళను మధ్యవేళనున్
బూనికనీటియందుఁ గడుఁ బోల్పగు భాస్కరబింబమున్ నెవం
డేనియుఁ జూడనొప్పదని యెప్పుడు శాస్త్రములెల్లఁజాటు నీ
మానితవాక్యసంపదను మానవులెల్లఁ గ్రహింపఁగాఁదగున్. 140

సూర్యుడు అస్తమించే సమంయలోనూ, ప్రభాతసమయం లోనూ, మధ్యాహ్నసమయంలోనూ ప్రయత్నంతో నీటిలో ఆ భాస్కర బింబాన్ని ఎవరూ చూడకూడదు. అలా చూస్తే చెడు జరుగుతుంది. అశుభం. అందుచే తెలుసుకొని చరించవలసిన అవసరముంది.

*శ్లో॥ నేక్షేతోద్యంత మాదిత్యం నాస్తం యంతం కదాచన,*
*నోపసృష్టం న వారిస్థం న మధ్యం నభసో గతమ్.*

* * *

*ముఖ్యమయిన విషయాలు కొన్ని ఈపద్యం చెప్పింది.*

చ. కనుఁగొనరాదు నెవ్వడుదిగంబరియౌవనితన్ మహోజ్జ్వలా
గ్నిని గడునీచవస్తువులఁ గేరుచు వేయఁగరాదు నోట యే
పునను గృశానునూదగను బూనఁగరాదు పదంబులన్ ముదం

బున సెగజూపంగ రాదు నిది, ముఖ్యమటంచుఁదలంచు డెల్ల
రున్. 141

లోకంలో ఎవరయినా సరే దిగంబరంగా వున్న వనితను చూడరాదు. మహోజ్జ్వలంగా వెలిగే అగ్నిలో ఎగతాళి మాటలు మాట్లాడుతూ కడు నీచవస్తువులను వేయకూడదు. నోటితో పెద్దగా అగ్నిదేవుని ఊదడం కూడదు. అడుగుపాదాలకు ముదంబుతో సెగచూపించడం మంచిదికాదు. ఇవన్నీ ముఖ్యవిషయాలుగ మీరు తెలుసుకోండి.

శ్లో॥ *నాగ్నిం ముఖేనోపధమే న్నగ్నాం నేక్షేత చ స్త్రియమ్,*
*నామేధ్యం ప్రక్షిపేదగ్నౌ న చ పాదౌ ప్రతాపయేత్.*

* * *

*సత్యం యొక్క గొప్పదనం ఈపద్యం చెప్పింది.*

ఉ. సత్యమునింపుఁగల్గునటు సర్వజనంబులుఁ బల్కఁగాఁదగున్
సత్యమున ప్రియంబుగను సంశయరీతిని బల్కఁజెల్లదం
దత్యనుకూలముం గలుగునట్టిదియైన ననత్యమెప్పుడున్
భృత్యతనైనబల్కగలభింపదు పూజ్యత నెట్టివారికిన్. 142

లోకంలో ఎవరయినాసరే సత్యాన్నే ఇంపుగా పలకాలి. సత్యవచనాన్ని అప్రియంగానూ, సందేహంగానూ ఎపుడూ చెప్పకూడదు. అనుకూలమయినా అబద్ధాన్ని చెబితే వాడికి 'అసత్యవాది' అనే పేరు పడుతుందే తప్ప పూజ్యగౌరవం వానికెప్పుడూ లభించదు. కావున సత్యమేవ జయతే – సత్యమే గౌరవం పొందుతుంది.



శ్లో॥ *సత్యం బ్రూయాత్ప్రియం బ్రూయా*
*న్నబ్రూయాత్సత్య మప్రియమ్,*
*ప్రియం చ నానృతం బ్రూయా దేష ధర్మస్సనాతనః*
*భద్రం భద్రమితి బ్రూయా ద్భద్రమిత్యేవ వా వదేత్.*

* * *

*ఈ పద్యం బ్రహ్మత్వాన్ని గూర్చి చెప్పింది.*

చ. అరయపదార్థజాలముల కన్నిటికెక్కుఁడు మాంసరుచ్యమం
చెఱిగి భవంబటంచు త్యజియించు మహాత్ముఁడు బ్రహ్మగాక తా
నరుఁడన నేల నాతఁడు ననంతగుణాఢ్యుఁడు జ్ఞానమూర్తి శ్రీ
కరపరమోపకారి యనఁగాఁదగు నీభువిసర్వకాలమున్. 143

పదార్థాలన్నింటిలో నెక్కువ రుచికరమయినది మాంసపదార్థము. అలాగే సంసారము. ఈ రెండింటిని విడిచిపెట్టిన వాడు బ్రహత్వాన్ని తప్పక పొందగలడు. అంతేగాక ఈ రెండింటిని త్యజించిన నరుడు అనంతగుణాఢ్యుడుగా ప్రసిద్ధిపొందుతాడు. జ్ఞాన మూర్తికాగలడు. సర్వకాలాల్లో లోకానికి పరమోపకారికూడా అతను కాగలడు.

అందుచే మాంస భక్షణం మానిన వాడు జ్ఞాని కాగలడని తెలియగలరు. మద్యము, మగువ, మాంసం ఈ మూడు మకారాలు విడిచిన వాడు మంచివాడుగా ప్రసిద్ధిని పొందగలడనేది లోకంలో వున్న విషయమే.

శ్లో॥ *మాంసం రుచ్యం విదిత్వాపి న భక్షయతి వాటుచేత్.*
*పరోపకారీ తత్త్వజ్ఞో న మూర్ఖః సర్వదా భువి*

* * *

*విశిష్టంగా అనురక్తిగలవారి పరిస్థితి ఎలా వుంటుందో ఈపద్యం చెప్పింది.*

చ. దొరికినదానిఁజాలదని తొందరఁబొందుట పూర్వమేలిమి
న్మరచుట నన్యులందునవమానముఁజూపుట చెడ్డకార్య ము
ల్నెఱపుట  మాటలాడుచును నీచపుమార్గములో దింపుటన్
ధరనువిరక్తులందుఁ గలధర్మమటందురు యార్యవర్యులున్.144

మహానురక్తికలిగినవారు దొరికినిదానిని చాలదని అతృప్తితో తొందరపెడతారు. పూర్వం చేసిన మేలును మఱచిపోతారు. అన్యులను అవమానపఱుస్తారు. చెడుపనులు చేస్తారు. చెడుమాటలు మాట్లాడుతూ మంచివారిని నీచపు మార్గములోనికి దించుతారు. ఇవన్నీ విగత అనురక్తులవిషయాలని గ్రహించి వారిజోలికి పోకుండా వుండాలి.

*శ్లో॥ లాభేఽ పి యో న సంతుష్టః కృతఘ్నః దోష చోదకః,*
*అన్యేషామవమానీ చ సంజ్ఞేయోఽ ధర్మ మార్గగః.*

* * *

*భోజనాంతరం తాంబూలసేవనం ఏసమయంలో ఎలా చేయాలో ఈపద్యం చెప్పింది.*

చ. ఉదయమునన్ బొగాకు నొకయింతయునెక్కుడు మధ్యకాలమం
దదిశయమొప్పసున్నమును యాకులునెక్కుడు రాత్రికాల ము
న్మదికి వినోదమార్గముగ మాన్యులు వీడెముఁజేయ సౌఖ్యమిం
పొదవెడు శాస్త్రసమ్మతము భోజనమైన యనంతరంబునన్.  145

ఆ యా సమయాల్లో భోజనాలయిన తదుపరి తాంబూల సేవనం ఆరోగ్యానికి చాలా మంచిది. అయితే ఆ తాంబూలం ఎలావుండాలంటే ఉదయంపూట వేసుకొనే తాంబూలంలో ఒకింత పొగాకు ఎక్కువగా వుండేట్లు చూడాలి. మధ్యాహ్న తాంబూలంలో



సున్నం కాస్త ఎక్కువగా ఉండాలి. రాత్రి తాంబూలంలో ఆకులు ఎక్కువగా ఉండాలి. ఇది మాన్యులు వేసుకొనే విడెము పద్ధతి. ఇలా చేస్తే సౌఖ్యము ఇంపుగా కల్గుతుంది.

సుమతీ శతకంలో  తాంబూలాన్ని గురించి మూడు పద్యాల్లో వుంది. వెలయింతని చెప్పడానికి అసాధ్యమయినది. ప్రొద్దున్నే పలుతోమి సేయు విడియము బుద్ధిమంతులు తాంబూలసేవనాన్ని ప్రేమిస్తారు.

*శ్లో॥ ప్రాతః కలంజ సహితం మధ్యాహ్నే సుధయాధికమ్,*
*రాత్రౌ చ బహుపత్రం చ తాంబూలం ప్రీతి వర్ధకమ్.*

* * *

*కొన్ని రత్నాలుగ ఎలా వుంటాయో ఈపద్యం చెప్పింది.*

చ. గగనమునందు రత్నముగఁ గన్పడుసూర్యుఁడు సర్వభోగ సో
యగ గృహరాజరత్నముగ నాత్మజుడుంగననౌను శయ్యపై
సొగసగురత్నమై యతివజూపదు సభ్యులయందు రత్నమై
పొగడఁగనొందుఁ బండితుఁడు పుణ్యచరిత్రుఁడుఁగాన నిమ్మహిన్.146

గగనానికి రత్నం సూర్యుడు. సర్వభోగసోయగ గృహరాజానికి రత్నము కుమారుడు. శయ్యకు రత్నము సొగసైన వనిత. సభాసభ్యుల యందు రత్నము పండితుండు కావున ప్రతివారు సభారత్నములు కావడానికి ప్రయత్నించి పాండిత్యాన్ని సంపాదించి పండితులయితే బాగుంటుంది. పుణ్యచరిత్రులుగా కూడా ప్రఖ్యాతి వుంటుంది.

*శ్లో॥ శర్వరీదీపక శ్చంద్రః ప్రభాతోద్దీపకో రవిః*
*త్రైలోక్యదీపకో ధర్మః సుపుత్రః కులదీపకః*

* * *

*ఈ పద్యం ముక్తి ఎవరికి కల్గుతుందో చెప్పింది*

ఉ. భూతదయావిశేషమును బొంకమిశాంతము సోదరత్వమున్
భూతలమందునందగల పుణ్యులకే మహనీయనామ వి
ఖ్యాతియు ముక్తిమార్గమును గల్గెదు దాని నెఱుంగలేని దు
ర్జాతికి మోక్షమబ్బ దిది సత్యమునార్యజనోక్తి యిమ్మహిన్. 147

ఈ లోకంలో ఎవరికయితే విశేష మయిన భూత దయ వుంటుందో, ప్రశాంత మనస్సు,అందరిపై సోదరభావమూ వుంటుందో వారే మహనీయనామ విఖ్యాతిని పొందగలుగుతారు. ముక్తి మార్గాన్ని వారనుసరిస్తారు. ఇది తెలియని దుర్జాతికి మోక్షమెప్పుడూరాదు. మోక్షం రావాలంటే పైన చెప్పిన సుగుణాలు ఉండాలిమరి.

శ్లో॥ *సత్యం దయా చ శాంతిశ్చ సౌభ్రాత్రం చ చతుర్గుణాః*
*పుణ్యైనైవ హి లభ్యంతే కీర్తిదా మోక్షదా భువి.*

* * *

*ఈ పద్యం ఎవరిని బ్రాహ్మణులని పిలవాలో చెప్పింది.*

ఉ. నీమము నైష్ఠికంబు బహునిర్మలభావము సత్యమార్గమున్
హోమము వేదవర్తనము నుత్తమసద్గుణశాంతవృత్తులున్
శ్రీమహిమోన్నతిన్గలుగు చిన్మయమూర్తులు బ్రహ్మజాతిగా
కీమహియన్యులన్నదువ నేర్పడువారికి పాపమబ్బెడున్. 148

బ్రాహ్మణత్వము చాలా గొప్పది. అయితే అది బ్రాహ్మణకులంలో పుడితేనే బ్రాహ్మణత్వంరాదు. అతని సత్ప్రవర్తన వల్ల ఆ బ్రాహ్మణత్వ ప్రాప్తి బ్రాహ్మణత్వం కల్గుతుంది. అది పొందాలంటే ముఖ్యంగా గొప్ప



నియమ నిష్ఠలు అతని కుండాలి. బహునిర్మలమయిన మనోభావం, సత్యమార్గం, హోమ నిర్వహణం, వేదవర్తనం, ఉత్తమ సద్గుణ సమాహారం, శాంతప్రవృత్తి, శ్రీమహిమోన్నతి కలుగు చిన్మయమూర్తులు బ్రాహ్మణులు వారగుదురు. అన్యులెవరూ బ్రాహ్మణులు కారు. అటువంటి వారిని తప్ప ఇతరులను బ్రాహ్మణులని పిలిస్తే పాపం వస్తుంది.

శ్లో॥ *నియమో నిర్మలతా చైవ నిష్ఠా సత్యం తథైవ చ,*
*హోమో వేదప్రవృత్తిశ్చ షడేతే బ్రాహ్మణా గుణాః*

* * *

*ఈ పద్యం ఈ భువి ఎవరి మహిమతో విరాజిల్లుతున్నదో తెలియచెప్పింది.*

ఉ. గోవులు బ్రాహ్మణోత్తములు ఘోషితవేదవిచార నీతులున్
బావనసత్యవాదులును భర్తనుగొల్చు పతివ్రతాదులున్
సేవితదానమూర్తులును జింతిత లోభములేని వార లీ
దేవులు లేకయున్న భువి దిగ్గునఁగూలు నధోముఖంబుగన్. 149

ఈ లోకము ఇలా నిలిచి వుండటానికి కారణమయిన దేవతలు, గోవులు, బ్రాహ్మణోత్తములు, వేదపండితులు, విశిష్టవినీతులూ, పవిత్ర సత్యవ్రతులూ, పతినేదైవంగా కొలిచే స్త్రీ పతివ్రతాశిరోమణులూ, సేవింపతగిన దానగుణంతో శోభిల్లే దాతలూ, లోభబుద్ధిలేని సుబుద్ధి మంతులూ, ఈ ఏడుగురు దేవుళ్ళు ఈలోకంలో లేకపోతే ఈ భూమి యెప్పుడో దిగ్గని అధోలోకానికి కూలిపోయేదే. కూలకుండా భద్రంగా సుస్థిరంగా వుందంటే ఇంకా అటువంటి పుణ్యాత్ములు ఈ భువిలో ఉన్నారనేతెలియాలి.

ఇది ఆంధ్రనీతిశాస్త్రములోని చివరి పద్యం సంపూర్ణం

శ్లో॥ గోభిర్విప్రైశ్చ వేదైశ్చ సతీభిః సత్యవాదిభిః,
అలుబ్ధైర్దాన శీలైశ్చ సప్తభిర్ధార్యతే మహీ.

ఆంధ్రనీతిశాస్త్రము సర్వము సంపూర్ణము.

* * *

పుంగనూరు రెడ్డిరాజుల వివాహంనకు పోయిన అనుభవాలను
పాటగా వ్రాసిరి.

1. పోతినయా పుంగునూరికి । నా బుద్ధి నేరక
చూతమని ఆదేశమాదరికి ॥
2. పుడమిలో అజ్ఞానమనుజులు ।
పుంగునూరయని పిలచుచుండె ॥
3. ఘోర అడవులు కొండగుట్టలు ।
దారిగానని జెరత దొరువులు ॥
4. దొడ్డకనములు దారికానని
బూరుహంబులు పొదలుకీతులు
పులులు బల్లూకములోబడి ॥
5. బోలునత్తులు పాలుకమ్మలు
మూలతిత్తులు తలదుత్తలు
మూలమెరుగక మేలుమేలని ॥
6. పట్టపగలె గొంతు గోతురు
కొట్టి సొమ్ముల నెల్లదోచుకొందురు ॥
7. ఎద్దుకోడెలు వెంట విడువరు



సుద్దులేమో ఎరుగజాలరు
ముద్దలెనిమిది తినగలంగన
మొరటవానినిచూచుటకు ॥
8. నల్లరాగులు చంఘటికి అనుపంబేడలుపల్లిపగతిని ।
ఒళ్ళుమాసిస్నానమాడరు ఇట్టి వారిచూచుటకున్ ॥
9. యేడ చూచిన అద్దదారుబోడుమిట్టలు
బీడులో నడయాడు. వేడుకలుగన॥
10. ముండమోపుల నడుములైనను
వెండివడ్డాణములు గాజులు
బెండుకమ్మలు. నిండుకుండలుచూచుట
11. సిగ్గులేకను ముగ్గిపోయిన దుక్కకాడలు బుగ్గనంనందును
పెట్టుకొని అగ్గి కాచుచు మగ్గుచుండెడి ॥
12. రాతి మొరవుల నూతులందన నాతులిద్దరుయాతము
లపై, బూతుమాటలచేత త్రాక్కాడునాతులను పెడజాతులగన॥
కీలకొప్పులు, మామమెప్పులు సాలిగొంగళ్ళ
కప్పులు రాళ్ళతిప్పలు, కాళ్ళచెప్పులు
కలుపు భూములు చూచుటకునే
13. కల్లు అంగడు లెపుడుచూచిన అల్లకల్లోమగుచు
ఒళ్ళుతెలియకపొరలుచుండెడి
14. వులవలఱుములు పెసలకందులు ఉద్దులాలసం
దులను । జొన్నలు బలసరాగులుసామసద్దలు
పండుచుండెడి । భూములనుచూచుట.
15. యాడజూచిన ఆడువారలో కోడెదూడలు తాడులను గొని
బోడిమెట్టల బీటిలో నడయాడు చుండెడి వేడుకలుగన ॥

ఆర్యులారా! శ్రీభృగువంశోద్భవుండగు మార్కండేయులవారి యజ్ఞకుండంబున, బ్రహ్మమానసంబున జనియించియుండిన శ్రీభావనామహర్షి యుద్భవించుటయు, హరిహరాదుల యనుగ్రహంబున వస్త్రంబుల నిర్మించుటయు, ఆ వస్త్రంబుల త్రిమూర్తులాది సర్వదేవతల కొసంగుటయు, వారివలన ననేక బిరుదావళుల శస్త్రాస్త్రంబుల బహుమానంబుగా గొనుటయు, సర్వలోక కంటకుండగు కాళువాసురుని సంహరించుటయు, ఈశ్వరునకు పులిచర్మం బిచ్చుటయు, సూర్యుని పుత్రియగు భద్రావతిని వివాహంబాడుటయు, ఆమెవలన శ్రీమన్నారాయణమూర్తి వరప్రసాదంబున నూరుమంది పద్మశాలీయుల పుత్రులుగా గనుటయు, వారి వంశనియామకంబుల హరిహరబ్రహ్మాదులచే నిర్ణయింపబడుటయు, తండ్రివలన వేదశాస్త్రాది విద్యలెఱుంగుటయేగాక వస్త్రవిద్యను గ్రహించి సర్వదేశవాసులైన దేవమానవులకొసంగి వారివలన సన్మానంబులంది పూజనీయులై మనుట మొదలగు కథలుంగల శ్రీభావనామహర్షి మహాత్మ్యమును ప్రబంధ రత్నరాజంబును మూడాశ్వాసంబుల పద్యకావ్యంబుగా సులభశైలిని పాడిపేట శ్రీమాన్ కాకితాల గోవిందదాస కవిగారిచే మృదు మధురమగు పల్కుల నల్లిక జిగిబిగిగా వర్ణనాతీత పదగుంభనలతో వ్రాయబడియున్నది. గనుక పావనమగు యీ గ్రంథము ప్రతి పద్మశాలీయుడును జదివి పూజనీయముగా నుంచుకొనదగి యుండుటచే జదువరులు దెప్పించుకొన కోరుచున్నవాడను. ఈలోకంబున తనకు జన్మవృత్తాంతంబెరుంగని మానవుండుండుట నిరర్థకంబని పెద్దలు బల్కుమందురు గావున అయ్యా! ప్రతివారలును వ్రాసి తెప్పించుకొని జదువుడు.

విలాసం : బిట్రా పెంచలయ్యగారు, శ్రీభద్రావతి భావనారాయణస్వామి ఆలయం,
పద్మశాలివీధి, పాడిపేట, తిరుచానూరు పోష్టు (తిరుపతి సమీపం)

*సుగుణశతకము, ఆర్యశతకము, భగవద్భజనకృతులు*
*ప్రింటులోనున్నవి. త్వరలో వెలువడగలవు.*



శ్రీభద్రావతీ భావనారాయణ స్వామివారి
ఆలయ ధర్మకర్తలు

## శ్రీమతి బిట్రా మునెమ్మ - కృష్ణయ్య

### పాడిపేట - తిరుపతి - 517 503

### చిత్తూరు జిల్లా.

సప్తగిరి పత్రిక అక్టోబర్ 2005లో డా|| పేట శ్రీనివాసులు రెడ్డి, S.V.U. తిరుపతి. ప్రకటన నాసప్పగారి క్రిష్ణారెడ్డి ద్వారా గోవిందదాసు కీర్తనలు సేకరించారు. S.No.-1065-2014, టి.టి.డి. వెంకటేశ్వర శతకం.

పై కీర్తనలు రికార్డింగ్ చేసినవారు అన్నామలై యూనివర్సిటీ మ్యూజిక్ ప్రొ. డా|| వి.ఎల్.వి. సుదర్శన్ గారు, చెన్నై:

గాత్రం - శ్రీమతి విష్ణుప్రియ. ఎం.ఏ మ్యూజిక్, చెన్నై
గాత్రం - శ్రీమతి తీర్థం తేజోవతి. ఎం.ఏ మ్యూజిక్,
టి.టి.డి. అన్నమాచార్య ప్రాజెక్టు, తిరుపతి.



## పాడిపేట-శ్రీ కాకితము గోవిందదాసకవి - రచనలు

(కార్వేటినగర సర్వోత్తమ తిరుమలేంద్ర రాజా గారి ఆస్థాన పండితులు 1912-39)

ఆంధ్రనీతిశాస్త్రము, సుగుణ శతకము, ఆర్యశతకము, భగవత్కృతులు,
శ్రీ వేంకట శైలనాయక శతకకావ్యము, బలగరుడ సత్యగర్వాపహారణ, పురూరవ చరిత్ర,
పద్మావతీ వివాహమహోత్సవ నాటకము, భావనామహర్షి మాహాత్మ్యము,
తిరుపతి శ్రీ వేంకటేశ్వర శతకము , భజనకృతులు రచించిరి.